ఆంధ్రపత్రిక
చందా వివరాలు

	పోస్టుద్వారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
నెలకు	11–10	11–85
మూడు నెలలకు	32–30	35–55
ఆరు నెలలకు	66–60	71–10
సంవత్సరానికి	133–20	142–20

HYDERABAD EDITION
★
హైదరాబాదు
మంగళవారం
23–9–1980
THE ANDHRA PATRIKA
Regd. No. H/HD/234
Licenced to Post
Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

హైదరాబాదు
ఎడిషన్
సంపుటం : 67
సంచిక : 172
పుటలు : 6
వెల : 35 పైసలు

ఆంధ్ర సచిత్ర వార పత్రిక
చందా వివరాలు

	పోస్టుద్వారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
మూడు నెలలకు	13–00	13–65
ఆరు నెలలకు	26–00	27–30
సంవత్సరానికి	52–00	54–60

మొదటిరోజే అసెంబ్లీలో గందరగోళం: ఉభయసభల ముంచి ప్రతిపక్షాల వాకౌట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబరు 22

ఉభయ శాసన సభలు నేటిమధ్యాహ్నం 2 గంటలకు సమావేశమైనాయి. అయితే శాసన సభ ప్రారంభంలోనే 45 నిమిషాల పాటు గందరగోళం జరిగింది. మాజీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి మృతికి సంతాపం తెలిపే తీర్మానాలను ఉభయ శాసన సభలూ ఏకగ్రీవంగా ఆమోదించాయి. కాని శ్రీ సంజయ్ గాంధి ప్రభృతుల సంతాప తీర్మానాలపై రెండు సభలలోనూ ప్రతిపక్షాల వారు వాకవుట్ చేశారు. శ్రీ గిరి మృతికి సంతాప తీర్మానాన్ని ఆమోదించాక సభను వాయిదా వేయాలనీ, తక్కిన వారి మృతికి సంతాపం తెలిపే తీర్మానాలను మరో రోజు తీసుకోవాలనీ ఉభయ సభల లోని ప్రతిపక్షాల వారు కోరారు. కాని అందుకు ఉభయ సభల అధ్యక్షులు అంగీకరించక పోవడంతో రెండుచోట్లా ప్రతిపక్షాల వారు సభనుండి నిష్క్రమించారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు యివాళ 40 నిమిషాలపాటు గందరగోళం జరిగింది. గుజరాత్ శాసనసభ సమావేశాన్ని ఏకాలి, రద్దు చేయడం పట్ల ప్రతిపక్ష సభ్యులు తీవ్ర ఆక్షేపణలాడారు, ధర్మ సందేహాలు లేవనెత్తారు.

యివ్వాళ సమావేశం ప్రారంభం కాగానే స్పీకరు వి. వి. గిరి మృతులకు సంతాపం జరిపి సుమారుగా తీర్మానాలు ప్రవేశపెట్టుకు తీసుకొనడానికి ముందుగా, జాన్ సమావేశాల రద్దు గురించి జనతాపార్టీ నాయకుడు శ్రీ ఎన్. జైపాల్‌రెడ్డి, భారతీయ జనతాపార్టీ నాయకుడు శ్రీ ఎం. వెంకయ్య నాయుడు తీవ్ర అభ్యంతరాలు తెలిపారు. నెత్తుటితో గెలుచుకున్న స్వేచ్ఛను పూలబాటలని తమ అభిప్రాయాలను అన్నారు.

జాన్‌లో శాసన సభ సమావేశ పరిచాడనీ, అంబేడ్కర్ సమావేశం రద్దు కావడానికి కారణాలు తెలుపలేదని శ్రీ వెంకయ్యనాయుడు, శ్రీ జైపాల్ రెడ్డి వాదించారు.

శాసన సభ సమావేశ పరచడానికి గవర్నరుకు అధికారం కలదు గాని రద్దు చేసే అధికారంలేదని శ్రీ జైపాల్ రెడ్డి అనారు.

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ భిష్మనారాయణ్‌సింగ్ సలహాపై శాసనసభ సమావేశ పరుస్తున్నట్లువచ్చిన ప్రకటన పట్ల ఒక ప్రతిపక్ష సభ్యుడు అధిక్షేపన తెల్పారు.

సభలో అనేకసార్లు ప్రతిపక్షానికిచెందిన శ్రీయుతులు పుచ్చలపల్లి సుందరయ్య, పి.హెచ్. రాజేశ్వరరావు, వెంకయ్యనాయుడు, గౌతులచ్చన, పూల సుబ్బయ్య ప్రభృతులు ఒకే పర్యాయం తమస్థానాల్లో నిలబడి మాట్లాడడం వల్ల ఏమీవినవడలేదు.

శ్రీ జైపాల్ రెడ్డి లేవనెత్తిన ధర్మ సందేహాలపై సమాధానాన్ని శ్రీ ఎన్. చెన్నారెడ్డి వివరిస్తూ 1953లో రాజ్యసభ, 1962లో లోకసభ ఈ విధంగా వాయిదా పడిన సంప్రదాయం వుందని అన్నారు. యుక్తమైన నాయకుడు శ్రీ సంజయ్ గాంధి ఆకస్మికమైన మరణం సభ్యులు, ఢిల్లీ పోవడంవల్ల, శాసనసభ సమావేశం రద్దు చేయవలసిందిగా గవర్నర్‌కు సలహా యివ్వడం జరిగిందని మంత్రి వివరించారు.

సభాపతి శ్రీ దివి కొండయ్య చౌదరి, ధర్మ సందేహాలపై రూలింగ్ యిస్తూ, శాసన సభను సమావేశ పరచే అధికారం కలవారికి, రద్దు చేసే అధికారం కూడా వుందనీ, అయితే ఆ అధికారం గవర్నర్‌కు సలహా యివ్వడం జరిగిందని అన్నారు.

ఇందిరాకాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఆల్వాల్ దాస్ అనేక పర్యాయాలు లేచి ఏదో చెప్పబోగా సభాపతి శ్రీ కొండయ్య చౌదరి ఆయను కూర్చోవలసిందిగా అనేక పర్యాయాలు కోరారు.

జాన్‌లో శాసనసభ మరో రెండు గంటలలో సమావేశం కాబోతుండగా శాసనసభను రద్దు చేయడం శోచనీయమని కమ్యూనిస్టు నాయకులు శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు పేర్కొన్నారు.

శాసనసభను సమావేశానికి పిలిచి, కారణాలు చెప్పకుండా రద్దు చేసే అధికారం గవర్నరుకు ఉన్నదని సభాపతి అన్నారు. గతంలో ఇటువంటి సంఘటనలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ దశలో శ్రీయుతులు సుందరయ్య, జైపాల్‌రెడ్డి, ఎన్. నరసింహారెడ్డి, వి. శోభనాద్రీశ్వరరావు ప్రభృతులు లేచి ఒకేసారి మాట్లాడడం ప్రారంభించారు.

శాసనసభను రద్దు చేసే అధికారం గవర్నరుకు ఉన్నదని శ్రీ కొండయ్య చౌదరి వివరిస్తూ, శ్రీ జైపాల్‌రెడ్డి లేవనెత్తిన ధర్మసందేహం విషయంలో అనుగుణంగా లేదన్నారు. వెంటనే అధికార పక్ష సభ్యులు పెద్ద పెట్టున బల్లలు గుద్దారు.

ఈ స్థితిలో ప్రతిపక్షాలకు చెందిన శ్రీయుతులు పూల సుబ్బయ్య, ఎం. కోటంరెడ్డి, వెంకయ్యనాయుడు, జైపాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, వడ్డె రంగారావు, ఎన్. ఎస్. ఎన్. రెడ్డి, శోభనాద్రీశ్వరరావు ఒకేసారి లేచి పెద్ద పెట్టున మాట్లాడడం ప్రారంభించడంతో ఎవరు ఏమి మాట్లాడింది వినిపించలేదు.

మీరు ఈ విధంగా వ్యవహరిస్తే సభను

(2 వ పేజీ చూడుడు)

గుజరాత్‌లో ప్రభుత్వోద్యోగుల సమ్మెకు నిరసనం

గాంధీనగర్, సెప్టెంబరు 22: గుజరాత్‌లో ప్రభుత్వోద్యోగులు సమ్మె చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వము ఉత్తర్వు జారీచేసింది.

5 వేల మంది సచివాలయోద్యోగులు నేటి నుండి ప్రారంభించిన నిరవధిక సమ్మె దృష్ట్యా, నిర్బంధసరి సేవల చట్టం క్రింద జారీ చేయబడిన ఈ ఉత్తర్వు వెంటనే అమలులోకి వచ్చింది.

21 మంది ఉద్యోగులను నిర్బంధం నుండి విడిపించుకునేందుకు నగర పోలీసు స్టేషన్‌కు ఉరేగింపుగా వెళ్లిన 300 మంది ఉద్యోగులు, వారి కుటుంబాల సభ్యులపై లాఠీ ఛార్జి, బాష్పవాయు ప్రయోగం జరిపినందుకు నిరసనగా ఉద్యోగులు సమ్మె ప్రారంభించారు.

అతివాదులచేతిలో యుగ్గురు భద్రతా సిబ్బంది మృతి

ఇంఫాల్, సెప్టెంబరు 22: ఇక్కడికి సుమారు మీలోమీటర్ల దూరంలోని మోంగ్ నంగాయ్‌లో నేటి ఉదయం భద్రతా దళాలకు, అతివాదులకు మధ్య జరిగిన పోరాటంలో నలుగురు మరణించారు. వీరిలో ముగ్గురు భద్రతా సిబ్బందికి చెందినవారు.

భద్రతాదళం నుంచి ఒక లైట్ మెషిన్‌గన్‌ను, ఏడు రైఫిల్స్‌ను అతివాదులు స్వాధీనం చేసుకున్నారు. అతివాదుల కోసం భద్రతా దళాలు గాలిస్తున్న సమయంలో ఈ సంఘటన జరిగింది.

బొగ్గు ఉత్పత్తి పెంచేందుకు కొత్త పథకాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22: బొగ్గు ఉత్పత్తి పెంచేందుకు సంబంధించిన కొన్ని విస్తరణ పథకాలను కేంద్ర కాబినెట్ ఆర్థిక వ్యవహారాల సంఘం నేడు ఆమోదించింది.

బీహార్‌లోని జారియా బొగ్గు గనులల్లో ఖర్‌ఖారీ ధర్నాబంద్ ప్రాజెక్టును విస్తరిస్తారు. సింగ్రౌలి విద్యుత్ కర్మాగారానికి బొగ్గు సరఫరా చేసే కాత్రి ప్రాజెక్టుపై కూడా పని ప్రారంభిస్తారు.

మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో కూడా కొన్ని పథకాలను ఆమోదించారు.

కళాదర్శన్

ఒకళ్లని మంత్రివర్గంలో తీసుకోవాలి ఏదో ఒక వేలు పట్టుకో!

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రివెంటివ్ డిటెన్షన్ అధికారాలు: ఆర్డినెన్స్ జారీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22: దేశభద్రత, శాంతి కాపాడేందుకు, అత్యవసర సర్వీసులు, సమ్మెలు కొనసాగకుండా చూసేందుకూ గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రివెంటివ్ డిటెన్షన్ అధికారాలు ఇస్తూ రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి నేటి రాత్రి ఒక ఆర్డినెన్సు జారీ చేశారు.

జాతీయ భద్రతా ఆర్డినెన్సుగా పేర్కొనబడిన ఈ ఆర్డినెన్సు నేటి నుంచి అమల్లోకి వస్తుంది. ఏడాది పాటు వ్యక్తులను డిటెంబన్ చేయడానికి దీనివల్ల ప్రభుత్వాలకు అధికారం లభించింది.

హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఏర్పాటయే ముగ్గురు సభ్యుల సలహా సంఘం డిటెన్షన్ కేసులను సమీక్షిస్తుంది.

దేశ రక్షణకు గాని, శాంతిభద్రతలకు గాని, అత్యవసర సర్వీసులు, సమ్మెలు కొనసాగింపునకు గాని ఏ వ్యక్తినంబటా డిటెయిన్ చేయడం అవసరమని కేంద్రం గాని, రాష్ట్ర ప్రభుత్వం గాని విశ్వసిస్తే, ఆ వ్యక్తిని డిటెయిన్ చేయడానికి ఆర్డినెన్సు వల్ల వీలు కలుగుతున్నది.

అయితే ఇలా డిటెయిన్ చేయబడిన వ్యక్తికి, అందుకు రోజుల్లోపుగా, డిటెన్షన్ కారణాలను తెలియజేయడంతో పాటు ఆ ఉత్తర్వును సవాలు చేసే అవకాశం కూడా కల్పించాలి. అసాధారణ పరిస్థితుల్లో పది రోజుల్లోపుగా డిటెన్షన్ కారణాలు తెలియజేయవలసి వుంటుంది. ఇలా ఆలస్యమయినప్పుడు ఇందుకు కారణాలను కూడా రికార్డు చేయవలసి వుంటుంది.

డిటెన్షన్ కేసులు సమీక్షించేందుకు నియమించే సలహాసంఘాలు కనీసం ఇద్దరు సభ్యులుగా వుండాలి. వీరు న్యాయమూర్తులో మాజీ న్యాయమూర్తులో అయి వుండాలి

ఆర్డినెన్సు ప్రకారం 12 నెలల వరకూ ఏ వ్యక్తినయినా డిటెయిన్ చేయవచ్చు. అయితే ఆర్డినెన్సు నిబంధనల వల్ల తన ప్రాథమిక హక్కులకు భంగం కలిగిందని డిటెన్యూ కోర్టులో సవాలు చేయడానికి అవకాశం కల్పించారు.

ఏ లక్ష్యంతో ఈ ఆర్డినెన్సు జారీ అయిందో అది సక్రమంగా నెరవేరడం కోసం కేంద్రం నవివరమైన మార్గదర్శక సూత్రాలను విడుదల చేస్తున్నది.

ప్రతిపక్షాల విమర్శ

రాష్ట్రపతి జారీ చేసిన ఈ ఆర్డినెన్సు, కేంద్ర ప్రభుత్వం తన వైఫల్యాన్ని అంగీకరించడంగా జనతా ప్రధానకార్యదర్శి, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి అభివర్ణించారు. ప్రస్తుతం వున్న చట్టాలతో పరిపాలన సాగించలేని ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే హక్కు లేదని ఆయన అన్నారు.

ఇది అనవసరమైన, దుష్టమైన ఆర్డినెన్స్ అనీ, దీన్ని రద్దు చేయించడానికి తమ పార్టీ దేశవ్యాప్తంగా ఆందోళన సాగిస్తుందని శ్రీ స్వామి ప్రకటించారు.

కొత్త పేరుతో 'మీసా'ను పునరుద్ధరించడమే ఈ జాతీయ భద్రతా ఆర్డినెన్సు అని లోక్‌దల్ నాయకుడు శ్రీ మధులిమయే అభివర్ణించారు.

ఇవివరకటి మాదిరిగానే ఈ ఆర్డినెన్సును ప్రతిపక్షాలపై వినియోగించడం జరుగుతుందనుకుంటాను. అని ఆయన పి. టి. ఐ. లేఖరితో అన్నారు.

ఈ ఆర్డినెన్సు ప్రజా వ్యతిరేకమైనట్టిది ప్రజాస్వామ్య వ్యతిరేకమైనట్టిది అని బి. జి. పి. బొంబాయి విభాగం అధ్యక్షుడు శ్రీ రామ్‌నాయక్ అన్నారు.

జీతాలు పెంచాలని, తమ సంఘాన్ని గుర్తించాలని కోరుతూ పోలీసు ఎస్. జి. వో.ల సంఘ నాయకులు [illegible] ముందు ధరణా [illegible] చిత్రం.

వరదబాధితులకు ప్రధాని నిధినుంచి రు. 3 లక్షలు

హైదరాబాద్, సెప్టెంబరు 22: ఆంధ్రప్రదేశ్‌లో మంజీరా నది వరదలకు గురైన బాధితుల సహాయార్థం ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి నుంచి ప్రధాని శ్రీమతి గాంధి మూడు లక్షల రూపాయలు మంజూరు చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డికి శ్రీమతి గాంధి నేడు ఒక సందేశం పంపుతూ వరదబాధితుల పట్ల తమ సానుభూతిని వ్యక్తం చేశారు. వరదల వల్ల కలిగిన నష్టం గురించి వివరాలు అందగానే మరింత సహాయం అందించడానికి సంబంధించి చర్యలు తీసుకొనగలమని ఆమె హామీ ఇచ్చారు.

శాసన మండలి అధ్యక్షుని ఎన్నిక నిలిపివేత: గవర్నర్ ఉత్తర్వు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 22:

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి అధ్యక్షుని ఎన్నిక ఈనెల 23వ తేదీన జరగాలని జారీచేయబడిన ప్రకటనను గవర్నర్ రద్దు చేస్తూ ఉత్తర్వు చేశారు.

ఈనెల 23వ తేదీన శాసన మండలి అధ్యక్షుని ఎన్నిక దానికి తగిన తేదీ నిర్ణయింపబడింది. కవున్సిల్ అధ్యక్షుని ఎన్నిక ప్రకటన వాయిదా పడుటపట్ల సోమవారం ఉదయం ఇక్కడ అధ్యక్షురాలు నీలిపారుడు శాఖమంత్రి మండుల వోబులంరెడ్డి నివాసంలో జరిగిన సమావేశం వర్గం పార్టీ ప్రకటించింది.

అసమ్మతివర్గం బలప్రదర్శన

లెజిస్లేచర్ కాంగ్రెస్ [ఐ] పార్టీలోని అసమ్మతి వర్గం ఈ ఉదయం ఇక్కడ సమావేశమై తమ సంఘీభావాన్ని ప్రదర్శించారు. ఈ సమావేశానికి దాదాపు 150 మంది హాజరైనారు.

255 మందిగల కాంగ్రెస్ [ఐ] శాసన సభ్యులలో 185 మంది, 20 మంది శాసనమండలి సభ్యులు ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు. రాజధానికి ఇంకా కొంతమంది తమమద్దతు దారులు చేరవలసి వున్నారని తమ బలం ఎంత మాత్రం చెక్కు చెదర లేదని సమావేశానంతరం విద్యామంత్రి శ్రీ భవన్ వెంకట్రామారెడ్డి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పేర్కొన్నారు.

ఆదివారం ఉదయం మంత్రి వర్గ సమావేశాన్ని అసమ్మతి వర్గం మంత్రులు గైర్ హాజరుకావడాన్ని తిరిగి సాయంత్రం జరిగిన సమావేశానికి హాజరు కావడాన్ని తమవర్గం సభ్యులు సమర్థించారని శ్రీ వెంకట్రామారెడ్డి తెల్పారు

ఢిల్లీలో తాము శ్రీ రాజారామ్ ప్రధాన మంత్రి తోను, అధిష్ఠాన వర్గం సభ్యులతోను జరిపిన చర్చలు గురించి తమ సహచర సభ్యులకు ఈ సమావేశంలో వివరించడం జరిగిందని శ్రీ వెంకట్రామారెడ్డి చెప్పారు.

పార్టీ ప్రయోజనాలను కాపాడాలని, అధిష్ఠాన వర్గం సలహాను పాటించాలని సమావేశం నిర్ణయించిందని, ఆయన తెల్పారు. వర్తమాన రాజకీయ పరిస్థితిని ముందు అనుసరించ వలసిన వ్యూహరచనకి సంబంధించి సమీక్ష చేసినట్లు, ఆయన పేర్కొన్నారు. శాసన సభల సమావేశాలు ముగిసిన వెంటనే ఒక ప్రతినిధి వర్గం న్యూఢిల్లీ వెళ్లి రాష్ట్ర నాయకత్వాన్ని మార్పు చేయవలసిన అవసరం గురించి అధిష్ఠాన వర్గాన్ని ఒప్పించడానికి ప్రయత్నం చేయాలనే అభిప్రాయం సమావేశంలో వ్యక్తమయింది.

ఆదివారం సాయంత్రం మంత్రివర్గ సమావేశానికి హాజరై, శాసన మండలి అధ్యక్షుని ఎన్నికను వాయిదా వేయించడంలో అసమ్మతివర్గం కృత కృత్యులైనందుకు ఈ సమావేశం హర్షం వ్యక్తపరిచింది. గతరెండున్నర సంవత్సరాల్లో లెజిస్లేచర్ పార్టీ సంయుక్త సమావేశానికి కూడా ఎన్నడూ యివాళ హాజరైనంత మంది రాలేదని, మంత్రి శ్రీ వోబుల రెడ్డి విలేకరులతో అన్నారు కొంతమంది పార్లమెంటు సభ్యులు కూడా సమావేశానికి హాజరయ్యారు

శ్రీ వోబులరెడ్డి నివాసంలో సమావేశం దాదాపు 45 నిముషాలపాటు జరిగింది. ఆర్థిక మంత్రి శ్రీ రాజారామ్ శాసన సభ కార్యక్రమాల సలహా సంఘం సమావేశానికి హాజరయ్యారు.

కళాదర్శన్

ఒకళ్లని మంత్రివర్గంలో తీసుకోవాలి ఏదో ఒక వేలు పట్టుకో!

ఇరాన్-ఇరాక్ మధ్య యుద్ధ ప్రజ్వలన

లండన్, సెప్టెంబరు 22: ఇన్నాళ్లుగా సరిహద్దు సంఘర్షణలు మాత్రమే జరుగుతున్న ఇరాన్—ఇరాక్ దేశాల మధ్య ఇప్పుడు పూర్తి స్థాయిలో యుద్ధం ప్రారంభమయిందని సూచనలు కన్పడుతున్నాయి.

ఇరాక్ యుద్ధ విమానాలు నేటి ఉదయం పది ఇరాన్ విమాన స్థావరాలపై దాడులు జరిపాయి. ఇరాన్ రాజధాని టెహరాన్‌లో మెహ్రాబాద్ విమానాశ్రయంపై ఇరాన్ చమురు గనులకు నెలవైన ఖుజిస్తాన్ రాష్ట్రంలోని విమాన స్థావరాలపై కూడా ఇరాక్ విమానాలు దాడులు జరిపాయి.

ఖుజిస్తాన్ సరిహద్దుకి రుమిలాలో ఇరాక్ ఆయిల్ గనులున్నాయి. అల్—అరబ్ జలసంధి రెండు దేశాలకు సరిహద్దుగా వున్నది. కొన్ని రోజుల నుంచీ ఇక్కడ సరిహద్దు ఘర్షణలు జరుగుతున్నాయి.

ఇరాన్‌లోని అన్ని సైనిక స్థావరాలను ధ్వంసం చేయాలని ఇరాక్ విప్లవ మండలి నిర్ణయించినట్టు ఇరాకీ వార్తాసంస్థ ప్రతినిధి ఒకరు లండన్‌లో చెప్పారు. ఇరాక్‌పై దాడి జరపడానికి ఇరాన్ సర్వసన్నద్ధం చేయడానికి ఈ నిర్ణయం దోహదపడిందని ప్రతినిధి వివరించారు.

ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లో సర్వత్రా యుద్ధ వాతావరణం నెలకొని వున్నట్టు బాగ్దాద్ నుంచి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

ఇరాన్‌తో పోరాటానికి ఆయుధాలు సమకూర్చవలసిందిగా కోరుతూ ప్రదర్శనలు జరిగాయి. ఇరాక్ కార్మిక సంఘాలు కూడా పోరాటానికి తమ సన్నద్ధత వ్యక్తం చేస్తూ ప్రకటన చేశారు.

ఇరాన్ రాజధాని టెహరాన్‌లో మత నాయకుడు అయతోల్లా ఖొమేనీ విదేశీయులతో మాట్లాడుతూ, ఇరాక్‌లో సరిహద్దు ఘర్షణలు త్వరలో అంతమవుతాయని అన్నారు. ఇరాక్ విప్లవ మండలి ఇరాన్ విప్లవాన్ని ఎగుమతి చేయడానికి సన్నద్ధమైనట్టు ఆయన స్పష్టం చేశారు.

అబదాన్ విమానాశ్రయంపై నిన్న ఇరాక్ దాడి వల్ల అక్కడ విమానాల రాకపోకలు నిలిపి వేశారు. అబదాన్ సమీపంలో ఇరాన్‌కు చెందిన బృహత్తరమైన ఆయిల్ కర్మాగారాలు వున్నాయి.

ఇరాన్ రాజధాని టెహరాన్ విమానాశ్రయంపై నేడు రెండు ఇరాక్ విమానాలు దాడి చేశాయని ఇరాన్ వైమానిక దళానికి చెందిన ఒక బోయింగ్ విమానం దెబ్బతిన్నదని అక్కడి నుంచి అందిన వార్తలు తెలిపాయి.

ఇరాన్—ఇరాక్ యుద్ధం వల్ల ప్రపంచ దేశాం ఆయిల్ సరఫరాకు విఘాతం కలగవచ్చునని లండన్‌లో ఆందోళన వ్యక్తం అయింది.

ఇరాన్ ఎదురుదాడి

ఇరాక్ దాడులకు ప్రతిగా ఇరాన్ విమానాలు ఎదురు దాడులు ప్రారంభించాయని రెండు ఇరాక్ వైమానికదళ స్థావరంపై విజయవంతంగా దాడులు జరిగాయని ఇరాన్ అధ్యక్షుడు బనీసదర్ టెహరాన్ రేడియోలో ప్రసంగిస్తూ తెలిపారు.

ఇరాక్ దాడుల్లో ఇరాన్ రెండు విమానాలు కోల్పోయిందని, మరో విమానం ఎదురు దాడిలో కోల్పోయామని ఆయన చెప్పారు.

ఇరాన్ దళాలు ఇరాకీ దురాక్రమణ చర్యలకు తగిన విధంగా బుద్ధి చెప్తాయని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొన్నది.

ఇది ఇలా వుండగా ఇరాన్ ప్రభుత్వంపై చిరకాలంగా తిరుగుబాటు జరుపుతున్న కుర్దు జాతీయులు విజృంభిస్తున్నట్టు కూడా ఇరాన్ పత్రికలు వార్తలు ప్రచురించాయి.

విచ్ఛిన్నశక్తులకు ప్రధాని హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22: విచ్ఛిన్నశక్తులు దేశసమైక్యతకు, భద్రతకు ప్రమాదం తెచ్చిపెట్టడాన్ని సహించబోమని ప్రధాని శ్రీమతి గాంధి నేడు హెచ్చరించారు.

ఇటీవల మతకల్లోలాలు జరిగిన మొరాదాబాద్ నుంచి వచ్చిన ఒక ప్రతినిధివర్గంతో మాట్లాడుతూ ప్రధాని ఈ హెచ్చరిక చేశారు. మొరాదాబాద్ పట్టణ కాంగ్రెస్ [ఐ] నాయకుల ఆధ్వర్యంలో వచ్చిన ఈ ప్రతినిధివర్గం తమ పట్టణంలో ప్రస్తుతం నెలకొని వున్న పరిస్థితిని ప్రధానికి వివరించారు.

మొరాదాబాద్ అల్లర్ల గురించి క్షుణ్ణంగా దర్యాప్తు జరుగుతున్నదని, తిరిగి ఇలాంటి సంఘటనలు జరగకుండా సకల చర్యలు గైకొంటున్నామని ప్రధాని అన్నారు.

కలర్ టి. వి. ని మరచిపోండి

బొంబాయి, సెప్టెంబరు 22 కలర్ టి. వి. ని గురించి మరచిపోండి అని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి శ్రీ సాథే అన్నారు.

శ్రీనగర్‌లో 4 పెద్ద హోటళ్లు దగ్ధం

శ్రీనగర్, సెప్టెంబరు 22 నేటి సాయంత్రం యిక్కడ షాపింగ్ సెంటర్ లయిన లాల్‌చౌక్‌లో అగ్నిప్రమాదం సంభవించి నాలుగు హోటళ్లు వున్న పెక్కు అతిథిశాలల భవనాలు, నాలుగు షాపులు కాలిపోయాయి.

చౌక్‌లో నిలిపి వున్న రెండు కారులూ, ఒక మూడు చక్రాల ఆటోలు కాలిపోయాయి.

అగ్నిమాపక దళంవారు వచ్చి మంటలు వార్చారు. వారిలో ఐదుగురికి ఒళ్లు కాలింది.

హోటళ్లలో వుండిన వారందరిని సకాలంలో సురక్షిత ప్రాంతాలకు చేర్చారు.

ఇండియన్ ఆయిల్ కంపెనీకి చెందిన ఒక ఆయిల్ ట్యాంకరు ఒక వీధి దీపం స్తంభానికి గుద్దుకోగా దానికి నిప్పు అంటుకున్నది. ఆయిల్ చిమ్ము భవనాలు, షాపుల మీద పడటంతో వాటికి కూడా నిప్పు అంటుకుంది.

ఈ ప్రమాదము ఇరవై చోటుకి 50 మీటర్ల దూరంలోనే ఆయిల్ నిల్వ చేసే ట్యాంకు వుంది. ఆ డంపింగ్ కేంద్రానికి నిప్పు అంటుకోకుండా చూడేందుకు ట్యాంకరును డ్రయివరు లాక్కే దూరంగా నడుపుకు పోయారు.

ఒరిస్సాలో లక్షమందికి జలగండం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22 ఒక్క ఒరిస్సాలోనే వరదల వీభత్సంలో 500 మందికి పైగా చనిపోయారని అనధికార వార్తలందాయి.

ఒరిస్సాలోను, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలోను వచ్చిన అపూర్వమైన వరదల్లో 249 మంది చనిపోయారని, లక్షలాది మంది నీటిలో చిక్కుకున్నారని, ఆస్తిపాస్తులకు విపరీతమైన నష్టం సంభవించిందని అధికార వార్తల బట్టి తెలుస్తోంది.

కటక్, పూరీ జిల్లాలలో మహానది వరదలు జలప్రళయమే తెచ్చి పెట్టాయి. 10 లక్షల మంది బాధలకు లోనయ్యారు. లక్షమంది నీటిలో చిక్కుకుపోయారు.

శ్రీకాకుళం జిల్లాలో వంశధార వరదల వల్ల 41 మంది చనిపోయారు. 58 మంది జాడ తెలియడం లేదు.

సైన్యము, నావికా దళము ముమ్మరంగా సహాయకార్యములు జరుపుతున్నాయి. నౌకాదళ, విమానదళ విమానాలు. హెలికాప్టర్లు బాధితులకు ఆహారం బంగీలు పడవేస్తున్నాయి.

బంగారం బాండ్లకు చెల్లింపులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22: 1965 సం. లో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన బంగారం బాండ్ల కాలవ్యవధి ముగిసినందున అక్టోబరు 27వ తేదీ నుంచి ఈ బాండ్ల దారులు బంగారాన్ని వాపసు తీసుకోవచ్చు. సేవింగ్స్ డిపెన్స్ గోల్డ్ బాండ్స్ పేరిట 1965 సం. లో చేశారు.

బంగారాన్ని, వార్షిక వడ్డీని రిజర్వుబాంకు కార్యాలయాల్లో స్టేట్ బాంక్ కార్యాలయాల్లో ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

మంచినీటి సరఫరా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22: 1985 సం. నాటికి దేశంలోని అన్ని గ్రామాలకు మంచినీటి సరఫరా అభివృద్ధి చేయాలనే కేంద్ర ప్రభుత్వ కార్యక్రమానికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పెట్టుబడిని రు. 65 నుంచి రు. 100 కోట్లకు పెంచారు.

అస్సాం ఉద్యమ నాయకుల ప్రతిపాదనలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22: అస్సాంలోని విదేశీయులను గుర్తించేందుకు, వారి పేర్లను వోటర్ల జాబితాల నుండి తొలగించేందుకు, తరువాత వారిని రాష్ట్రం నుండి పంపి వేసేందుకు న్యాయంగా ఒకే రకమైన ప్రతిపాదనలను అఖిల అస్సాం విద్యార్థి యూనియన్, అఖిల అస్సాం గణ సంగ్రామ పరిషత్ ప్రతినిధివర్గాలు దేశీయాంగ మంత్రి శ్రీ జాయిల్‌సింగ్‌కు అందించాయి.

అస్సాంలోని విదేశీయులను గుర్తించడం, వారి పేర్లను వోటర్ల జాబితాల నుండి తొలగించడం ఆరు నెలల్లోగా జరగాలని గణ సంగ్రామ పరిషత్ కోరింది. అయితే విదేశీయులను రాష్ట్రం నుండి పంపివేసేందుకు రెండు ప్రతినిధివర్గాలు గడువులు పెట్టలేదు.

1951 లో తయారు చేసిన పౌరుల జాబితాను రిజిస్టరును, 1952 వోటర్ల జాబితాను ఆధారం చేసుకుని విదేశీయులను గుర్తించడం, వారి పేర్లను వోటర్ల జాబితాల నుండి తొలగించడం జరగాలని రెండు ప్రతినిధివర్గాలు కోరాయి.

పేజీ మధ్యాహ్నం రెండు ప్రతినిధి వర్గాలు విడివిడిగా శ్రీ జాయిల్‌సింగ్‌ను కలుసుకున్నాయి. ఇవి ప్రభుత్వ ప్రతిపాదనలపై వివరణలను స్నాతమూలకంగా యివ్వమని, తమ ప్రతిపాదనలకు సంబంధించిన సమాచారాన్ని యివ్వమని కోరాయి.

దీంతో ఉభయపక్షాలు ఎరస్సంగా ఒకరి అభిప్రాయాలను ఒకరు అర్థం చేసుకోవడంలో మరింత ముందుకు పోవడం జరిగిందని అధికార ప్రతినిధి చెప్పారు.

రాజ్యాంగము, విదేశీయుల చట్టము, పౌరసత్వ చట్టము, జాతీయ బాధ్యతల అంతర్జాతీయ ఒప్పందాలు, మానవతా దృష్టి— వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని విదేశీయుల గుర్తింపుకు సూత్రాలు రూపొందింపబడతాయని శ్రీ జాయిల్‌సింగ్ గత వారం చెప్పారు.

మానవతా దృక్పథంతో గాని, అంతర్జాతీయ ఒప్పందాల దృష్ట్యా గాని రాయితీలు యివ్వడాన్ని వ్యతిరేకిస్తామని గణసంగ్రామ పరిషత్ ప్రతినిధి వర్గం శ్రీ జాయిసింగ్‌కు చెప్పింది.

రాజకీయ స్థాయిలో నేడు జరిగిన ఈ చర్చ లో శ్రీ సింగ్‌కు శ్రీ పి. వెంకటసుబ్బయ్య, పట్టణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీ సాథే అన్నారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22: కేంద్ర దేశీయాంగమంత్రి శ్రీ జాయిల్ సింగ్ నేడు రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డిని రాష్ట్రపతి భవన్‌లో కలుసుకుని అస్సాం పరిస్థితి గురించి వివరించారు.

ఉభయ సభలలో గందరగోళం

(1వ పేజీ తరువాయి)

వాయిదా వేయవలసి వస్తుందని సభాపతి సూచించారు.

శాసనసభను ఏ నిబంధన క్రింద గవర్నరు రద్దు చేశారని శ్రీ గౌతు లచ్చన్న ప్రశ్నించారు.

ఆయనకు అధికారం ఉందో లేదో మీరు కోర్టుకు వెళ్ళి తేల్చుకోండని సదాపతి అన్నారు. శాసనసభను సమావేశపరిచే అధికారం ఉన్న గవర్నరుకు దానిని రద్దు చేసే అధికారం కూడా ఉందని తాము భావిస్తున్నామనీ, ముఖ్యమంత్రి పత్రికలవారికి ఏమైనా చెప్పారా లేదా అనే విషయాలోకి తాము పోదలుచుకోలేదని శ్రీ కొండయ్య చౌదరి అన్నారు. శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యాక వాటికి అధ్యక్షత వహించి, సభా కార్యక్రమాలను నిర్వహించడమే తమ బాధ్యత అని ఆయన అన్నారు.

ఈ దశలో మార్క్సిస్టు పార్టీ వాయుకులు శ్రీ పి. సుందరయ్య లేచి గతంలో శాసనసభ రద్దు అయినప్పుడు అందుకు కారణాలు చెప్పారనీ, ఇప్పుడు కారణాలు చెప్పకుండా రద్దు చేయడం ప్రపంచంలో ఇదే మొదటి సారని అన్నారు. కారణాలు చెప్పకుండా రద్దు చేసే అధికారం గవర్నరుకు ఉన్నదని చెప్పే మాట అర్థంలేనిదన్నారు.

శాసనసభ సమావేశాలను పిలిచిన తర్వాత మధ్యలో సభాపతిదనీ, సభాపతికి ఏ కారణం చెప్పకుండా సమావేశాలను రద్దు చేయడం సభాపతిని ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరచడమేనని శ్రీ సుందరయ్య అభిప్రాయపడ్డారు.

సమావేశాలను పిలిచాక ఎందుకు రద్దు చేశారని గవర్నరును అడిగే అధికారం తమకు లేదని సభాపతి అన్నారు.

సభా నిబంధనలలోని 327 [2] ప్రకారం సభా కార్యక్రమంలో ఉన్న విషయానికి సంబంధించిన అంశం వైనవే ధర్మసందేహం లేవనెత్తాలని శ్రీ అల్వార్‌దాస్ వాదించారు.

కౌన్సిల్‌లో

దేవాదాయ శాఖమంత్రి సభా వాయకుడు శ్రీ పి. వి. చౌదరి శాసనమండలిలో (శ్రీ గిరి మృతికి సంతాపం తెలిపే తీర్మానంపై చర్చిస్తూ) శ్రీ గిరి గొప్పదేశభక్తుడు, కార్మికవాయకుడని నివాళులర్పించారు. కేంద్ర కార్మిక మంత్రిగా, గవర్నర్‌గా, హైకమీషనర్‌గా రాష్ట్రపతిగా ఆయన ఎనలేని సేవ చేశారని ప్రశంసించారు.

శ్రీ గిరి భారత కార్మికోద్యమ నిర్మాతగా అభివర్ణిస్తూ ఆయన వైతిక విలువలకే అధిక ప్రాముఖ్యం మిచ్చారు తప్ప అధికార పీఠానికి కాదని శ్రీ కె. ఎల్. మహేంద్ర [కమ్యూనిస్టు] కొనియాడారు. కార్మిక పక్షానికి శ్రీ గిరి చేసిన సేవలను ప్రస్తుతిస్తూ శ్రీ జూపూడి యజ్ఞనారాయణ, [భా. జ. పా.] జోహార్లర్పించారు. ఏ. ఐ. టి. యు. సి. నాయకుడుగా శ్రీ గిరి కార్మిక చట్టాలలో ప్రగతి శీలమైన మార్పులు తేవడానికి కృషి చేశారని, రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ జి. వెంకటస్వామి అన్నారు.

శ్రీ గిరి గుణగణాలను ప్రస్తుతిస్తూ శ్రీయుతులు మార్పు బాల కృష్ణమ్మ ఎం. రామ సుబ్బారావు, కె. [illegible], డి. శివరామ రాజు [ఈఉపాధ్యాయ] మజ్జి లుంసీ దాసు బోయి భీమన్న, వీ. చక్రపాణి, శ్రీమతి సంయుక్త బుల్లయ్య కాంగ్రెస్ [ఐ] ప్రసంగించారు. శ్రీ గిరి కార్మిక ఉద్యమంలో శ్రీ గిరి ఎనలేని సేవ చేశారని ప్రశంసించారు. శ్రీ గిరి మృతికి సంతాపం తెలుపుతూ తీర్మానం ఆమోదించి సభ వాయిదా వేయాలని శ్రీ కొండయ్య చౌదరి కోరారు.

సభాపతి శ్రీ దివి కొండయ్య చౌదరి సభ్యుల అభిప్రాయాలతో ఏకీభవిస్తూ, శ్రీ గిరి ప్రకాశం పంతులు గారి శిష్యుడనీ, ఆయన నిరాడంబర జీవితం గడిపారనీ, చివరి దశలో కూడా కార్మికుల కష్టాలను తొలగించేందుకు కృషి చేశారనీ, తెలుగు దేశం గర్వించదగిన వ్యక్తి అంటూ నివాళు లర్పించారు.

శ్రీ గిరి మృతికి సంతాప సూచకంగా సభ రెండు నిముషాలు మౌనం పాటించిన పిదప తీర్మానాన్ని ఏకగ్రీవంగా సభ ఆమోదించింది.

పార్లమెంటు సభ్యుడు, కాంగ్రెస్ [ఐ] ప్రధానకార్యదర్శి శ్రీ సంజయ్‌గాంధీ, మరో ఏడుగురూ శాసనసభ మాజీ సభ్యుల మృతికి సంతాపం తెలిపే తీర్మానాలను శాసనసభ సోమవారం ఆమోదించింది.

శాసనసభ మాజీ సభ్యులు శ్రీయుతులు సిహెచ్. సత్యనారాయణరావు, ఎం. ఎల్. టి. టి. నరసింహారెడ్డి, వడ్డి ముత్యాలరావు, సింహజగన్నాథం, వరకంటం గోపాలరెడ్డి, శ్రీమతి బిగ్గు సరోజనమ్మల మృతికి సంతాపం తెలుపుతూ, వారి కుటుంబాలకు సానుభూతి తెలిపే తీర్మానాలను శాసనసభ సభాపతి శ్రీ దివికొండయ్య చౌదరి ప్రతిపాదించారు.

అనంతరం మాజీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి మృతికి సంతాపం తెలిపే తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

అనంతరం ఈ తీర్మానాలను సభలో సభాపతి ప్రవేశపెడుతుండగా, మాజీ శాసన సభ్యుల పట్ల గాని, ఇంకొకరి పట్ల గాని తమకు, గౌరవం లేకపోలేదనీ, అయితే శ్రీ గిరి పట్ల గల ప్రత్యేక గౌరవం వల్ల ఆయన మృతికే సంతాపం తెలిపే తీర్మానాన్ని ఆమోదించి, సభను వాయిదా వేయాలని ప్రతిపక్ష సభ్యులు కోరారు. అయితే ఆవిధంగా జరిగిన పోవడంతో ప్రతిపక్షాల వారంతా సభ నుంచి నిష్క్రమించారు.

అనంతరం సభాపతి మిగతా సంతాప తీర్మానాలను ప్రతిపాదించగా వాటిపై ఎటువంటి చర్చ జరుగకుండానే సభ ఆమోదించింది.

వి. వి. గిరికి శాసన సభ శ్రద్ధాంజలి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, సెప్టెంబరు 22

మాజీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి మృతికి సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరుస్తూ రాష్ట్ర శాసన సభ సోమవారం సంతాప తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

సభా నాయకుడు, ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి సంతాప తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, శ్రీ గిరి భారత జాతీయ నాయకులలో ముఖ్యులన్నారు. శ్రీ గిరి చేసిన సేవ జాతీయ చరిత్రలో ఒక భాగంగా ఉంటుందని చెప్పినా అతిశయోక్తి కాదని ఆయన అంటూ, ప్రత్యేకంగా కార్మిక రంగానికి ఆయన గౌరవప్రతిష్ఠలు తెచ్చి పెట్టిన మహానాయకులని ముఖ్యమంత్రి జోహార్లర్పించారు.

శ్రీ గిరిని ఆంధ్రప్రదేశ్ ప్రజలు తమ వారిగా భావించి గౌరవిస్తారని శ్రీ చెన్నారెడ్డి అంటూ, వారి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, శ్రీ గిరి మృతికి గౌరవ సూచకంగా సభను వాయిదా వేయాలని సభాపతిని కోరారు.

మార్క్సిస్టుపార్టీ వాయకులు శ్రీ పి. సుందరయ్య మాట్లాడుతూ కార్మికుల ప్రయోజనాల కోసం ఆనేకసార్లు పదవులను త్యజించి త్యాగపూరితంగా పని చేసిన వ్యక్తి శ్రీ గిరి అన్నారు. శ్రీ గిరి కార్మికుల ఉద్యమాలకు మార్గదర్శకులన్నారు.

లోక్‌దల్ పార్టీ వాయకులు శ్రీ గౌతు లచ్చన్న మాట్లాడుతూ శ్రీ గిరి కార్మిక సిద్ధాంతాల రచనలో ఇతర దేశాలను ప్రభావితం చేశారన్నారు.

కార్మిక వర్గాలకు చైతన్యం కలిగించి, చివరకు కార్మికుల కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన వ్యక్తి శ్రీ గిరి అంటూ కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు జోహార్లు అర్పించారు. శ్రీ గిరి సంకుచిత భావాలు కలవి రాజకీయవేత్త, కార్మికుల నెలకొల్పారని ఆయన అన్నారు.

జనతాపార్టీ వాయకుడు శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి ప్రసంగిస్తూ, స్వాతంత్ర్య సమరంలో కార్మిక ఉద్యమంలో శ్రీ గిరి ఎనలేని సేవ చేశారన్నారు. శ్రీ గిరిని రాష్ట్రప్రభుత్వం ఏవిధంగాను గౌరవించలేదనీ, పైగా అదే సమయంలో మరణించిన ఒక యువకునికి అనవసర గౌరవాలను ఆపాదించడం జరిగిందని శ్రీ జైపాల్‌రెడ్డి విచారం వ్యక్తపరిచారు.

మజ్లిస్ పార్టీ నాయకులు శ్రీ సుల్తాన్ సలాఉద్దీన్ ఒవైసీ భారతదేశ శ్రేయస్సుకు త్యాగాలు చేసిన వ్యక్తి శ్రీ గిరి అన్నారు.

భారతీయ జనతాపార్టీ నాయకుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు ప్రసంగిస్తూ, శ్రీ గిరి మృతికి సంతాపం తెలుపుతూ, సభను వాయిదా వేయాలని కోరారు.

సభాపతి శ్రీ దివి కొండయ్యచౌదరి సభ్యుల అభిప్రాయాలతో ఏకీభవిస్తూ, శ్రీ గిరి ప్రకాశం పంతులు గారి శిష్యుడనీ, ఆయన నిరాడంబర జీవితం గడిపారనీ, చివరి దశలో కూడా కార్మికుల కష్టాలను తొలగించేందుకు కృషి చేశారనీ, తెలుగు దేశం గర్వించదగిన వ్యక్తి అంటూ నివాళు లర్పించారు.

శ్రీ గిరి మృతికి సంతాప సూచకంగా సభ రెండు నిముషాలు మౌనం పాటించిన పిదప తీర్మానాన్ని ఏకగ్రీవంగా సభ ఆమోదించింది.

24 న విద్యా సంస్థలకు సెలవు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, సెప్టెంబర్ 22:

రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబరు 24వ తేదీన అన్ని విద్యాసంస్థలను [పాఠశాలలు, కళాశాలలు] మూసి వేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

పాఠశాల, ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ ఈ విషయాన్ని ఒక పత్రికా ప్రకటనలో తెలుపుతూ, జంటనగరాలలో 24వ తేదీతో బాటు 23వ తేదీన కూడా విద్యాసంస్థలు మూసి వేయడం జరుగుతుందని ప్రకటించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం క్రింద జంటనగరాలలో గల అన్ని డిగ్రీ కళాశాలలు, గణపతి నిమజ్జనం బంద్ సందర్భంగా ఈనెల 23, 24 తేదీలలో మూసి వేయబడతాయని విశ్వవిద్యాలయం ఒక పత్రికా ప్రకటనలో తెలియచేసింది. అయితే కళాశాలల, విశ్వవిద్యాలయ పరిపాలనా సంబంధమైన కార్యాలయాలు మామూలుగా పని చేస్తాయి.

టోక్యో, సెప్టెంబరు 23:

రెండు ఇరాక్ యుద్ధ విమానాలు ఇరాన్ రాజధాని టెహరాన్‌లోని మెహరాబా విమానాశ్రయంపై బాంబులు కురిపించాయి. ఆవెంటనే తిరిగి వెళ్ళిపోయాయి.

కర్నాటకలో పబ్లిక్ వాహనాలు నడపడానికి పర్మిట్లు

హైదరాబాదు, సెప్టెంబరు 22

ఆంధ్రప్రదేశ్—కర్నాటక రాష్ట్రాల మధ్య జరిగిన ద్వైపాక్షిక ఒప్పందాన్ని అనుసరించి కర్నాటక రాష్ట్రంలో నడిపే పబ్లిక్ వాహనాల పర్మిట్ల సంఖ్యను పెంచారు. కర్నాటక రాష్ట్రంలో సింగిల్ పాయింట్ పన్నుపై నడుపడానికి ఆంధ్రప్రదేశ్‌లోని 200వ నల్లిక్ వాహనాల వారికి పర్మిట్లు జారీ చేస్తారు.

ఆసక్తిగల వ్యక్తులనుంచి పి.యు.సి.ఏ, పి.ఇ.ఏ. ఫారాలలో రెండు ప్రతులలో దరఖాస్తులు కోరబడుతున్నాయి. పార్ట్—ఏపర్మిట్ మొదలైన వాటితోపాటు దరఖాస్తుపై రు. 2 — ఒ కోర్టు ఫీ స్టాంపు అంటించాలి.

1980 అక్టోబరు 15 వ తేదీలోపుగా హైదరాబాద్ సోమాజీగూడాలోని రవాణా కమీషనర్ కార్యాలయానికి అందునట్లుగా దరఖాస్తులను పంపాలి.

విశాఖపట్నంలో ఏ.ఐ.టి.యు.సి. మహాసభలు

హైదరాబాదు, సెప్టెంబరు 22

అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు 31 మహాసభ అక్టోబరు 26 నుండి 31 వరకు విశాఖ పట్టణంలో జరుగుతుంది. ఈ సంస్థ వెస్ట్ పూర్తి సంవత్సర సందర్భంగా 4 వేల ప్రతినిధులు హాజరవుతారని అంచనా. గత 4 సంవత్సరాల కార్మిక సమస్యలను గురించి ఈ మహాసభ చర్చిస్తుంది. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. జి. శ్రీవాస్తవ, రాష్ట్రం తరపున సర్వశ్రీ ఎం.వి.ఎస్. కవర్తి ఎం. వి. భద్రం, అమోలక్‌రాం, కె. శ్రీనివాసరావు ఈ సమావేశానికి ఏర్పాట్లు చేసినట్లు పత్రికా ప్రకటన చేశారు.

భారత-అమెరికా వ్యవసాయ ఉపసంఘ సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

భారత—అమెరికా వ్యవసాయ ఉపసంఘం మొట్టమొదటి సమావేశం ఈనెల 23 న న్యూఢిల్లీలో జరుగుతుంది. కేంద్రవ్యవసాయ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. పురి, భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తారు. అమెరికా ప్రభుత్వ వ్యవసాయశాఖ సహాయ కార్యదర్శి డాక్టర్ డబ్లు ఎ హామాన్ అమెరికా ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తారు. మూడు రోజులపాటు వీరు చర్చలు జరుపుతారు.

వియన్నా, సెప్టెంబరు 22 :

పెట్రోలియం ఎగుమతి రాజ్యాల సంస్థ ఒప్పందం క్రింద కొత్త ధరలేవీ నిర్ణయించలేదు. ధరను పీపాకు రెండు డాలర్లు పెంచుతుందని, సంస్థలోని మిగతా రాజ్యాలు దీనికి బదులు ఏరకమైన ధరలను ప్రతిపాదిస్తే దీనిని సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది.

మరమగ్గాల లైసెన్స్ ఫీజు ఉత్తర్వు కొట్టివేత: హైకోర్టు తీర్పు

మద్రాస్, సెప్టెంబరు 22

నూలు కాకుండా ఇతర వస్త్రాల నేతకు ఉపయోగించబడే మర మగ్గాలకు లైసెన్స్ ఫీజును రు. 100 నుండి రు. 600కు హెచ్చిస్తూ 1979 జూన్‌లో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వును మద్రాస్ హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది.

లైసెన్స్ ఫీజును హెచ్చించటం చట్టవిరుద్ధమనీ, విచక్షణతో కూడిన చర్యఅనీ, అందువల్ల ఈ ఉత్తర్వు చెల్లదనీ, సవాలు చేస్తూ తమిళనాడులోని మరమగ్గాల స్వంతదారులు దాదాపు రెండు వందల రిట్ పిటీషన్లు దాఖలు చేశారు. తమ మగ్గాలపై నూలు వస్త్రాలు నేస్తే ఫీజును రు. 100 నుండి రు. 200మాత్రమే పెంచారనీ, అదే ఇతర వస్త్రాలు నేస్తే రు. 100 నుండి 600కు పెంచారనీ ఇది విచక్షణతో కూడిన చర్య అనీ, పిటీషనర్లు వాదించారు.

ఇతర వస్త్రాలు నేసే మరమగ్గాలకు అంది జేసే ప్రభుత్వ సేవలు అధికంగా వుండగలవు కాబట్టి ఫీజు హెచ్చింపు సమర్థనీయమేనని అడ్వకేట్ జనరల్ కమీషనర్ పక్షాన వాదించబడింది.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఫక్రుద్దీన్ న్యాయమూర్తి శ్రీ సత్యనారాయణ్‌తో కూడిన ధర్మాసనం రిట్ పిటీషన్లను అనుమతిస్తూ ప్రభుత్వ ఉత్తర్వు విచక్షణతో కూడినదని అభిప్రాయపడ్డారు. అయితే ఇతర వస్త్రాలు నేసే మరమగ్గాలకు అందజేసే అదనపు సేవల కంటే అవుతుందో దృష్టిలో వుంచుకొని తిరిగి లైసెన్స్ ఫీజును నిర్ణయించటానికి తమ తీర్పు అడ్డు రాబోదని కూడా వారు స్పష్టం చేశారు.

హైదరాబాదు మార్కెట్ ధరలు

హైదరాబాదు, సెప్టెంబర్ 22:

హైదరాబాదు మార్కెట్‌లో నేటి ధరలు ఈ విధంగా ఉన్నాయి.

విత్తనం క్వింటాలు.		
వరి సంబారు (కొత్త) 1వ రకం	రు.	220.00
,, (పాత) 2వ రకం	రు.	250.00
జొన్న	రు.	210.00
సజ్జ	రు.	185.00
పచ్చిపప్పు	రు.	98.00
తెల్లపప్పు	రు.	150.00
పొట్టుపప్పు (లోకల్)	రు.	120.00
రాగులు	రు.	100.00
నువ్వులు	రు.	100.00
శనగలు	రు.	385.00
ఉలవలు	రు.	130.00
పెసలు	రు.	300.00
మినుములు	రు.	280.00
ఆముదాలు	రు.	285.00
వేరుశనగ	రు.	500.00
పల్లీ పప్పులు	రు.	540.00
పొట్టుతీసిన	రు.	420.00
కమిడుకొమ్ములు పొట్టుతీసిన		310.00
పొడుగు రకం	రు.	180.00
ఉల్లిపాయలు	రు.	49.00
పసుపు	రు.	340.00
ఇంతపండు	రు.	850.00
అరటిపళ్ళు రకం	రు.	505.00
పెద్దరకం	రు.	425.00
మారాలపండు		
అలుగడ్డలు	రు.	17.00
టమాటాలు		5.00
బెండకాయలు		14.00
వంకాయలు	రు.	12.00
పచ్చిమిర్చి	రు.	9.00
హస్సాంగంజి (మొండా మార్కెట్)		
అలుగడ్డలు	రు.	16.00
టమాటాలు	రు.	7.00
బెండకాయలు	రు.	13.50
వంకాయలు	రు.	13.00
పచ్చిమిర్చి	రు.	8.50
అరటిపళ్ళు పచ్చివి గెల	రు.	10.00
రాయల్ డెలిషియస్	రు.	90.00
రాయల్ సిమ్లా	రు.	65.00

నిజామాబాద్‌లో వినాయక నిమజ్జనం సన్నాహాలు

నిజామాబాదు, సెప్టెంబర్ 22 :

రేపు జరుగనున్న వినాయక నిమజ్జనం 24వ జరుగనున్న జెండా పూరేగింపు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ జరుగకుండా తగిన కట్టుదిట్టాలు చేయాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ కె. సి. మిశ్రా ఆదేశాలు జారీచేశారు.

దేశంలో జరుగుతున్న మత కలహాలు, ఇతర అల్లర్లు దృష్ట్యా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఆయన తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించి కార్యక్రమాని రూపొందించారు.

రేపు 23వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో గుర్బాబాది రోడ్డు నుండి వినాయక నిమజ్జనోత్సవం ప్రారంభమవుతుంది. గాంధిగంజి, నెం1పోలీస్ స్టేషన్, గాంధిచౌక్, బోధన్ బస్టాండ్, బర్కత్‌పుర జగురుద్వార్ క్రాస్ రోడ్ నెం. 2పోలీస్ స్టేషన్ ఆజం రోడ్డు క్రాస్ పెద్దబజారు కస్బాగల్లి సిట్నాపల్లి గడి, పూలాంగ్ — పూలాంగ్ కాలువ గుండా జరుగుతుందని సార్వజనిక్ గణేశ్ మండలి వారు తెలియజేశారు.

ఇంతకుముందు సంవత్సరాలలో మండలీలు కఠిన సమాయాన్ని పాటించలేదని, ప్రస్తుతం ఇబ్బందిమైన సమయాన్ని పాటించాలని, సమీపులలో ప్రార్థనలు జరిపేటప్పుడు ఉత్సవాన్ని ఆపడానికి ప్రముఖులు ఒప్పుకున్నారు

అన్ని మతాలవారు రథం వెంట నడవడానికి, ముఖ్యమైన స్థలాలలోను నిలవడానికి కూడా సమావేశంలో ప్రముఖులు హామీ ఇచ్చారు

వలంటీర్లు అధికార్లు రథం వెంట నడవాలని కలెక్టర్ కోరారు. బోధన్‌లో కూడా ఈవిధమైన ఏర్పాట్లు ఉంటాయని ఆయన తెలిపారు

ఈనెల 24వ తేదీన జెండా మందిరం నుండి సాయంత్రం నాలుగు గంటలకు పూరేగింపు కార్య క్రమం ప్రారంభమై ఏడు గంటలకు ముగుస్తుందనీ, గోల్ హాన్ మందిరంనుండి పూలాంగ్ వరకు పూరేగింపు జరుగుతుందనీ, కార్యక్రమం సాఫీగా జరగడానికి తగిన పోలీసుబందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయన పోలీసు సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.

నిజామాబాదులో బాలుని అపహరణ

నిజామాబాదు, సెప్టెంబరు 22

నిజామాబాదు గాజుల్‌పేట నివాసి, ఉపాధ్యాయుడు శ్రీ మురళీధరరావు రెండున్నర సంవత్సరాల కుమారుడు సంతోష్‌కుమార్‌ను నివలో అపహరించారు.

ఈమేరకు ఆయన రెండవ టవున్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఆయన ఎనిమిది సంవత్సరాల కుమార్తె, రెండున్నర సంవత్సరాల కుమారుడు తమతో వినాయకుని ఊరేగింపు చూస్తున్నారనీ, సంతోష్ చేయి విడిపించుకొని ముందుకు వెళ్ళగా అక్కడే రిక్షాలో ఉన్న వ్యక్తి చిక్కుల్లు ఆశ జూపి అపహరించినట్లుగా తెలిసిందని ఫిర్యాదును పురస్కరించుకొని పోలీసులు వెంటనే రంగంలోకి దిగి రిక్షావాణ్ణి పట్టుకొని ప్రశ్నించగా తాను ఆ వ్యక్తిని పదిలిన చోటును చూపించాడు.

చిన్న చిన్న నేరాలు చేసే అంజగాడ్ అనే వ్యక్తిని పోలీసులు అనుమానిస్తున్నారు

అన్నిజిలా లలోని పోలీసుస్టేషన్‌లకు సమాచారం అందజేశామనీ, బాలుడ్ని అపహరించిన వ్యక్తి కోసం తాము తీవ్రంగా గాలిస్తున్నామని పోలీసు వర్గాలు తెలిపాయి

శివపురంలో గర్భిణి స్త్రీ మానభంగం

ఆత్మకూరు, సెప్టెంబరు 22:

కర్నూలు జిల్లా ఆత్మకూరు తాలూకా శివపురం గ్రామానికి చెందిన బోయ అంకమ్మ (22 అనేపేరు గల గర్భిణీస్త్రీపై అదే గ్రామానికి చెందిన బోయ మహాంకాళి, పిచ్చయ్య ఈనెల 17వ తేదీ సాయంకాలం అత్యాచారం జరిపిన ఉదంతం ఇక్కడ తెలిసింది.

గ్రామ శివార్లలో గల అడవిలో అంకమ్మ కాస్తుండగా వీరిరువురు తమ కోరికకు ప్రక్కకు తీసుకెళ్ళి అత్యాచారం జరుపడమేకాక, ఆమె శరీరంపైగల నగలను స్వాధీనం అపహరించుకుని పోయినట్లు ముసలిమడుగు పోలీసులు తెలిపారు.

కర్నూలు డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ నరసయ్య పర్య వేక్షణలో ముసలిమడుగు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీరాజశేఖర రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

[హి. వ.]

వస్త్రాల దోపిడీ

బోధన్ తాలూకా పోతంగల్ గ్రామ నివాసి వ్యాపార పరపతి సంఘం దుకాణంలో [illegible] రు 5 వేలు విలువ [illegible] దొంగతనం చేశారు

దుకాణం తాళాలు పగులగొట్టి వస్త్రాలను, గల్లాపెట్టెలో డబ్బును ఎత్తుకొని పారిపోయారని, ఉదయం గ్రామంలో ప్రభాత్ భజన భక్తులు తిరుగుతూ పగిలిన పట్టారు తాళాలను గమనించి, సంఘం అధ్యక్షుడికి వర్తమానం అందజేశారనితెలిసింది పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు [హి. వ.]

62 వేల విలువ చేసే ఎర్రచందనం పట్టివేత

కడప జిల్లా కోడూరు సమీపంలోని సింగాలపల్లి నాగు ఒడ్డున కంపపొదలలో దాచి వుంచిన రు. 62 వేల విలువ చేసే 113 ఎర్రచందనం కొయ్యలను అటవీశాఖ సిబ్బంది స్వాధీనం చేసుకున్నది.

అటవీ క్షేత్రాధికారి శ్రీ కె. జి. లక్ష్మణ రావు [బాలపల్లి రేంజి] తమసిబ్బంది సాయంతో దాడి జరిపారు.

ప్రొద్దుటూరులో ప్రయివేటు డిగ్రీ కళాశాల

కడపజిల్లా ప్రొద్దుటూరు పట్టణంలో శ్రీ మురళీకృష్ణ వివేకానంద అర్బన్ [డిగ్రీ] కళాశాలను ఈ విద్యా సంవత్సరంనుండి ప్రారంభించటానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందని కళాశాల కరెస్పాండెంటు శ్రీ కె. శివరామిరెడ్డి తెలియజేశారు. ఈ కళాశాలలో బి.ఎ., బి.కాం. కోర్సులు ప్రారంభిస్తారు. సెమిస్టర్ ద్వారా విద్యాబోధన చేయుట ఇక్కడి ప్రత్యేకత. ఈ కళాశాల అడ్మిషన్లు 30.9.80 తారీఖు వరకు జరుగగలవు. ఈ మేనేజిమెంటు ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో ఒక 'లా' కాలేజి బి.ఇడి. కాలేజి కూడా స్థాపించడానికి ప్రయత్నిస్తున్నారు.

ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రారంభం

నూతనంగా ప్రారంభింపబడుచున్న రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రాజంపేట జూనియరు కాలేజి ప్రిన్సిపాలు ఇన్‌చార్జి ప్రిన్సిపాలుగా నియమించబడ్డారు.

కడప జిల్లా

బి.ఏ. కోర్సులోని ఏకైక గ్రూపులో హిస్టరీ, ఎకనామిక్స్ పాలిటిక్సు పాట్యాంశముగా ఉన్నాయి. బి.యస్సి. కోర్సులోని రెండు గ్రూపులలో ఒక దానిలో జీయాలజి, జిజిక్సు, కెమిస్ట్రి పాట్యాంశములు కాగా రెండవ గ్రూపులో బాటనీ, జూఆలజి, కెమిస్ట్రి పాట్యాంశములుగా ఉంటాయి.

కడప జిల్లాలో కరువు నివారణకు విజ్ఞప్తి

రాయలసీమ జిల్లాలలో పరువు పరిస్థితిని పరిశీలించుటకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమీషనర్ శ్రీ వి. చంద్రమౌళి కడపజిల్లాకు విచ్చేసిన సందర్భంలో వారిని గౌరవమిడుగు సర్పంచ్ కడప రల్లా వెనుకబడిన తరగతుల కన్వీనరు శ్రీ బుసినేని నరసింహులు వారిని కలుసుకొని జిల్లాలోని కాటక పరిస్థితిని వివరించి, నీర్వాభావంవల్ల ప్రజలు నానా యిబ్బందులకు గురి అవుతున్నారని కొన్ని గ్రామాలలో త్రాగునీటికి కూడా కటకటగా ఉందని రైతులు వేసిన జొన్న, సజ్జ, వేరుశనగ, అరటి తోటలు పండిపోయాయిని యిట్టి పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం కడప జిల్లాను ఆదుకొనుట తక్షణ కర్తవ్యమని, వెంటనే పకరువు నివారణ పనులను చేపట్టి బలహీన వర్గాలను ఆదుకొనాలని కడపజిల్లా కరువు ప్రాంతంగా గుర్తించాలని శ్రీ నరసింహులు, సమీపవరకు కు విజ్ఞప్తి చేశారు.

కడపజిల్లా ప్రజాసమస్యల పరిష్కార నిమిత్తం అఖిలపక్ష నాయకుల సదస్సు కడప పార్లమెంటు సభ్యులు, శ్రీ కందుల ఒబులరెడ్డిగారి అధ్యక్షతలో స్థానిక మున్సిపల్ రంగస్థలంలో జరిగింది. పరిచయ సదస్సు సమావేశమునకు రాజ్యసభ సభ్యులు పలువురు శాసన సభ్యులు, నేక మంది మాజీ శాసన సభ్యులు, మాజీ సమితి అధ్యక్షులు, పలువురు జిల్లా పార్టీల వివిధ నాయకులు అనేకమంది ప్రముఖులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కడపజిల్లా కరువు ప్రాంతంగా తీర్మానించుమా ప్రభుత్వం కరువు నివారణకు గైకొనవలసిన చర్యలను నిర్ణయించడమైంది.

గ్రామసంఘాల సమావేశం

జమ్మలమడుగు స్థానిక 'రైడు కార్యాలయంలో రైడు సంస్థలో చేర్చబడిన 40 గ్రామ సంఘాల ప్రెసిడెంట్లు సంఘాల మెంబర్లు సంఘ పెద్దలు సుమారు 500 మంది ఇంటర్ విలేజ సమ్మేళనంలో పాల్గొన్నారు.

ప్రగతిగీతంతో సభ ప్రారంభింపబడింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన 'సెంటర్ ఫర్ ఇన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ అండ్ డెవలప్‌మెంట్ స్టడీస్ అధికారి శ్రీ అలెక్సుటుస్కాన్ మాట్లాడారు.

తర్వాత స్థానిక 'రైడు సెక్రటరి శ్రీ మైకెల్ విజయకుమార్ బాంకులకు గ్రామీణ పేద ప్రజలకు ఉండే అవినాభావ సంబంధాలను గూర్చి మాట్లాడారు.

అనియేటరు శ్రీ పి. మోహన్, శ్రీ టి. శివశంకరరెడ్డి, శ్రీ డి. జోసప్‌లు ప్రసంగించారు. శ్రీ విలియమ్ తన గేయ కవిత్వాన్ని వినిపించారు. తరువాత శ్రీ మైకెల్ విజయ కుమార్ వందన సమర్పణ చేశారు.

అనంతపురం జిల్లా

కృత్రిమ పిండోత్పత్తి కార్యక్రమాలు

పశుగణాభివృద్ధిశాఖ అడిషనల్ డైరెక్టరు డా. సి. రాజన్‌రావు అనంతపురం జిల్లాలో 'కృత్రిమ పిండోత్పత్తి' కార్యక్రమాలను ముమ్మరంగా సాగించడానికి ప్రారంభోత్సవం చేశారు. డా. ఆర్. పాండురంగారావు, డా. సి. శేషగిరిరావు ప్రసంగించారు. డా. కె. నాగరంగయ్య వందన సమర్పణ చేశారు.

ప్రభుత్వోద్యోగుల సమ్మె

మడకశిరలో నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు ఈనెల 9, 10 తేదీల్లో నాలుగుమార్లు సమ్మె పాటించారు. తాలూకాఫీసు ఆవరణలో తాలూకా అధ్యక్షులు శ్రీ గంగాధర్ అధ్యక్షతన, మధ్యాహ్నం ఒక గంట సమయమున సమావేశము జరిపారు. ఉద్యోగుల వ్యాయమైన కోర్కెలను చర్చించారు.

ప్రభుత్వ కార్యకలాపాలకు తొందర లేకుండ నిరాటంకముగా జరిపిన ఈ కార్యక్రమమునకు హాజరైన అన



శ్రీకాకుళం జిల్లాలో వరదలకు గురయిన ప్రాంతాలలో బాధితులకు హెలికాప్టర్ ద్వారా సహాయ చర్యలు తీసుకుంటున్న దృశ్యం.

ఒరిస్సా వరదలు: కాశీనగర్‌లో 300 మంది దుర్మరణం

కాశీనగరు, సెప్టెంబరు 22 : వంశధార వరదలు తాడికే బుధవారం రాత్రి ఇక్కడ నేలు ఇండ్లు కూలిపోయాయి. 300 మంది మరణించారు. కొన్ని వందల పశువులు చనిపోయాయి. స్వచ్ఛంధ సేవా కార్యకర్తలు ఈ వివరాలు తెలిపారు. రోడ్లపై శవాలు కుప్పలు కుప్పలుగా పడివున్నాయి. కూలిన భవనాల శిథిలాలు, చెట్లు, చెదలంనుంచి దుర్గంధం వెలువడుతున్నది.

నీటి తాకిడికి గోడలు ఎచ్చి ఒక సినిమా సెట్టుకూడా కూలిపోయింది. సినిమా చూస్తున్న ప్రేక్షకులు సజీవ సమాధి అయిపోయారు. అక్కడ శిథిలాల నుంచి దుర్వాసన వస్తున్నది.

కలకత్తానుంచి విమానంలో బయలుదేరిన విలేకరులు భువనేశ్వరం, కాశీనగరు, గుండ్రి ప్రాంతాలను చూడలేక తిరిగివచ్చేసింది. వాతావరణం ప్రతికూలంగా వుండటమే ఇందుకు కారణం.

గుణపూరు ప్రాంతంలో 12,500 కే. జి. ఆహారంపొట్లాలు, మందులు విమానాలనుంచి దింప బడిన పని ఏయిర్ కమాండు (శ్రీ ఎం.ఎం.సిద్ధా) భువనేశ్వర్‌లో చెప్పారు.

కొట్టుకుపోయిన వంతెనలు, రైలుపట్టాలు

కలకత్తా, సెప్టెంబరు 22 : విలయ తాండవం చేస్తున్న వరదల మూలంగా ఆంధ్రప్రదేశ్‌లో ఆగ్నేయ రైల్వే (తిందువున్న) మద్రాసు—హావురా మార్గంలో పెక్కుచోట్ల రైలుప్రమాదాలు సంభవించాయి. రైల్వే అధికారులు తెలిపారు. రైలు మార్గాలకు తీవ్ర నష్టం వాటిల్లింది.

తిరూరు—శ్రీకాకుళం రోడ్డు మధ్య రైలు మార్గంపై 26 చోట్ల గండ్లు పడ్డాయి. పట్టాల కొట్టుకుపోయాయి. 9 వంతెనలు కొట్టుకు పోవడమో, తెగిపోవడమో జరిగింది. ఆగ్నేయ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ జి. వి. సి. శేషాద్రి గండ్లు పడిన చోట్లను పరిశీలించారు.

మరమ్మతులు పెద్ద ఎత్తున సాగుతున్నవి. 11 వేల వ్యాగన్ సిండికేట్ బొగ్గు నిత్య విధి పనులకు ఉపయోగించి బడుతున్నవి. గండ్లు పడిన చోట్ల పూడ్చి దాదాపు 45 లక్షల ఘ. అ. బొగ్గు నుపిని రవాణా చేస్తున్నారు.

ఖరగపూర్ 1 జిల్లా ఘ. అ. గండ శిలను కూడా వాడకం చేయవలసి వస్తుంది. మరో 120 వేల ఘ. అ. రాయిని కూడా అడుగున వేయడానికి కావాలి.

ఇద్దరు చీఫ్ ఇంజనీర్లు 3 వేలమంది సిబ్బందితో నిర్విరామంగా పనులు జరిపిస్తున్నారు. హావురా—మద్రాసు రైల్వేస్టేషన్ వద్ద రిలీఫ్ వేయబడే వున్నాయని ఒక ప్రకటన వెలువడింది.

మహానది వరదలు : 4 చోట్ల గండ్లు

మహానది వరదల్లో (తొక్కుతున్నది. గట్టులు పలుగుచోట్ల పెద్ద గండ్లుపడ్డాయి. కటక్ జిల్లా బంకి సబ్ డివిజన్‌లో పాలా నమూలు 10 వేలమంది ప్రజలు నిరాశ్రయులయినట్లు వార్తలందాయి. తాలుగు రోజులుగా వారు వానకు తడుస్తూ నేలపు నిద్రాహారాలు లేకుండా భయ భ్రాంతులై కాలం గడుపు తున్నారు. పట్టాకిమిడి—కాశీనగరు మధ్య 17 కి. మీ. మేర రైలు మార్గం కొట్టుకుపోయింది. రోడ్డు కీరు వైపుల ఊక దట్టంగా మేట వేసింది. సి. డబ్ల్యు. డి. శాఖ ఉద్యోగులు రోడ్డు మరమ్మత్తు చేయిస్తున్నారు.

వంశధార కిరుసైపురా నమూలు నేలు. గి. మీ. వరద ప్రాంతం తాడికిగురైంది. ఎక్కడా లేనంతగా ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించింది. ఇది రెండు రాష్ట్రాలలో ప్రవహించే నది. ఆంధ్ర—ఒరిస్సా సరిహద్దుల గుర్తింపుకు ఈ పరీవాహ ప్రాంతం తోడ్పడుతున్నది.

యు. పి. లో 20 జిల్లాలకు హెచ్చరిక

యు. పి.లో మూడు రోజులు గాకుండ పోతగా వర్షాలు కురుస్తున్నందున నదులు పొంగాయి. 20 జిల్లాల అధికారులను ప్రభుత్వం హెచ్చరించింది. ఇప్పటి పొందిన 12 పి. ఏ. సి. బటాలాలను సిద్ధంగా వుంచినట్లు సహాయ కార్య క్రమాల కమిషనరు శ్రీ ఎన్. సి. శాక్సేనా తెలిపారు. ఇరిగేషను ఇంజనీర్లను డాంలను జాగ్రత్తపెట్టి వుండ వలసిందిగా కోరామన్నారు. గస్తీ ఉధృతం చేయ బడింది. పల్లపు ప్రాంతాల ప్రజలను చాలినంత ఆహారం సిద్ధంగా వుంచుకోవుని జిల్లా కలెక్టర్ ద్వారా హెచ్చరించినట్లు శ్రీ శాక్సేనా చెప్పారు.

వర్షాలు, వెనుగాలులు మధ్యాంగా యు. పి.లో 75 మంది మరణించారు. రాష్ట్రంలో 3రోజుల్లో లక్ష ఇండ్లుపైగా కూలి పోవడం లేదా ధ్వంసమవడం జరిగింది. మొత్తం రాష్ట్రంలో 1520 మంది మరణించారని వార్తలందాయి. ఒకలక్షకాలు ప్రకటనలకి 40వేల గ్రామాలు దెబ్బతిన్నవని 14 లక్షల ఇళ్లు కూలిపోవడం లేదా దెబ్బతినడం జరిగింది. 54 లక్షల హెక్టార్ల భూములలో వరదనీరు ప్రవేశించింది. పంటల నష్టం అస్తి నష్టం రూ. 228 కోట్లు వుండ వచ్చునని తెలుస్తున్నది.

అనేక రైళ్ళు రద్దుచేయ బడ్డాయి. తంతి వార్తా సంబంధాలు నిలిపి వేయ బడ్డాయి.

24 బంద్: అన్నివర్గాల ప్రజలు పాల్గొనాలని లోక్‌దళ్ విజ్ఞప్తి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, సెప్టెంబరు 22 : సెప్టెంబరు 24వ తేదీన జరుప తలపెట్టిన రాష్ట్ర వ్యాపిత బంద్‌లో అన్నివర్గాల ప్రజలు పాల్గొనవలసిందిగా రాష్ట్ర లోక్ దల్ పార్టీ శాసనసభా పక్షం విజ్ఞప్తి చేసింది. పార్టీ శాసనసభా పక్ష సమావేశం శాసన సభలోని శ్రీ గౌతు లచ్చన్న కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగింది.

అనేక అడ్డంకులు ఏర్పడినప్పటికీ, విజయవాడలో ఈ నెల 16న జరిగిన పూరేగింపులో పాల్గొన్న లక్షకాదు మంది ప్రజలకు ఈ సమావేశం కృతజ్ఞతలు తెలియచేసింది.

వంశధార నదికి ఏర్పడిన వరదల వల్ల శ్రీకాకుళం జిల్లాలో నష్టపోయిన బాధితులకు ఈ సమావేశం తమ బాధను వ్యక్తపరుస్తూ వరద బాధితులకు ఎట్టి అలసత్వం చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయం చేయాలని ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది. సహాయ కార్యక్రమాలలో పార్టీ కార్యకర్తలు నిమగ్నం కావాలని సమావేశం కోరింది.

ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాలలో జరిగిన అవకతవకలపై న్యాయవిచారణ జరపించాలని ఈ సమావేశం అభిప్రాయ పడింది.

ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాల అవకతవకలను తీవ్రంగా పరిగణిస్తూ, ఇందు వల్ల కొందరు యువకులు ఆత్మహత్య చేసుకున్నారని సమావేశం పేర్కొన్నది.

ఈ ఏడాది జరిగిన పోలీసు కాల్పులను సమావేశం ఖండిస్తూ, ఈ సంఘటనపై న్యాయవిచారణ జరపాలని డిమాండ్ చేసింది.

సమావేశం తిర్మాణాలను పార్టీ ఉపనాయకుడు శ్రీ పి. జనార్దనరెడ్డి ప్రకటించి నిధులను చేశారు.

ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక నిధులను కేటాయించాలని ఈ సమావేశం కోరింది.

ఈనెల 15వ తేదీన సచివాలయం వద్ద ప్రశాంతంగా ప్రదర్శనలు జరిపే విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి జరిపి, బాష్పవాయువు ప్రయోగించడాన్ని సమావేశం ఖండించింది.

ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇతర సాంకేతిక కోర్సులలో ప్రవేశాలకు మరీతమైన రద్దీ ఉండడం వల్ల ప్రతి తాలూకాలో కొత్త కళాశాలలను ప్రారంభించాలనీ, ప్రస్తుత విద్యాసంస్థలలో సీట్లను పెంచాలని ఈ సమావేశం కోరింది.

అసమ్మతి వర్గం మంత్రుల బర్తరఫ్: అమృతరావు విజ్ఞప్తి

హైదరాబాదు, సెప్టెంబరు 22 : అసమ్మతి వర్గానికి చెందిన మంత్రులు కలసి కట్టుగా మంత్రివర్గ సమావేశానికి హాజరు కాకుండా బహిష్కరించి నందువల్ల వీరినందరి తక్షణం బర్తరఫ్ చేయాలని ముఖ్యమంత్రికి శాసనసభ్యులు (శ్రీ టి.అమృతరావు విజ్ఞప్తి చేశారు

(శ్రీ అమృతరావు నేడు ఒక ప్రకటన చేస్తూ, ముఖ్యమంత్రి పట విశ్వాసం లేదని ఒకప్రకక్ష ప్రకటిస్తూ ఆ మంత్రి వర్గంలో కొనసాగడంతో అర్థం లేదనీ, వారు తక్షణం రాజీనామాచేసి ప్రజల సానుభూతి పొందటానికి ప్రయత్నించాలనీ అన్నారు. ప్రజా సంబంధమైన అనేక విషయాలను మంత్రి వర్గం చర్చించలేదు. నీతిప్రాధాన్యం యివ్వకుండా కాకర్ చెన్నారెడ్డిపై విశ్వాసం లేదన్న కారణంతో బహిష్కరించడం స్వార్థాని న్యాయం మోతాంతని పేర్కొన్నారు. సమ్మిళిత ప్రదేశాల నేతసందువల నే డాక్టర్ చెన్నారెడ్డికి ముఖం చూపించలేక అసమ్మతి వర్గం మంత్రులు మంత్రివర్గ సమావేశానికి గైర్హాజరయ్యారని ఆరోపించారు

మృత్యువును జయించిన గని కార్మికులు

భువనేశ్వర్, సెప్టెంబరు 22: తల్చేరులోని దేవుల్ చారా కాలరీలోని అల్ట్రా డుగు గనిలో పని చేస్తున్న 300 మంది కార్మికులు నిన్న కొద్దిలో చావు తప్పించుకున్నారు.

మధ్యాహ్నం రెండున్నర గంటలకు తల్చేరు థర్మల్ కేంద్రంలో లోపంవల్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీనితో గనుల్లో లిఫ్టులు నిలిచిపోయాయి. ఆక్సిజన్ సరఫరా కూడా దాదాపు ఆగిపోయింది.

అప్రమత్తమైన విద్యుత్ ఇంజనీర్లు రాత్రి పది గంటలకు విద్యుచ్ఛక్తి సరఫరా పునరుద్ధరించగలిగారు. లేకపోతే ఈ 300 మంది కార్మికులు ప్రాణాలే లనంతవాయుపుర్లో కలిసిపోయేవి. అని (శ్రీ ఎం.ఎం.సిద్ధా) భువనేశ్వర్‌లో చెప్పారు.

మాజీ అజ్ఞాత నాగనాయకునిపై హత్యా ప్రయత్నం

కోహిమా, సెప్టెంబరు 22 : షిల్లాంగ్ ఒప్పందం మీద సంతకం చేసిన వారిలో ఒకరైన రోమియోపై ఆదివారం ఉదయం హత్యా ప్రయత్నం జరిగింది. ఖిమా పూర్‌లో స్వగృహంలో ఉండగా గుర్తుతెలియని యువకులు ఆయనపై కాల్పులు జరిపారు. రోమియో పూర్వం అజ్ఞాత నాగనాయకుడు.

ఆయనకు బుల్లెట్ గాయమైందని, ప్రాణాపాయం ఏమీ లేదని రాష్ట్ర పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ శివప్రసాద్ తెలియ చేశారు. దుండగులు ఆయనను గురించి విచారించేందుకు అవేమిటో ఇంకా ప్రవేశించనివారిలోకి ఒకడుఒకక్కోస్తులు బయటికి తీయగా రోమియో భార్య అతనిని పట్టుకున్నదని, మరొకడు ఇంకొక పిస్తోలు కాల్చి ఆయనను గాయపర్చాడని ఐ. జి. పి. చెప్పారు. రోమియో కూడా పిస్తోలు తీసి వారి కాల్పులకు బదులు చెప్పగా వారు పారిపోయారన్నారు.

నేరస్థులను పట్టుకోవానికి అన్నిచోట్ల పోలీసులు హెచ్చరించారు. అజ్ఞాత నాగులలో ఇటీవల చీలిక రావడంతో చైనా అనుకూలురైన ఇసాక్— ముయివా వర్గం ఫిజో మద్దతు దారులకై యుద్ధం ప్రకటించింది. రోమియో ఫిజో మద్దతుదారుడు.

4 లక్షల మందితో గణేశుని ఊరేగింపు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, సెప్టెంబరు 22 : గణపతి నవరాత్రులు ముగిసిన సందర్భంగా మంగళవారం జరిగే విగ్రహాల నిమజ్జనం పూరేగింపులో నగరంలో నాలుగు లక్షల మంది పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. పూరేగింపు ఉదయం 8 గంటలకే నాంపల్లి దర్వాజా నుంచి ప్రారంభమై రాత్రి 12 గంటల వరకు కొనసాగుతుందని పోలీసు వర్గాలు తెలిపాయి.

పూరేగింపు ఆప్జల్‌గంజ్‌నుంచి మోజం జాహీ మార్కెట్‌వైపు సాగిపోతుంది. మోజం జాహీ మార్కెట్ వద్ద ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి పూలు పన్నెండు గంటలకు వినాయకుని పూజ స్తారు. పూరేగింపు బషీర్‌బాగ్, కైరతాబాద్‌ల మీదుగా ట్యాంక్ బండ్ చేరుతుంది. సికింద్రాబాద్‌నుంచి వచ్చే విగ్రహాలు బోట్స్‌క్లబ్ మీదుగా హుసేన్ సాగర్ చేరుతాయి. విగ్రహాల నిమజ్జనం సాయంత్రం నాలుగింటికి ప్రారంభమై రాత్రి 12 గంటల వరకు కొనసాగుతుందని అంచనా. మంగళహారం ప్రభుత్వ కార్యాలయాలు అన్ని బయలుదేరిన ప్రజలు దుకాణాలు మూసి వేయవల్సిందిగా గణేష్ ఉత్సవ సమితి కోరింది.

భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి భారీ విగ్రహాల నిమజ్జనం కోసం నాలుగు క్రేన్‌లు ఏర్పాటుచేసింది. మంగళవారం పూరేగింపులో దాదాపు 500 గణపతి మండల్‌లు పాల్గొంటాయి. లారీలు, ట్రాలీలు, కార్లు, జీపులు, తోపుడు బళ్లపై విగ్రహాలను నిమజ్జనస్థలానికి తరలిస్తారు.

ఈ ఏడాది నగరంలో సుమారు వరకు 10 అడుగులు మించిన భారీ విగ్రహాలు ప్రతిష్ఠించగా, రెండడుగులు అంతకు లోపు ఎత్తుగల చిన్న విగ్రహాలు ఇదు అక్షల వరకు అమ్ముడు పోయినట్లు తెలిసింది.

గత నిమజ్జనాలకు ఎక్కువ విగ్రహాలు ప్రతిష్ఠించడంలో పోటీ పడుతూ ఈ సారి దోరని మారిపోయింది నీరు కుని ఆకారం పెట్టేంగుల నిర్మాణంలో పోటీ ప్రారంభమయింది. పరిణామగా వినాయకునితో పాటు 24 పార్శ్వతులు, నారదుని పంటి ఇతర విగ్రహాలను కూడా ప్రతిష్ఠించారు. అయితే ఇతర విగ్రహాలను నిమజ్జనం చేయాలా వద్దా అనేవిషయమై మీమాంస బయలు దేరింది.

పోలీసుల సందర్భంగా అనాంచనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పోలీసులు గట్టి కట్టుదిట్టాలు చేశారు. పోలీసు బందోబస్తు సజీవమ్మం చేశారు. జంట నగరాలలో అదివారంరాత్రి నుంచి బార్‌లు, కల్లు, సారా, దుకాణాలు మూసివేశారు.

నగర పోలీస్ కమిషనర్ శ్రీ కపిత్రత్ అదివారంనాడు పాత నగరంలోని బస్తీ శాంతి సంఘాలను సమావేశపర్చి శాంతి భద్రతల పరిరక్షణలో తోడ్పడ వలసిందిగా కోరారు.

జంట నగరాలలో వినాయక విగ్రహాలను ఈనెల 13వ ప్రతిష్ఠించారు. కొన్ని బస్తీల వారు లొమ్మిది రోజుల వరకు ఆగకుండా ఐదవ రోజునుంచి నిమజ్జనం ప్రారంభించారు. ఈనెల 17వ తేదీనుంచి ప్రతి రోజు రాత్రి అనేక పూరేగింపులూ, భాజా భజంత్రీలు దీపాలతో హుసేన్ సాగర్ వైపు గణపతులను నిమజ్జనం చేస్తున్నాయి.

హుసేన్‌సాగర్ వరకు పూరేగింపులలో ఉత్సాహం కన్పిస్తున్నది. ఆడుతూ, పాడుతూ విగ్రహాలను నీటిలో విడిచి పెడుతున్నారు. ఆ తర్వాత వారు ఏదో పోగొట్టుకున్నట్లు దిగాలుగా నిరుత్సాహంగా వాయిద్యాలు మోసుకుంటూ ఇంటి ముఖం పడుతున్నారు.

చెదరని ధైర్యంతో విపత్తును ఎదుర్కొన్న రైల్వే సిబ్బంది

విశాఖపట్నం, సెప్టెంబరు 22 : ముందు నీరు, వెనుకనీరు. మధ్యలో నిలిచిపోయింది ఆరైలు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకోలేక పోయారు. కాని గార్డు డ్రైవరు అసమయోచితంగా ఎంతో ధైర్యాన్ని ప్రదర్శించారు. ప్రయాణికులకు ధైర్యం కలిగించారు.

విజయవాడ—హావురా జనతా ఎక్స్‌ప్రెస్ శ్రీకాకుళం — ఖుర్దా స్టేషన్ల మధ్య నడుస్తూ ఉండగా మధ్యాహ్నం 11గంటలప్పుడు మెరుపుల వంశధారకు వరదలు వచ్చాయి. ఎదురుగా పట్టాలపైన వరద నీరు ప్రవహిస్తూ ఉండటంతో బండిని ఆపారు. ప్రయాణికులు వరదను చూసి భయపడిపోయారు. డ్రయివర్లు బండిని వెనక్కి శ్రీకాకుళం పోనిమ్మన్నారు బండిని వెనక్కి కొంతదూరం పోనిచ్చే సరికి వెనుక కూడా పట్టాలు మునిగిపోయి వున్నాయి. ముందుకు గాని, వెనక్కిగాని నడపడానికి వీలులేకుండా బండి అక్కడ నిలిచిపోయింది. సాయంత్రం ఒంటి గంటన్నరయ్యే సరికి బండినిలిచి వున్నచోటే కూడా నీరుపట్టాల పైన 3వ్వర అడుగుల ఎత్తున ప్రవహించడం మొదలుపెట్టింది.

బండిలోని వారిలో కొందరు భయంతో రైలు పెట్టెలపైకి ఎక్కి కూచున్నారు. అటి వరదై అయినదుకి ఆశా కిరణంలా ఎదురుచూస్తూ హెలికాప్టర్ జటపటనుంచింది సాయంత్రం ఐదు గంటలు ప్రాంతంలో నలో హెలికాప్టర్ వచ్చి అపరంపాట్లాలు నుంచినీళు పడమేంది దానిలో ఎవరు రక్షించడానికి ఎవరో వస్తారని ఆశ ప్రయాణికుల్లో కలిగింది అకలి, దప్పికల బాధ తీంది.

అర్రాత్రి రెండు దాటక ఎప్పుడుంటుం పైపునుంచి ప్రమాదం ఎలా ముంచుకు వస్తుందో తెలియని స్థితిలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడిపారు. ప్రయాణికులు.

గంటం గడిచి అప్పుడికే చేరుకున్నారు పైలట్ (డ్రయివరు ఏ. ఎస్. పి.రావు, గార్డు టి.కా మార్ భయంకరమైన ఈ అనుభవాన్ని వివరించారు

ఆరాత్రి ప్రయాణికులు 500 మందిలో ఎవరికీ కంటికి కునుకులేదు. అర్ధరాత్రి అయ్యే సరికి వరద తగ్గుముఖం పట్టింది. అయినా జనంలో భయం పడల్లేదు. మర్నాడు సెప్టెంబరు 19 ఉదయం నవరాత్రి హాల్ కార్టర్ ఒకటి మళ్ళీ ఆహారం పొట్లాలు పడవేసింది. ఎంతమంది ప్రయాణికులు వున్నారు ఏ సహాయం కావాలి వగైరా వివరాలు తెలుసుకుంటూ హెలికాప్టర్‌లోంచి గాల్లోకి ఒకరేఖను కూడా పడవేశారుదానికి సమాధానం (వాకారంగా పైన తిరుగుతున్న కూడావున్నారు.

హెలికాప్టర్‌లోకి అందివ్వడం ఎలా? ఒక టికెట్ కలెక్టర్ ఆ పుస్తకం పుచ్చుకుని రైలుపెట్టె ఎక్కాడు. ఫైంట్ ఆ ఉత్తరం అందుకునేంత (తిందికి హెలికాప్టర్‌ను తీసుకువచ్చి టి. సి. చేతిలోంచి దాన్నిందుకున్నాడు. 10 గంటలకల్లా రైల్వే అధికారులు, వైద్యులు, నర్సులతో పడవల్లో అక్కడికి చేరుకున్నారు. మధ్యాహ్నం 3 అయ్యేసరికి 500 మందిని అక్కడినుంచి తరలించారు. నీరే 30మంది బస్తీ యాత్రికులు కూడావున్నారు.

సామూహిక గణేశ్ నిమజ్జనోత్సవం: దుకాణాల మూసివేత

హైదరాబాదు, సెప్టెంబరు 22: 23వ జంటనగరాలలో జరిగే సామూహిక గణేశ నిమజ్జనోత్సవ సందర్భంగా ఉస్మాన్‌గంజ్ కిషన్‌గంజ్, చార్మినార్, సిద్ధిఅంబరబజార్, లాడిబజార్, పాతనగర్లో, పటేల్ మార్కెట్ లలోని దుకాణాలు యజమానులు అమ్మ తమ దుకాణాలు మూసి వేయవలసిందిగా రాష్ట్ర పౌర సంఘాలు ప్రకటించినట్లుగా రాష్ట్ర పౌర సంఘాల మహాసభ అధ్యక్షులు శ్రీ పి. వాసుదేవ్ ప్రకటనలో తెలియచేశారు.

అంజయ్య విరాళం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, సెప్టెంబరు 22 శ్రీకాకుళం జిల్లాలో వంశధార వరదల వల్ల తెబ్బతిన్న వారికి సంతాప సానుభూతులు, వ్యక్తపరుస్తూ కేంద్ర కార్మిక శాఖామంత్రి శ్రీ టి. అంజయ్య వరద బాధితుల సహాయ నిధికి రు.1001 లు విరాళంగా ప్రకటించారు.

సభలు-సమావేశాలు

సాయంకాలం 5.30కి హైదరాబాదు బాంకు స్ట్రీట్‌లో విశాలాంధ్ర విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో విజ్ఞాన భవనానికి శ్రీ తిమ్మా రెడ్డి సత్యనారాయణచే శంకుస్థాపన.న్యాయశీలి లోని రవ్వా వాణిజ్య ప్రతినిధి శ్రీ వి. ఆర్. గోనచక్ ముఖ్యఅతిథి.

* * *

సాయంకాలం 7 గంటలకు అశోక్‌నగర్ సిటి సెంట్రల్ లైబ్రరీలో కిన్నెర ఆర్ట్ థియేటర్సు ఆధ్వర్యంలో శ్రీమతి దుర్గాభక్త వల్లరి జాతీయగీత సభ. అధ్యక్షులు శ్రీ మంతు బలరాం. ముఖ్యఅతిథి ప్రముఖ చలనచిత్ర నటులు మురళీమోహన్.

* * *

సాయంకాలం 6.30 కి పబ్లిక్ గార్డెన్స్ లోని మధులాపా ఆబుల్ కలామ్ ఆజాదు సంస్థ ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో భారతదేశంలో కులము, రిజర్వేషన్లపై ఉస్మానియా విశ్వ విద్యాలయం సోషియాలజీ ప్రొఫెసరు పి. లక్ష్మణ్ ప్రవచనం.

* * *

ఉదయం 10.45 కి హోటల్ సిద్ధార్థలో జాతీయ పేప్రే కాన్సిల్ కొత్త తరగతులకు శ్రీ హెచ్. హెచ్. తలాని ప్రారంభోత్సవం. శ్రీ ఎం. మధాకర్ అధ్యక్షులు.

అంజయ్య విరాళం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, సెప్టెంబరు 22 శ్రీకాకుళం జిల్లాలో వంశధార వరదల వల్ల తెబ్బతిన్న వారికి సంతాప సానుభూతులు, వ్యక్తపరుస్తూ కేంద్ర కార్మిక శాఖామంత్రి శ్రీ టి. అంజయ్య వరద బాధితుల సహాయ నిధికి రు.1001 లు విరాళంగా ప్రకటించారు.

వంశధారవరదలు: ఒకే గ్రామంలో 39 మంది గలంతు

విశాఖపట్నం, సెప్టెంబర్ 22 : వంశధార వరదలకు గురైన ఒకే గ్రామంలో 39 మంది జాడ తెలియడం లేదు. ఆ గ్రామం పేరు రాజేని మువిల్లి. వరదల్లో మరణించిన వారి సంఖ్య 41కి, జాడ తెలియని వారి సంఖ్య 39కి పెరిగింది. జిల్లాకలెక్టరు శ్రీ జి. ఎం. గర్గ్‌ని ఈ సంగతి తెలియ జేశారు. వరద దెబ్బకు గురైన 158 గ్రామాల్లో బాగా దెబ్బతిన్నది. ఇక్కడ సమీప గ్రామాలకు తప్ప మిగిలిన అన్ని గ్రామాలకు బస్సులు పోయాయి.

మునసబుకోర్టు సాపనను విజ్ఞప్తి

కర్నూలు జిల్లా ఆత్మకూరు తాలూకా ప్రజల సౌకర్యార్థం ఆత్మకూరు పట్టణంలో మునసబు కోర్టు ఏర్పాటు చేయాలని వెలుగోడు పట్టణ యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ బి. ఉసేనప్ప ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆత్మకూరు తాలూకా ఆర్థికంగా వాడ వెనుకబడిన ప్రాంతమని, కోర్టు కొరకు సందికొట్కూరు వెళ్లాలంటే ఆత్మకూరు తాలూకాలోని శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ నుండి సందికొట్కూరుకు 96 కి. మీ.ల దూరం వెళ్లాల్సి వస్తున్నదని ఆయన వివరించారు.

ఆత్మకూరు తాలూకా నల్లమ అడవులచే ఆవరించి ఉంది. జీపులు ఎక్కువగా అటవీ శాఖకు సంబంధించినవే కావడం, అటవీ శాఖ ముద్దాయిలతోటాలు కొన్ని సందర్భాలలో కోర్టులో హాజరు పరచవలసిరాగా అనేక ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తున్నది.

అదేగాక సందికొట్కూరు కోర్టులో 60 శాతం కేసులు ఆత్మకూరు తాలూకాకు చెందినవే.

ఆత్మకూరులో మునసబుకోర్టు ఏర్పాటు చేయాలంటూ సాగించిన ప్రజాందోళనను నిర్దక్ష్యం చేసి సందికొట్కూరు కోర్టు 4వ నాళకు అదనపు భవన నిర్మాణానికి ఈ సంవత్సరం కొన్ని లక్షల రూపాయలు కేటాయించడం అసమంజసమనీ, ఆ నిధులను ఆత్మకూరు మళ్ళించి శాశ్వత కోర్టు భవనాన్ని నిర్మించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

[హి. స.]

కర్నూలు జిల్లా

సౌకర్యాలకై బాంకు సిబ్బంది ఆందోళన

ఆళ్లగడ్డలో 5 ఏళ్ళ క్రితం తెరచిన స్టేట్ బాంక్ బ్రాంచిలో పనిని సౌకర్యాలు లేనందుకు నిరసనగా సిబ్బంది శాంతియుత ఆందోళనను ప్రారంభించారు. ఈవిషయమై ఎన్నిసార్లు మొర పెట్టుకొన్నా ఎవరూ పని పించుకోలేదు. స్థానిక కార్యదర్శి సంజీవయ్యాజమ్యాయం వెంటనే కొంతమందిని బాధ పెట్టడం జరుగుతోందని వారి సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మె కొనసాగుతుందని వారంటున్నారు.

విస్తరణ కార్యక్రమాలకు రు 30 లక్షలు

ఆదోని వ్యవసాయ మార్కెటు కమిటీ విస్తరణ కార్యక్రమాలకు మార్కెటు నిధులు, సమారు రు. 30 లక్షలు గలవని, రైతు శ్రేయస్సు కాంక్షించి ఈ ప్రతిపాదనలు చేపట్టుటకై ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని ఆదోని వ్యవసాయ మార్కెటు కమిటి చైర్మన్ శ్రీ బి. దత్రాజేయు గౌడు అన్నారు.

వ్యవసాయ మార్కెట్‌కు వచ్చిన ఆదోనియంలో గోదాములో నిలువ వుంచిన వరకులకు 25 శాతం వరకు రైతులకు అప్పు ఇవ్వడం జరుగుతుందని, ఈ అప్పు 90 దినాల్లో తీర్చాలని, మొదటి 30 దినాలకు వడ్డీ వుండదని, మిగిలిన 60 రోజులకు 6 శాతం వడ్డీ వసూలు చేయబడునని శ్రీ గౌడు అన్నారు.

ఆదోని అమ్మకం కాకపోతే నిలువ వుంచే దానికి అదనంగా 4 గోదాములు నిర్మించ నిర్ణయం జరిగిందన్నారు. ఒక్కొక్క గోదాము రు. 60 వేలు కావచ్చునని అన్నారు.

మార్కెట్ యార్డులో స్టేట్ బ్యాంకు భవనము, పశువులశాల భవనము,మధ్యలో కొన్ని గోదాముల నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు.

ఎరువులు, విత్తనాలు నష్టం— లాభం లేని పద్ధతిపై రైతులకు విక్రయించే ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.

కోవిలో వ్యవసాయ మార్కెటు ఎత్తివేయడం నిర్మించే దానికి 13 ఎకరాలు స్థల సేకరణకు ప్రయత్నం జరుగుతున్నదన్నారు.

ఆదోని మార్కెటు యార్డులో ఎండు మిరపకాయల విక్రయం కూడ జరపడానికి నిర్ణయించడం జరిగిందని, దానికి కూడ గోదాములు ఇవ్వబడుతాయని కూడ చెప్పారు.

ప్రత్తి నింపుటకు బస్తాలకు ధర క్వింటం రు 8 కలదని, అందులో సగం రైతులకు ఇవ్వడం జరుగుతుందని

వ్యవసాయదార్ల సంఘం విజ్ఞప్తి

అలూరుతాలూకాను క్షామపీడిత ప్రాంతంగా ప్రభుత్వం వెంటనే గుర్తించి, యుద్ధ ప్రాతిపదికంగా సహాయక చర్యలు వెంటనే ప్రారంభించాలని అలూరు తాలూకా వ్యవసాయదార్ల సంఘ సమావేశం ప్రభుత్వాన్ని డిమాండు చేసింది

గత 10 సంవత్సరాలుగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించలేదని, దానికి నిరసనగా ఈ నెల 24వ అలూరులో టిసన్ ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి మెమొరాండం సమర్పించాలని నిర్ణయించారు

అలూరు తాలూకా వ్యవసాయదార్ల సంఘం సమావేశం శ్రీ హెచ్. రామలింగారెడ్డి అధ్యక్షతన జరిగింది

నిత్యావసర వస్తువులు చౌకధరల దుకాణాల ద్వారా సరఫరా జరుగాలని, సమారు సంవత్సరాల క్రితం బుణాలు మాఫీ చేయాలని, పరుణాల వసూళ్ళు నిలుపుదల చేయాలని రైతులకు (కొత్తగా అప్పులు మంజూరు చేయాలని తీర్మానించారు

శ్రీ హెచ్. పి. వీరారెడ్డి [అధ్యక్షులు], శ్రీ ఎస్. మంచన్న [ఉపాధ్యక్షులు], శ్రీ శంకరరెడ్డి [కార్యదర్శి], శ్రీ నారాయణరెడ్డి [సహాయకార్యదర్శి], శ్రీ పి. రామచంద్రరెడ్డి [కోశాధికారి]గా ఎన్నుకున్నారు.

టి. బి. పి ఎగువ కాలువ నీటినరపరాకై విజ్ఞప్తి

అలూరు (ప్రాంత తుంగభద్ర ఎగువ కాలువ ద్వారా వేదవతి నదిలోకి వర్షం నీరు, మాదకూర్, హత్తి, బళగల్ గ్రామాల మీదుగా ప్రవహించడం జేరగి, బాల్లకు నీరు పారకుండా అందడం లేదని, నీరు పారకుండా అడ్డంగా లాగుగ (ప్రభుత్వం లగు చర్యలు తీసుకోవాలని జిల్లా భాజపాధ్యక్షుడు శ్రీ హెచ్. జయరాంరెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

విమానాశ్రయంలో అరగంట వీరేంద్రపాటిల్ ఘెరావ్

హైదరాబాదు, సెప్టెంబరు 22: భారతీయ జనతా యువమోర్చావారు నేటి

గంటల పంచాంగం

1980వసం. సెప్టెంబరు 23 మంగళవారం

శ్రీ రౌద్ర నామ సం. భాద్రపద శుద్ధ చతుర్దశి రా. 9—17, శతభిషం సా. 1—00, వర్జ్యం సా. 6—40 ల 8—05 కు.

1980వసం. సెప్టెంబర్ 24 బుధవారం శుద్ధ పౌర్ణిమ సా. 5—38, పూర్వాభాద్ర సా. 10—15, వర్జ్యం సా. 6—39 ల 8-03 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని మొఱనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ రౌద్రనామసం. భాద్రపద శుద్ధ చతుర్దశి
మంగళవారం

రాష్ట్ర రాజకీయాలు

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం సమావేశానికి కొందరు మంత్రులు ముందు రాలేదు. తరువాత ఢిల్లీ నుంచి ఆదేశం రాగానే అందరూ మరొక సమావేశానికి హాజరు అయ్యారు. మొదటి అసంపూర్ణ సమావేశం జరుగుతూ ఉండగానే అసమ్మతివర్గానికి చెందినమంత్రులు ఒకచోట కలుసుకున్నారు. ముఖ్యమంత్రి డాక్టరు చెన్నారెడ్డి తమకు ఇష్టం వచ్చినప్పుడు మంత్రివర్గాన్ని సమావేశపరచగలరని అన్నారు. సమావేశంలో పాలుగొనసంత మాత్రాన తాము క్రమశిక్షణ లేకుండా వ్యవహరించటంలేదని అసమ్మతివర్గం వారివపక్షాన ఆర్థికమంత్రి శ్రీ రాజారామ్ అన్నారు. ప్రధానమంత్రి శ్రీమతి గాంధీ అసమ్మతివర్గం మంత్రులని కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ శివశంకర్ ద్వారా కబురుపెట్టి సమావేశపరచారని వార్తలు సూచిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ఆయన మంత్రివర్గానికి చెందిన అసమ్మతి వర్గం వారూ కూడా ఇప్పటి పరిస్థితిని గురించి బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నారు. ఇది రాష్ట్రంలో పరిపాలనకి ఏ విధంగానూ తోడుపడదని అనుకుంటే తప్పులేదు. ఇంతకిముందే ఎందరో ఎన్నోసారులే అన్నట్లు కాంగ్రెసు (ఇందిర) సాధారణమయిన రాజకీయపక్షం కాదు. ఈ పార్టీకి శ్రీమతి గాంధీ నాయకత్వం ఒకటే ఉనికికి ఆధారంవంటిది. పార్టీ వ్యవహారాలన్నీ ఆమె ఇష్టాయిష్టాలని పట్టిమాత్రమే నడుస్తాయని అననివారు తక్కువ. కొందరికి ఈ పరిస్థితి అవాంఛనీయంగా తోస్తే మరికొందరికి ఆ పార్టీ బలానికి అదే మూలకారణంగా కనిపిస్తుంది. ఎన్నికలలో శ్రీమతి గాంధీకి బాగా విజయాలు లభిస్తున్నాయి కనుక ఆమెపార్టీ నడిచే తీరు వోటరులలో ఎక్కువమందికే నిరభ్యంతరకరంగా కనిపిస్తోందని భావించాలి. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా ఇందరు ఇంత బహిరంగంగా మాట్లాడుతున్నారంటే ఆమెకి ఏమీ తెలియకుండా ఉంటుందని అనుకొనటానికి వీలులేదు. తమ అభిప్రాయం ఏమిటో తెలిపే బాధ్యత శ్రీమతి గాంధీమీద ఉంది. ప్రజాస్వామ్య పద్ధతులుగా పిలువబడే విధంగా అంతగా చెలామణిలో లేని దేశాలలోకూడా ఎన్నికలకి సంబంధించిన సంప్రదాయాలు కొన్ని ఉంటాయి. ఘాతుకదేశంలో ఇటువంటి సంప్రదాయాలు కొంతకాలంగా కొనసాగుతూనే ఉన్నాయి. వాటిని గుర్తుకి తెచ్చుకుని, వాటిని తగిన విధంగా అమలుపరచటానికి కాంగ్రెసు (ఇందిర) వారు ఎందుకు ప్రయత్నించటంలేదన్న ప్రశ్న ఉదయించి తీరుతుంది. ఏది ఏమయినప్పటికి ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న రాజకీయపక్షీయ వ్యవహారాలు ఇలాగ కలవరపరచటం ఎవరికీ మంచిది కాదు.

అనంతపురంలో కథానికల వర్క్‌షాప్

2

30వ తేదీసాయంత్రం శ్రీబద్వేలి రమేష్, శ్రీ వజేంద్ర 'కథానిక—నీల్పం' అన్న వ్యాసాన్ని చదివారు. శ్రీ వజేంద్ర పాటకుడి మనస్సులో ఉత్కంఠతను రేకెత్తించి ఆలోచింప జేసి పూసి పూసి చివరకు పూపిరి పీల్చుకోవిచ్చేది ఉత్తమ కథ అని నిర్వచించారు.

'కథ— నిర్మాణం— శైలి' గురించి డా. చిరుమామిళ్ల సుబ్బారావు మాట్లాడుతూ ఈ నాడు తెలుగు కథలో ఎన్నో వ్రక్రియలు, ప్రయోగాలు, టెక్నిక్స్ కన్పిస్తాయని అది తెలుగు కథా సాహిత్యానికి గర్వ కారణమని తెలియజేశారు. ఈ దృష్ట్యా తెలుగు కథ మరే ఇతర భాషా కథకి తీసిపోదని నిర్ధారిస్తూ వాస్తవ జీవితం, జీవిత వాస్తవం అనే పదాలకు ఆంధ్రాంగ్ల సాహిత్యాలనుంచి పెక్కు నిదర్శనాల నిస్తూ వివరించారు. అత్యంతాధునికం' ఆకర్షణీయం అయిన ఇతివృత్తాల నేటలో రచయితలు సతమత మవుతున్నారని తెలుపుతూ వ్రతిరచయితకు తన తొలి రోజుల్లో ఎవరో మోడల్ గా ఉంటారని అయితే ఆ రచయిత చెట్టు నిడనే కలకాలం బ్రతకకుండా తన స్వతంత్ర ప్రతిభత్తిని నిలబెట్టుకోవాలని తనదంటూ ప్రత్యేకమైన శైలిని ఏర్పరచుకోవాలని కోరారు.

శ్రీ వోబులరెడ్డి 'కథ ఎందుకు ?' అని ప్రశ్నిస్తూ కథలు ఎంతగా అభివృద్ధి చెందుతయో, విమర్శ అంతగా అభివృద్ధి చెందలేదని, కథ జీవితాన్ని తెలియ చెయ్యటానికి వో ఉపకరణమనీ, కథలో పాత్రలు, వస్తువు, శిల్పం, శైలీ అంత సూత్రంగా కట్టుబడి ఉంటాయని వాటిని విడగొట్టడం అసాధ్యమని తెలియజేశారు. కథకుడికి అంతర దృష్టి ఉన్నవుడే కథకు జీవితానికి అన్వయత కుదురుతుందని అపుడు కథ ఎందుకు అన్న ప్రశ్న రాదని అభిప్రాయం వ్యక్త పరిచారు. తర్వాత యథావిధిగా చర్చలు కొనసాగినాయి.

31 వ తేదీ ఉదయం సభలో శ్రీ సర్దేశాయి తిరుమలరావు కథాస్వరూపం స్వభావం ప్రయోజనం, వాస్తవికత మొదలైన విషయాల్ని చర్చిస్తూ సాహిత్యం కాని, సంప్రదాయం కాని కథతోనే ప్రారంభమవుతుందని ఖచ్చితంగా చెప్పుకోవాలంటే తెలుగు సాహిత్యంలో నన్నయ, పోతన వీరిద్దరనే గొప్ప కథకులని వివరించారు. చిన్నకథ మినియేచర్ చిత్రం లాంటిది. గొప్ప కథానిక తన వైవిధ్యంతో ప్రతి ఒకడ్ని ఆకర్షిస్తుంది—అని ప్రపంచ సాహిత్యంలోని కథల్ని ఉదహరించారు.

తర్వాత శ్రీ పి. కామేశ్వరరావు ఇంకో ఆంగ్లేయన్ కథల్ని వాటిలో గల వైవిధ్యాల్ని గొప్పతనాన్ని రాజారాం, ముల్కరాజ ఆనంద్, నారాయన్, మొదలైన వారి కథలు వివరిస్తూ తెలియచేయగా శ్రీ ఎన్. నారాయణ భారతాంగ్ల కథలను తమ దోరణిలో పలు దృక్కోణాలనుంచి సమీక్షించారు.

శ్రీ తూములూరు కార్తికేయశర్మ హిందీ కథా పరిచయం చేస్తూ హిందీ కథానిక పుట్టుక, వికాసాన్ని విశ్లేషిస్తూ ప్రేమ్‌చంద్ వచ్చే దాకా హిందీ సాహిత్యం ఆంగ్ల, బెంగాలీ, మరాటీ, కథాన వాదాలతో నిండి ఉండేదని ప్రేంచంద్ వచ్చాక అవాస్తవికంగా, అపరిపక్వంగా ఉన్న కథా సాహిత్యం ప్రగతి బాట వైపు పయనించిందని వివరించారు.

తర్వాత శ్రీ ఘట్టమరాజు అష్టర్ణ నారాయణగారి కన్నడ కథ పరిచయం, వ్యాసాన్ని శ్రీ గోవాడ రమురావు కమార్ దడివి వినిపించారు. అందులో కన్నడ కథా పరిచయం జేస్తూ, మాస్తి వెంకటేశ అయ్యంగార్, ఆనంద, అ.న. కృ. గార్ల కథలను, కథా తత్వాలను వివరించారు నారాయణ. కన్నడ కథల మీద విమర్శలు చాల వస్తున్నాయని కాని తెలుగు కథల మీద చాల తక్కువని అని ఆశించిన ప్రగతి జరగడంలేదూని వివరాం వెలిబుచ్చారు.

ఒకటో తేదీ మధింపు సమావేశములో శ్రీ కొలకలూరి ఇనాక్ 'కథానిక ఉపసంహారం' పై మాట్లాడుతూ పాటకుడు పూహించని మలుపు కథకు ప్రాణ ప్రతిష్ఠ చేస్తుందని దాంట్లోనే శిల్ప నైపుణ్యం ఉంది కాబట్టి ముగింపు కుతూహలం పెంచేదిగా ఉండాలని ఆలోచింప చేసేదిగానూ సత్యదర్శనాన్ని కల్గించేదిగానూ ఉండాలని తెలియచేశారు

తర్వాత జరిగిన కథానిక పఠనంలో శ్రీ ఇనాక్ దేవుడ్రా పవిడి ఘంటం ప్రసాద్ పి. భానుమతి వెంకటేశ్వర మూర్తి పులగం శ్రీనివాస్ రమా బాబు శైలీతారాం గుత్తి రామకృష్ణ కేతు బుచ్చిరెడ్డి పాల్గొన్నారు. డా. చంద్రశేఖరరెడ్డి ఎన్. నారాయణ డా. సుబ్బారావు కథల్ని సమీక్షించారు. బి. నారాయణస్వామి శ్రీ వెంకటేష్‌లు వర్క్‌షాప్ చాల ప్రయోజనకారిగా ఉందన్న అభిప్రాయం వెలిబుచ్చారు.

చివర శ్రీ ఇనాం సాహిత్యాన్ని జీవితానికి అన్వయించుకోడానికి సహాయం చేయడానికి వర్క్ షాప్ నిర్వహింపబడిందని తన ఉద్దేశ్యం సఫలీకృతం చేసుకోగలిగిందని — కార్య క్రమాలకు వెన్నెముకగా నిల్చిన చిరుమామిళ్ల సుబ్బారావుగారికి రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డిగారికి లలిత కళాపరిషత్ అధికార్లకు కృతజ్ఞతలు తెల్పటంతో సభలు జయప్రదంగా ముగిశాయి.

(అయిపోయింది)

—ఎల్. రామారావు.

రజతోత్సవం జరుపుకొననున్న గంగాధరం మ్యూజికల్ పార్టీ

విదేశాలలోలాగా మన రాష్ట్రంలో కూడా సంగీత క్లబ్‌లను విరివిగా నెలకొల్పవలసిన ఆవశ్యకత ఎంతయినా ఉన్నదని కాకినాడ గంగాధరం మ్యూజికల్ పార్టీ ఆర్గనైజర్ శ్రీ పి. గంగాధరం అన్నారు. వారి బృందం ఆగస్టు 15వ తేదీన ఆంధ్ర ఫిలిం, టాలెంట్స్ అకాడమీ ఆధ్వర్యాన విజయవాడలో పాట కచేరీ చేసింది. ఆ సందర్భంగా పి. గంగాధరంకు అకాడమీ తరపున సన్మానం గరిసింది.

శ్రీ గంగాధరంను చేరు అడిగిన ప్రశ్నకి సమాధానంగా ఆయన చెప్పిన వివరాలను ఈ దిగువ యిస్తున్నాను.

కాకినాడ వాస్తవ్యులు శ్రీ జి. ఎ. ఎస్. రాజు 1955లో పలి పట్టణంలో లలిత కళా పరిషత్తును ఏర్పాటు చేశాడు. నాట్య నాటక సంగీత కళల అభివృద్ధికి కృషి చేయడం పరిషత్తు ధ్యేయం.

శ్రీ పెద్దిరెడ్డి గంగాధరం పరిషత్తు సంగీత విభాగం సారథిగా ఉంటూ, పరిషత్తు కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొంటూండేవారు. అందువల్ల పరిషత్తు పేరు కంటే గంగాధరం మ్యూజికల్ పార్టీ అనే పేరు ఎక్కువగా ప్రచారంలోకి వచ్చింది. ఈ ఏడు విజయవాడలో జరిగిన టూరిస్టు ఫెస్టివల్‌లో ఈ బృందం తొలుత పాట కచేరీ నిర్వహించి, సంగీత వాద్య బృందాల పోటీలలో ప్రథమ బహుమతి గెలుచుకున్నది.

గంగాధరంగారు వృత్తి రీత్యా కళాకారుడు కాదు. ఆయనకు ప్రభుత్వ ఉద్యోగం ఉన్నది. వేరే ఉద్యోగమేమీ లేక, ఆర్థికంగా బాగుంది పడుతున్న కళాకారులకు ఆయన అండగా నిలిచి శిక్షణ యిస్తున్నారు. సంగీత శాస్త్రజ్ఞుడు కాదు. సినిమాలూ మీద మీకికి దృష్టి లేదు. సొంత వ్యాన్ ఒకటి నాలుగు సంవత్సరాల నుంచి ఉన్నది. నెలకు సగటున ఆరు కార్యక్రమాలను ఈ బృందం నిర్వహిస్తున్నది. కళాకారులకూ, నిర్వహణ ఖర్చులకువాటివల్లవచ్చేఆదాయంచాలనట

ఈ బృందంలో శ్రీ పి. గంగాధరం కాంబో ఆర్గన్, సింథసైజర్, ఎకార్డియన్, పి ఎస్ రామారావు, ఫ్లూట్, ఎన్ సత్యరాజ : శాక్సోఫోన్, క్లారినెట్, సుబ్బారాయి, వి. శ్రీనివాస్ : లీడ్‌గిటారీ, షహనాయ్ మాండ, ఎస్. బి. సోములు: ఢోలక్, జి. సూర్యనారాయణ: కబలా, ప్రసాద్: జాజ్‌డ్రమ్స్, జ్ఞానమందర్: త్రిబుల్ కాంగో, మధాకర్ : బాంబ్ డ్రమ్స్ వాయిస్తూంటారు. గాయకులు ఆనంద్ రాజ, చందూ, శ్రీమతి రాణి.

ఈ బృందం ఆకాశవాణి, యువవాణి విభాగంలో పెక్కు కార్యక్రమాలను ప్రసారం చేసింది. వారి రికార్డులు శాశ్వత పద్ధతిలో ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుంచి ప్రసారమవుతూంటాయి.

—వి. ఎస్. అవధాని.

జిమా ఖర్చులపై నాగేంద్రుని కినుక?

గుడివాడ, సెప్టెంబరు 22: మదంపల్లి తాలూకా, శింగరాయపాలెం గ్రామం, చేవూరు సెంటర్‌లో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ కిటికీల మీద పట్టణగల జనసమ్మర్దంగల సమయంలో నాగేంద్రుడు చువ్వలను చుట్టుకుని, పడుకుని ఉండటం అందరిని ఆశ్చర్యచకితులను చేసింది

గత 20ఏళ్ళనుండి, ప్రతి సంవత్సరం మార్గశిర శుద్ధపంచమి నుండి శ్రీ సుబ్రహ్మణ్యస్వామిఉత్సవాలు వారం రోజులపాటు జరుగుతాయి. ఈ ఉత్సవాలను ఆప్రాంత ప్రజలే కాక, దూరప్రాంతాలనుండి భక్తులు వచ్చి స్వామి దర్శనం చేసుకుంటారు, ఆ గ్రామంలో ఆలయ నిర్మాణంకు కొంత గాథ కూడా ఉన్నది.

20 సంవత్సరాల క్రితం ఒక నాగేంద్రుడు సాయంకాలం ప్రక్కనే ఉన్న చెరువులో నీరుత్రాగి చెరువుకు ఎదురుగాఉన్న శ్రీ కోడండ రామస్వామి ఆలయంలోకి వెడుతుండగా, కాకతాళీయంగా ఆ పామును ఒకడు చిన్న రాతితో కొట్టాడుట. వెంటనే నాగేంద్రుడు చనిపోయాడు. ఫలితంగా రాయి విసిరిన ఆతనికి కళ్ళు పోయి, చూపు పూర్తిగా పోయింది కారణం ఏమిటని గ్రామస్తులు అడుగగా, జరిగిన విషయం తెలిపాడు. గ్రామస్తులు చనిపోయిన నాగేంద్రుని పూడేగించి దహనం చేశారు. అక్కడే పందిరి వేసి ఉత్సవాలు జరిపారు. క్రమేణా దేవాలయం ఏర్పడి, ఉత్సవాల రోజులలో హరికథలు, సంకీర్తనలు, అన్నదానం జరుగుతున్నాయి. అనేకమందిభక్తులు స్వామిని దర్శించుకొంటారు,

శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి పెక్కు నిధులున్నాయని గ్రామంలో గిట్టని వారు దేవాదాయ శాఖకు తెలియపరచారట. అధికారులు వచ్చి ఆలయ జమా ఖర్చులు చెప్పమని గ్రామస్తులను పట్టుపట్టటంతో నాగేంద్రుడు దేవాలయ చువ్వలను చుట్టుకుని ఎద్యాన్నం నుండి రాత్రి 1 గంట వరకు అలాగే ఉండిపోయింది. అల్లరి చేసినా, భజనలు చేసినా ఏమీ తొణకలేదు. పక్కగ్రామాల నుండి పెక్కుమంది ఈ వింత చూచుటకు వచ్చేశారు. చివరికి భక్తుల సూచనపై పాలు దగ్గరపెట్టగా, త్రాగి నాగేంద్రుడు వెళ్లిపోయాడు.

స్వామి ఆలయ జమా ఖర్చులు చెప్పమని దేవాదాయశాఖవారు పట్టుబట్టిన రోజున ఈవిధంగా నాగేంద్రుడు ప్రత్యక్ష దైవంగా కనపడటం ఆప్రాంత వాసులందరిని ఆశ్చర్యచకితులను చేసింది.

పాక్ ప్రచారం ఖండన: కాయుబారులకు ఆదేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: భారతదేశాన్ని గురించి ఇతరదేశాలలో పాకిస్తాన్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించ [illegible] ప్రభుత్వం విదేశాలలో ఉన్న [illegible] రాయబారులకు ఆదేశాలు [illegible] ఈ ప్రచారాన్ని ఆరం [illegible] గతం చేయవలసిందిగా మన [illegible] అదేశాలు పంపినట్లు విశ్వస [illegible] ఎర్రకోట ద్వారా తెలుస్తున్నది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ [illegible] ఎచ్చే కొద్దివెలలో పశ్చిమా [illegible] ఆగ్నేయాసియలోనూ పర్యటిస్తారు. అయా దేశనాయకులకు భారత— [illegible] సంబంధాలను వివరిస్తారు. [illegible] భారీ పెట్టుబడి కారణం [illegible] చేసుకోవడమే కాకుండా [illegible] భుజం [illegible] రుగు దేశాల సరిహద్దులలో [illegible] కలాపాలను అరికట్టగా సాధ్య [illegible] కూడా అదేశాలు [illegible] కులకు స్పష్టపరుస్తారు.

పాకిస్తాన్ అణుబాంబును నిర్మించే ప్రయత్నంకూడా భారత దేశ విదేశానికి కారణమైనది. పాకిస్తాన్ అణు పేటుప పరీక్షకు ప్రత్యా [illegible] జాతీయాన్ని వినియోగించుకోవాలన్నింగా పోరినట్లు కూడా వార్తలు అందాయి. [హి. న.]

కలుషిత మద్యం తాగి 20 మంది మృతి

మీరట్, సెప్టెంబరు 22

నిన్న నగరంలో కలుషితమైన మద్యం తాగి అస్వస్థులైన వారిలో మరణించిన వారి సంఖ్య నేటి సాయంత్రానికి 20కి పెరిగింది.

14 మంది స్థానిక ఆస్పత్రులలోనే మరణించారు. వీరిలో ఇద్దరు స్త్రీలు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా వున్నట్టు ఆస్పత్రి అధికారులు చెప్పారు.

చీపురు మహాలక్ష్మి

హైదరాబాద్, సెప్టెంబరు 22: పశ్చిమ గోదావరిజిల్లాలోని, బోయిగూడెం గ్రామంలో శ్రీ రఘురామయ్య చీపురు పుల్లలను అయారు చేసే పరిశ్రమకు సరఫరా చేసే సంస్థను నెలకొల్పటంతో ప్రారంభించారు. ఈ సంస్థ నూరు నాలుగు ఎందల మందికి, పంటలు క్రమంగా పండని [illegible] యంలో కూలీలకు ఉపాధి కల్పిస్తున్నది. ఏడాదికి 40 లారీల చీపురుపుల్లలను మద్రాసుకు సరఫరాచేయడం జరుగుతోంది.

ఇన్సూరెన్స్ ఏజంటుగా పనిచేసే శ్రీ రఘురామయ్య అదనపుఆదాయానికై ఈ వ్యాపారాన్ని ప్రారంభించడం జరిగింది. స్టేట్ బాంకు మేనేజరు, శ్రీ రఘురామయ్య ని సాహసాన్ని మెచ్చి, తనకు తెల్సిన పరిస్థితి అర్థం చేసుకొని తొమ్మిది మంది రూపాయలను రుణంగా సహాయం చేశారు.

ఈ ధనసహాయంతో రోజుకు 350 రూపాయల నుండి వాలుగువందల రూపాయలు వ్యయం [illegible] రోజుకు 5 నుండి 6 బండ్ల కొబ్బరి మట్టలను, దుక్కినవారిగూడెం, అల్లిపల్లి, మేడినేట్టివారిగూడెం, తీగల, పందానర్సాపురం, యర్రగుంటల పల్లె గురువాయగూడెంలనుండి తీసుకుని వస్తారు. సుమారు పన్నెండు మంది ఈ విధమైన సబ్‌కంట్రాక్టర్లున్నారు, వీరు 100 పుల్లలకు 50 పైసలు వంతున ఇచ్చి పని చేయించుకొంటారని, ఈవిధంగా ఇక్కడికూలీలు రోజుకు 5 రూపాయలనుండి 7 రూపాయల ఏభై పైసల వరకు సంపాదించుకొంటున్నారని తెలిసింది.

ఏర్పాలు సరిగా కుదిరితే ఈ సంవత్సరం వ్యవసాయ కూలీలకు సరియైన ఉపాధి కలిగించేవి ఏనీలంబ్యంకాకపోవడంతో [illegible] మంది జీవనోపాధికి ఈ సంస్థ ఉపయోగకారి అయినదని తెలియింది.

ఈ సంస్థ బాంకు రుణాలను పొందుటకు పడ్డకష్టంపై క్రమంగా తెల్సించివేయడం విశేషం.

హిం. స.]

మా ఊరి సమస్య

ఈ క్రింది మూరూరి సమస్య పంపిన వారందరికీ ఒక నెలంతోటల పాటు ఆంధ్రపత్రిక పంపుతాము. కొకర్యాన్నిబట్టి విజయవాడ—హైదరాబాదు ఎడిషన్‌లలో ఏదోఒకటే పంపగలము. ఈ సమస్య పోస్టు కార్డులపైనుగాత్రమే వ్రాసిపంపవలెను.

కామరాజుపేట

10,000 దాకా జనంగల మా మూరిలో గ్రంథాలయం, మరుగుదొడ్లూ లేవు.

ఎన్. రామరాజు, ఎన్. బాపిరాజు [డి. ఆర్. వో.] కుమారుడు, కామరాజుపేట, రాజమండ్రి తాలూకా, [తూ. గో.]

ఎమ్. పి. ఆర్. డామ్

ఎంతో ఖర్చుచేసి పెన్నానదిమీద ఒక ప్రాజెక్టు నిర్మించారు మూరిలో కానీ అరయిన రోడ్ పదుపాయంలేక ప్రయాణికులు నానా తంటాలు పడుతూఉంటారు.

జి. అంతోని, జి. లూర్థప్ప కుమారుడు, ఎమ్. పి. ఆర్. డామ్. [అనంతపురం].

రాజభవన్ కాలనీ

సుమారు 1,000 మంది ఉంటారు వీరికాలనీలో.. వారికి గ్రంథాలయం పదుపాయం లేదు.

ఎ. దాసుబాబు, ఎ. వెంకట కుమారుడు, రాజభవన్, హైదరాబాదు.

మనసినిమాలు

కులగోత్రాలు అక్కరలేదా? (రు10ల బహుమతిపొందిన రచన)

మన సినిమాలలో తెలుపువారి ఆచారం ప్రకారము కులాన్ని గోత్రాన్ని వివారించకయే హీరో, హీరోయిన్ల పెళ్లిళ్లు జరుగుతాయి. కులాన్ని ప్రాతిపదికగా తీసుకోవడం అసహజం కదా!

మేరువ పెచ్చిరెడ్డి, ఎన్. వి. కె. పి. కళాశాల, మార్కాపురం.

హైదరాబాదు టి.వి.

23-9-80 మంగళవారం

ఫిలింస్ డివిజన్ డాక్యుమెంటరీ, ఆరోగ్యమే మహాభాగ్యం, జానపద వినోదిని, వార్తాదర్శిని, హిందీ కార్యక్రమం.

లేఖలు

ఒక చరిత్రాత్మక సంఘటన

ఆర్యా, శ్రీ దేవరస్, షాహి ఇమామ్‌ల మధ్య సయోధ్య ఎంతైనా అవ్వనింపదగ్గది. ఇది సాధ్యమే అయితే ఆధునిక భారత చరిత్రలో ఒక సువర్ణ ఘట్టం కాగలదు. మనదేశమున రెండు ప్రధాన మతములు, హిందూ మహమ్మదీయ మతములు. నిజమైన మతవిశ్వాసం మత సామరస్యాన్ని, మత సహనాన్నీ కోరుతుంది. మత విద్వేషాలను రెచ్చగొట్టేవారు నిజంగా మత భావాలు ఉన్నవారు కారు. అలాంటి పవిత్రమైన మత భావనపై సంకుచిత ముద్ర వేసి, రాజకీయాలు తాత్కాలికంగా పబ్బం గడుపుకోడానికి రొచ్చులోకి లాగుతుంటాయి. అందుకే ఎక్కడ ఏ అల్లరి జరిగినా మత పరమైన స్వరూపం కల్పిస్తుంటాయి. ఇందుకు ప్రధాన కారణం మత నాయకుల మధ్య సాన్నిహిత్యం లోపించడమే తప్ప, మతోన్మాద వైఖరులు కావు. నేటి రాజకీయ నాయకులు ఆడుతున్న ఎంచలా నాటకంలో ఒక ప్రధాన ఘట్టానికి భారత వాక్యం చెప్పడం, దేవరస్, ఇమామ్‌ల కలయిక! అది ఫలించినప్పుడు పాపం తమ అసమర్థతకు ప్రతి బింబాలుగా దేశంలో జరిగే అల్లర్లకు రాజకీయ నాయకులు వేరే కారణం ఏదో వెదుక్కోవాల్సి ఉంటుంది.

కె. భాస్కరం, [పక్కిలంక, తాళ్ళపూడి పోస్టు, [ప. గో.].

మతం మతు

ఆర్యా. ఈ సంవత్సరము జరుగనున్న కృష్ణా పుష్కరాల సందర్భంగా ప్రభుత్వము ప్రతిపంచాయతీ నుండి 100 రూపాయల నుండి 200 రూపాయల వరకు వసూలు చేయుచున్నారని తెలిసి మతాతీత లౌకిక రాజ్యంగా చెప్పబడుతున్న భారత దేశ పౌరుడిగా, ఒక నాస్తికుడిగా ప్రభుత్వ వైఖరిని విమర్శించవలసి వచ్చినది. ఎందుకంటే కృష్ణా పుష్కరాలు అనునవి మత పరమైన ఉత్సవ కార్యక్రమం. కారణం, కృష్ణానది పవిత్రమైనదని భావించి, దానిని ఒక దేవతగా ఆరాధించేది మత పరంగా నమ్మక మున్న మనుషులు మాత్రమే కనుక. నాస్తికుల దృష్టిలో అది ఒక సాధారణ నీటి ప్రవాహం. అనేక నదులలాగానే అదీ ఒకటి. అందువల్ల మత పరమయిన పుష్కరాల కోసరం అనేక మతాల వాళ్ళు అంతే కాకుండా, నాస్తికులకు కూడా పంచిన పంచాయతీల నుండి డబ్బు తీసి ఖర్చు పెట్టుట రాజ్యాంగ విరుద్ధము. ప్రజల్లో మూఢ నమ్మకాలను తొలగించవలసిన వారే వారికి గంగాయి మట్టులాంటి మతం మత్తుకు ఎక్కించడం దేశం అనుభవిస్తున్న దరిద్రం అని చెప్పేంటున్నాను. ఆ మత్తును ఎక్కించటం కోసరం ప్రజల డబ్బు ఖర్చు పెట్టడం మరీ దారుణం

కోపూరు శరత్‌బాబు, కేర్ అరుణా టీచర్ పాలెం, నిమకొండ, [గుంటూరు.]

అభినందనీయులు

ఆర్యా, ఇటీవల వస్తున్న ఒకే రకం సినిమాల మధ్య స్వాతంత్ర్య దినోత్సవం నాడువిడుదలయిన 'యువతరం కదిలింది' చిత్రం ఎంతయినా ఉత్తమ చిత్రంగా విమర్శకులదగినది. నిర్మాత మాదాల రంగారావు, దర్శకుడు ధవళసత్యం అభినందనీయులు. ఇది వృత్తం పాతదయినా యువ దర్శకుడు మలచిన తీరు ప్రశంసనీయం. ప్రతి సన్నివేశాన్ని ఎంతో నేర్పుగా తీర్చి దిద్ది ప్రేక్షకుల మనసుల్లో వో చైతన్యాన్ని కల్గించింది. వినోదం, విప్లవవాదం మేళవించిన తీరు పేర్కొనదగినది. కేవలం డబ్బు కోసం విదేశాలకు వెళ్లడం, భారీ తారాగణంతో భారీ సెట్టింగులతో భీతి మించిన సెక్సును గుప్పించి భారీ ఎత్తున చిత్రాలను తీసి, విడుదల చేసి భారీగా డబ్బు తిన్న నిర్మాతలు ఇకనైనా కళ్లు తెరవాలి. యువ నిర్మాత, మాదాల రంగారావు యువదర్శకుడు ధవళసత్యం ఎలాగో వంటి చిత్రాలను తీయాలని పేర్కొంచాలనిపెద్దలు ఆశీర్వదించాలి, పిన్నలు అభినందించాలని నా ప్రార్థన.

వై. చంద్రశేఖరరెడ్డి, 716, గాంధీ నగర్, తిరుపతి—1.

రైతుల మనవి

ఆర్యా, నందిగామ తాలూకా, అవాసాగరం గ్రామముయొక్క రైతులు విన్నము. ఈ సంవత్సరము సాగర్ కాలువ నీరు వాట్లు వేసిన ఒక వది రోజుల వరకు నీరు యిచ్చివారు. తరువాత నీరు క్రిందికి రాకుండా ఆపు చేసివారు. ఈ కాలువ క్రింద సాగు భూమి 300 ఎకరాలున్నది. ఈ రోజుకి నీరు లేక 20 రోజులు అవుచున్నది. పై అధికారులను కలుసుకుంటే ఎప్పుడు వెళ్లినా వస్తాయి నీరు మీకు వెళ్లండి అంటున్నారు ఒక్కొక్క ఎకరానికి 500 రూ. ఖర్చు పెట్టి నాట్లు వేసిన తరువాత రైతులను యింత యిబ్బంది పెట్టుచున్నారు. పై అధికారులతో స్వయంగా మాట్లాడితే ఈ సమస్య పరిష్కారము కావటం లేదు. మరి ఈ సమస్య పరిష్కారం అధికారులు ఎవరో అర్థం కావటం లేదు.

గుడికి కొండయ్య, అవాసాగరం రైతు సంఘం, [కృష్ణా.]

దినఫలం

23-9-80 మంగళవారం

శక సం. 1902 ఆశ్వయుజం—1

మేషం : ఆదాయమున్నది. దినఫలం ఉత్సాహం. [illegible] తగ్గ క్రమించవలసిన తీరు, కాల మంతకి క్రీడావనిలో విశేషాకాశాలుండగలవు.

వృషభం : సంపదన ఒక ఎత్తు, భద్రపరచుకోవటం, మరొక ఎత్తు. వస్తువులు పోవటం, మనశ్శాంతి కొంచం లోపించటం చికాకులలో దినం గడిచి పోతుంది.

మిథునం : మీరు చేసే వ్యాపారం లాభదాయకం, ఎలాంటి ఒడిదుడుకులు లేవని చెప్పవచ్చు. దూర బంధువుల రాక మిమ్మల్ని ప్రయాణానికి ప్రోత్సహిస్తుంది.

కర్కాటకం : మీరు వ్యాపార రంగంలో చాలా కాలంగా శ్రమించే వారైతే, లాభార్జన గలదు. అధికారుల మూలమున కూడా మీకు అనుకూలం చెప్పవచ్చు. కొత్త విషయాలు తెలిసికోగలరు.

సింహం : నూతన విషయాలలో జోక్యం కలుగజేసుకొంటారు. ఇతరుల పనులను గూర్చి ఎంత శ్రమించినా మీకు పేరు రాదు ఫలితం లేదు. ఇందుకుతోడు ఆరోగ్యం లోపం.

కన్య : ఉద్యోగంలో శ్రమ, వ్యవహారం పరిష్కారం కాకపోటం, పంతాన విషయంలో కుటుంబ సభ్యులతో ఘర్షణ చెప్పదగిన దినం. ఆరోగ్యం కూడా బాగుండదు.

తుల : ఆరోగ్యం బాగా తేడుంటుంది. ఏ కార్యక్రమంలో కూడా మీరు బాగా జోక్యం పుచ్చుకునే అవకాశం లేకపోతుంది. ముఖ్యంగా పరిష్కరింపదలచిన వ్యవహారం వాయిదా పడుతుంది.

వృశ్చికం : నూతన లాభదాయక [illegible] వ్యాపారంలో అధికాదాయం ఆశింపవచ్చు నూతన విషయాలు అనేకం తెలిసికోగలరు. రాజకీయ వాదులకు అనుకూల దినమే.

ధనుస్సు : మీ వ్యవహారాలు చక్కబెట్టుకుంటూ, పరులకు సాయం చేస్తారు. సంఘంలో పెద్ద పేరుతగిలే అవకాశమున్నది.

మకరం : బాగా కృషి చేయవలసినదినం. కళా రంగ జాతి అతిశయింపగల దినం. ఇంటి శుభకార్య విషయంగా చర్చలు, చాల మందితో వృత్తిలో పెంపుగల దినం.

కుంభం : వ్యాపారస్థులకు అనుకూల దినం. వృత్తిలో అభివృద్ధి గల దినం. సంఘంలో మీకు ప్రముఖ స్థానం గలదు. రాజకీయ వాదులకు అనుకూల దినం.

మీనం : విద్య వైజ్ఞానికి రంగాలలో మీకు విజయవంతమైన దినం.

పంతట కలహాలకు కుట్ర: కేంద్రమంత్రి ఆరోపణ

అహమ్మదాబాద్, సెప్టెంబరు 21: హరిజనులు, ముస్లింల మధ్య తగాదాలు కొట్టాలనుకు రెచ్చగొట్టేందుకు దేశవ్యాప్తంగా కుట్ర గజరుగుతోందని దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ యోగేంద్ర మక్వానా ఆరోపించారు.

ఈ రెండు వర్గాల వారినీ రాజకీయాల నుంచి దూరంగా ఉంచేందుకు, కాంగ్రెస్ [ఐ] కిదూరం చేసేందుకు కొన్ని మతశక్తులు, రాజకీయ శక్తులు ఈ కుట్ర పన్నుతున్నాయని ఆయన అన్నారు.

అఖిల భారత షెడ్యూలు కులాల కొన్ఫెడ్రేషను గుజరాత్ విభాగాన్ని ప్రారంభించి ప్రసంగిస్తూ ఆయన ఈ మాట అన్నారు.

ఈ శక్తుల పట్ల హెచ్చరికతో ఉండమని ఆయన హరిజనులను కోరారు. మన మనసులను వారు విషపూరితం చేయకుండా జాగ్రత్త పడాలని ఆయన హెచ్చరించారు.

దేశంలో ఇటీవల జరిగిన సంఘటనలను ప్రస్తావించి, స్వాతంత్ర్యానంతరం 33 సంవత్సరాల దేశచరిత్రలో హరిజనులు, ముస్లింలమధ్య ఉద్రిక్తతలు ఘర్షణలు కనీ వినీ ఎరగం అని ఆయన అన్నారు.

ఏ ఏ పట్టణాలు, నగరాలలో మత కల్లోలాలు రెచ్చగొట్టేందుకు ఏ ఏ శక్తులు పనిచేస్తోంది ప్రభుత్వానికి తెలుసునని శ్రీ మక్వానా అన్నారు. పంజాబ్, హర్యానాలలో రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ ప్రభుత్వ కార్యాలయాల ముందు ఈ శక్తులే నిరాదాలు చేస్తున్నాయని చెప్పారు.



శ్రీకాకుళం, ఉర్లాం స్టేషన్ల మధ్య వంశధార వరదల మూలంగా చిక్కుకొన్న ముదాను హావురా ఎక్స్‌ప్రెస్సు ఇంజిన్ లో ప్రయాణం చేస్తున్న 500 మందిని సురక్షిత ప్రాంతానికి చేర్చారు. ఈ చిత్రాన్ని హెలికాప్టరునుండి వైస్ అడ్మిరల్ ఎం. కె. రాయ్ తీశారు.



శ్రీకాకుళం జిల్లాలో వంశధారనది వరదలలో పూర్తిగా మునిగిపోయిన పంటపొలాలు.

'అధ్యాపకుడు బాలికపట్ల అసభ్యంగా ప్రవర్తించలేదు'

ముస్తాబాద్‌పురా ప్రభుత్వ హైస్కూలు అధ్యాపకుడొకరు ఒక విద్యార్థినిపట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం హైదరాబాదు శాఖ అధ్యక్షుడు శ్రీ ఎం. జంగయ్య, కార్యదర్శి శ్రీ బి. వెంకటస్వామి ఖండించారు.

ఈ విషయం తెలియగానే రాష్ట్రసంఘం అధ్యక్షులు శ్రీ బసవరాజు, తామిరుపురమూ, ముస్తాబాద్‌పురా విభాగం కార్యదర్శి శ్రీ వెంకటరెడ్డి అక్కడికి వెళ్ళి పాటశాల అధ్యాపకులతోను, ఉపాధ్యాయులతోనూ, ప్రధానోపాధ్యాయునితోనూ మాట్లాడామని, వీరు తెలిపారు.

ఆ పాటశాల గుమస్తా ఒకరు సిబ్బందిలోనందు వల్ల పాటాలు చెపుతున్నారని, నలుగురు విద్యార్థులు పాటశాల సర్టిఫికెట్లలో మార్పులు చేయమని అడగ్గా ఆ గుమస్తా, ఇతర అధ్యాపకులు నిరాకరించడంతో బాలికని అల్లరి పెట్టినట్లు అసత్యారోపణ చేశారని వీరు పేర్కొన్నారు. సరైన విచారణ జరుపకుండా ఆ గుమస్తాను, మరో ఇద్దరు అధ్యాపకులను బదిలీ చేయడం పట్ల నిరసనను శ్రీయుతులు ఆనంతకృష్ణారావు, పి. సాయన్న, డి. లక్ష్మయ్య, ఎన్. సంజీవరావు, ఎం. రామమోహనరావులకు సమర్పించారు. ప్రజారోగ్య మునిసిపల్ ఇంజనీర్ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ భాస్కరరావు వందన సమర్పణతో సభ ముగిసింది.

శాఖను అభివృద్ధి చేయడానికి, ఉద్యోగ పరిస్థితులను మెరుగుపరచడానికి ఏకీకృతమైన సర్వీస్ అసోసియేషన్ అవసరమని ఆయన అన్నారు. కొత్తగా ప్రమోట్ అయిన ఎస్. ఐ.లను అభినందిస్తూ, ప్రాజక్టులను త్వరితంగా పూర్తి చేయడం అవసరమని, అలా జరిగినప్పుడు ప్రాజక్టు వ్యయం పెరగకుండా అవగలుగుతాయని, అంతేగాక ప్రజలకు సత్వరం ప్రాజక్టు ప్రయోజనాన్ని అందించిన వారమవుతామని ఆయన అన్నారు.

అంతకుముందు ప్రజారోగ్య, మునిసిపల్ ఇంజనీర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. సింహాచలం రెండు సంఘాల తరపున సన్మాన పత్రాలను చదివారు. ప్రజారోగ్య ఇంజనీరింగ్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. నరసింహారావు పంచరత్నావళిని చీఫ్‌ఇంజనీర్ శ్రీ కృష్ణారావు నారం, కొత్తగా ప్రమోటయిన ఎస్. ఐలు ఎన్. టి. సింహాచలం తరపున సన్మాన పత్రాలను చదివారు. ప్రజారోగ్య ఇంజనీరింగ్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. నరసింహారావు పంచరత్నావళిని చీఫ్‌ఇంజనీర్ శ్రీ కృష్ణారావు, కొత్తగా ప్రమోటయిన ఎస్. ఐలు

రాజధానివార్తలు

వ్యక్తం చేశారు. ఆడపిల్లలను అల్లరి చేసే వారెవరికీ తమ సంఘం రక్షణ కల్పించదని, అయితే అసమర్థపు యాజమాన్యాలు ఎవరో ఒకర్ని బలి చేద్దామని చూస్తే మాత్రం సహించేది లేదని హెచ్చరించారు.

రిక్షావారికి టి.బి. పరీక్ష

ఆంధ్రప్రదేశ్ టి. బి. సంఘం అధ్యక్షులో అక్టోబరు 2వ తేదీన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ నీలకంఠశర్మ టి. బి. సీల్ విక్రయ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. బర్కత్‌పురాలోని ఈ సంఘం భవనంలో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుంది.

అదే రోజున జంటనగరాలలోని రిక్షా కార్మికులకు ఆరోగ్య పరీక్ష చేసే కార్యక్రమాన్ని సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ బి. ఎన్. రామన్ సంఘం భవనంలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమం [illegible] పథకాలు [illegible]. [illegible] పథకాలకు ఎక్స్‌రేలు తీస్తారు. టి. బి. నివుణులు రోగులను పరీక్షిస్తారు. రోగం వున్నవారికి తగు చికిత్సా సదుపాయాలు కల్పిస్తారు.

ఈ సదుపాయాన్ని వినియోగించుకోవలసిందిగా రిక్షా కార్మికులకు ఈ సంఘం కార్యదర్శి శ్రీ డి. ఉమాపతి రావు ఒక ప్రకటనలో విజ్ఞప్తిచేశారు. పంజాల ఎక్స్‌రేవాను మొదట 10 రోజులు గోల్కొండ ప్రాంతంలో వుంటుందని తరవాత టి. బి. ఆసుపత్రులు అందుబాటులో లేని ఇతర క్రాంతాలకు మార్చడం జరుగుతుందని ఆయన తెలిపారు. బర్కత్‌పురా, సికింద్రాబాదు, దబీర్‌పురా, ఇంరంబాగుమాలలోని టి. బి. క్లినిక్‌లలో వైద్య పరీక్షకు కావలసిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఎవరాలు తెలుసుకోడానికి రిక్షా కార్మిక సంఘాల నాయకులు ఆంధ్రప్రదేశ్ టి. బి. సంఘం, 3-4-760, బర్కత్‌పురా, హైదరాబాదు— 500027 చిరునామాలో సంఘం గౌరవ ప్రధాన కార్యదర్శిని సంప్రదించవచ్చు.

అంబేద్కర్ కళాశాల విద్యార్థుల కృషి

చిక్కడపల్లి అంబేద్కర్ డిగ్రీ కళాశాల ఎన్. ఎస్. ఎస్. వలంటీర్లు పాడుపు పక్షోత్సవం సందర్భంగా 400 అక్కౌంట్లను తెరిపించారు.

కళాశాల విద్యార్థులు నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఆరు పథకాలను విద్యా కేంద్రాలను ప్రారంభించారు. కళాశాలలో తరగతి గదుల నిర్మాణంలో 100 మంది విద్యార్థులు శ్రమదానం చేశారు. 60 మొక్కలను నాటారు. వనమహోత్సవాన్ని కార్మిక మంత్రి శ్రీ జి. వెంకటస్వామి ప్రారంభించారు.

జంటనగరాలకు మరో డ్రైనేజి సర్కిల్

జంటనగరాలలో మురుగునీటి పారుదల పథకాన్ని విస్తరించడానికిగాను మరో ప్రత్యేక డ్రైనేజి సర్కిల్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసినట్లు ప్రజారోగ్యశాఖ చీఫ్‌ఇంజనీర్ శ్రీ కృష్ణారావు నారం చెప్పారు.

కొత్త సూపరింటెండింగ్ ఇంజనీర్లు ఇదు గురిని సన్మానించడానికి ప్రజారోగ్య ఇంజనీరింగ్ సంఘం, ప్రజారోగ్య, మునిసిపల్ ఇంజనీర్ల సంఘం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్‌లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఆయన పై విషయం చెప్పారు.

తమ శాఖలో పనిచేసే ఉద్యోగులకు పదోన్నతి కల్పించడానికి ఒక తీర్మానంలో ప్రతిపాదించారు.

తొలుత శ్రీ కె. కె. రెడ్డి స్వాగతం చెప్పారు. శ్రీ పి. పోచిరెడ్డి వందన సమర్పణ చేశారు.

వరదలు : యువజన కాంగ్రెస్ నాయకుని దిగ్భ్రాంతి

శ్రీకాకుళం జిల్లాలోనూ, ఒరిస్సాలోనూ సంభవించిన వరదల పట్ల ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ [ఆర్] అధ్యక్షుడు, శ్రీ బుజ్జి ప్రకాశ్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వరద బాధితులకు సహాయపడవలసిందిగా ప్రభుత్వానికి ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. తాము వరద దెబ్బతిన ప్రాంతాలలో పర్యటించనున్నట్లు తెలియచేశారు. రాజకీయాలను మరచి పని చేయవలసిందిగా ప్రజలకు, ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

పి. హెచ్. ఇ. ఎల్. స్వీట్‌గర్ యూనిట్ సిబ్బంది సంఘం

పి. హెచ్. ఇ. ఎల్. స్వీట్‌గర్ యూనిట్ సిబ్బంది సంఘం అధ్యక్షుడుగా హెచ్. ఎం. ఎస్.కు చెందిన శ్రీ ఎం. వామాదరెడ్డి ఎన్నికైనారు. ఆయన ఇందిరాకాంగ్రెస్ పార్టీకు చెందిన శ్రీ యశ్‌పాల్ కపూర్‌ను వోడించారు. ఈ ఎన్నికలో ఐ. ఎన్. టి. యు. సి. పి. ఎం. ఎస్. అభ్యర్థులు పరాజయం పొందారు. గెలిచిన కార్యనిర్వాహకులలో ఎక్కువమంది ఏ. ఐ. టి. యు. సి., సి. ఐ. టి. యు లకు చెందినవారు మేనేజింగ్ కమిటీలో అంతా శ్రీ వామాదరెడ్డి అభ్యర్థులే గెలిచారు.

ఈ క్రింది వారు ఎన్నికైనారు.

కార్యనిర్వాహక అధ్యక్షుడు : శ్రీ ఎం. శ్రీనివాసులు. ఉపాధ్యక్షులు: టి. డి. క్రిస్టింగ్టన్. ఏ. రాజయ్య. ప్రధానకార్యదర్శి : పి. జాన్ విలాంగ్టన్, సంయుక్త కార్యదర్శులు సిహెచ్. రాములు, పి. చిన్నయ్య, నిర్వాహక కార్యదర్శులు: పి. వెంకటరత్నం, ఏ. అప్పారావు కోశాధికారి. డి. నారాయణరెడ్డి. మేనేజింగ్ కమిటీ సభ్యులు —శ్రీయుతులు అబ్దుల్ హఫీజ్, గోవర్ధన్, వి. టి. నంగబాల్కార్, ఎం. మొగలప్ప, జి. పెంటయ్య, కె. వి. రామారావు, జి. ఇయ్య, కె. సుదర్శన్, కె. యాదగిరి, ఎం. ఎల్లయ్య.

నిరుద్యోగ సంక్షేమ సంఘం

ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ యువకుల సంక్షేమ సంఘం సమావేశం ఆదివారం శ్రీ ఏ. అశోక్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నానాటికి నిరుద్యోగ సమస్య పెరిగిపోతోందని, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితం ఏమీ కనిపించడం లేదని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్వయం ఉపాధి కల్పన పథకాల ద్వారా నిరుద్యోగ సమస్యను పరిష్కరించుకోడానికి సిద్ధం కమ్మని ఈ సమావేశం యువజనులకు సూచించింది.

స్వయంగా ఈ సంఘం తరపున కొన్ని స్వయం ఉపాధి పథకాలను ఆరంభించాలని ఒక తీర్మానంలో ప్రతిపాదించారు.

తొలుత శ్రీ కె. కె. రెడ్డి స్వాగతం చెప్పారు. శ్రీ పి. పోచిరెడ్డి వందన సమర్పణ చేశారు.

ఏజెంట్లు కావలెను

రబ్బరు స్టాంపు ఆర్డర్‌లు ప్రచారానికై ఏజెంట్లు కావలెను. కమిషన్ 40 శాతం.

N. S. SUBRAMANIAN
38, South Usman Road Madras 17

ప్రకటన

O. S. 40/80 వీరాల సబ్‌కోరు ఫైలు

మా క్లయింటు వీరాల కాపుంపుడు గొల్లపూడి వెంకట నాగరాజు పై నరసమ్మనందున తండ్రి శ్రీ గొల్లపూడి రామమోహనరావు గార్డియనుగా వీరాల సబ్‌కోర్టులో పై నంబరులో పద్మశ్రీ క్లాత్‌స్టోర్సు మేనేజింగు పార్టనర్ శ్రీ బియ్యపు శ్రీనివాసులు వీద ఇతర భాగస్తులమీద సెటిల్‌మెంటు అన్ ఎకౌంటింగ్‌ను 17.6.1980న దావాదాఖలుచేసియున్నారు. సదరు పరమాలో మా క్లయింటు లాభంలో 25 పైసలు వాటా కలిగియున్నాడు. సదరు బియ్యపు శ్రీనివాసులు మిగతా భాగస్తులతో లాలాచీపడి, పై పరమ్మనకు రావలసిన బాకీలు వసూలు చేసికొంటూ, లెక్కలుచూపక అపహరించుచూ, లాలాచీగా కొన్నిదావాలు వేయించి మా క్లయింటును మోసపరచుచున్నాడు. కనుక సదరు బియ్యపు శ్రీనివాసులు, తుండూరి శ్రీ శ్రీమన్నారాయణ గ్రామం వెంకటప్రసాదరావు నౌరత్న ఎస్టేటు ఈ పరమ్మనకు సంబంధించిన తగాదాదేనిలో ఏర్పరుచుకోవడం అని మా క్లయింటును పీ విధంగానూ మోసగించకుండా సదరు పరమ విషయమునకు సంబంధించిన [illegible]

పాతిని వెంకట్రాజు, అడ్వకేటు.

బహిరంగ వేలం

కాంపల్లిలిగడిచినప్పటికిదిదీంతిపడ్డాలు

[1] పెద్దపు కర్వర్, సిల్‌బ్రోకర్, మెయిన్ రోడ్డు పాతబజారు తారీఖు 10.11.78 నుండి 17.9.79 వరకు బాలపరిమితి గడిచి వస్తుటికి విడిపించని పదార్థాలు కుళ్ళిపోయి 35 [illegible] 8.10.80న [illegible] బహిరంగ వేలం జరుపబడును.

[2] [illegible] 3/585 [illegible] 25.5.79 నుండి 29.6.79 [illegible] 60 [illegible] 6.10.80న [illegible] 10 [illegible] 3/585 [illegible]

[3] [illegible] 11/348 [illegible] 10.10.80 [illegible] 10 [illegible] 11/348 [illegible] బహిరంగ వేలం జరుపబడును.

[4] [illegible] 2, [illegible] గడిచిన బకిచిరస్సుటికి విడిపించని పదార్థాలు 6-4-79 నుండి 6.9.79 వరకు మనమారు 50 [illegible] 15.10.80 [illegible] గం. 10 [illegible] 2 నలో జనరేటరులో బహిరంగంగా వేలం జరుపబడును.

గమనిక : పై వేలములకు సంబంధించిన అభిప్రాయాలు ఎప్పటి అభ్యర్థనలు ఉన్నట్లు తగు నిబంధనలు తోపిన వారి పద్దాలు వేలము నుండి నిలిపివేయబడును.

కె. వి. రామకృష్ణరావు,
గవర్నమెంటు [illegible] అడ్వకేటు,
11/348 పంజాగుట్ట, హైదరాబాదు.

సోయూజ్ 38, క్యూబా, రష్యా వ్యోమగాములతో ప్రయోగం

హవానా, సెప్టెంబరు 22: క్యూబా, సోవియట్ యూనియన్‌సంయుక్తంగా ఒక వ్యోమగామిని అంతరిక్షంలోకి సోయూజ్—38 వ్యోమనౌకలో పంపించాయి. ఇది లాటిన్ అమెరికాకు సంబంధించిన ప్రథమ ప్రయోగం. అపంపబడిన క్యూబన్ వల్లభాతికి చెందినవాడే. కర్నల్ మెండెజ్. విమానాలంపైలట్.

ఇద్దరూ కజకస్తాన్ లోని బైకొనూర్ వద్దగల అంతరిక్ష కేంద్రంనుంచి కక్ష్యలోకి పంపారు. ప్రస్తుతం అంతరిక్షంలో వున్న శాల్యూట—6 అంతరిక్షకేంద్రం శాస్త్రజ్ఞులను వారు కలుస్తారు. అంతరిక్ష సహకార కార్యక్రమంలో ఇది ఒక భాగమే. ఈకార్యక్రమంలో మరో 8 సోవియట్‌కూటమి దేశాలు పాల్గొంటున్నాయి.

క్యూబా వార్తాసంస్థ వివరణ

సోవియట్ సోయూజ—38 వ్యోమనౌకలో క్యూబన్, రష్యన్ వ్యోమగాములు పంపబడినట్లు హవానాలోని పెన్సిరాటినా వార్తాసంస్థ ప్రకటించింది. కర్నల్ మెండజ జీవిత విశేషాలను ఇది వెల్లడించింది. ఈయన కాస్ట్రోను అధికారానికి తీసుకు వచ్చిన విప్లవంలో పాల్గొన్నాడు. వివాహితుడు. ఇద్దరుపిల్లలున్నారు. ఈయనతోపాటు రష్యన్ వ్యోమగామి కర్నల్ యూరి రుమెనెంకో కూడా వ్యోమనౌకలో వున్నారు.

శాల్యూట్-6 తో సోయూజ్-38 అనుసంధానం

సోవియట్, క్యూబన్ వ్యోమగాములతో ప్రయోగించబడిన సోయూజ—38 వ్యోమనౌకకు శాల్యూట్ 6 అంతరిక్ష కేంద్రంతో అనుసంధానం జరిగింది. ఈ కేంద్రంలో ఇద్దరు సోవియట్ వ్యోమగాములు పనిచేస్తున్నారు.

[1] క్యూబా వార్తాసంస్థ ప్రెస్సాలాటినా ఈ విషయం వెల్లడించింది. క్యూబన్ వ్యోమగామి ఆర్నాల్డ్ తమాయోమెండెజ్, రష్యన్ వ్యోమగామి రామనెంకో శాల్యూట్6 లోకి అడుగు పెట్టగానే సోవియట్ కాస్మొనాట్లు వినియోనిడ్ పపోవ్, వాలెరి ర్యుమిన్ స్వాగతం చెప్పారు. లాట్టి, ఉప్పు అందించారు. ఇది రష్యన్ పద్ధతి అతిథ్యం. ఆ పిదప సోయూజ్ నుంచి శాల్యూట్‌కు సామగ్రి బదిలా ఉంపు ప్రారంభమయింది.

రాంచీ వద్ద సి. ఐ. యస్. యఫ్ నిరాయుధం

రాంచి, సెప్టెంబరు 22: హెవీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ వద్ద నియమితులైన కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం జవాన్‌ల నుంచి ఆఫీసర్ల నుంచి ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్టు అధికార వర్గాలు వెల్లడించారు.

ఇక్కడి పారిశ్రామిక భద్రతాదళం నాన్‌గెజిటెడ్ సిబ్బంది సంఘం వాయగులు 18 మందిని ఇటీవలే ఉద్యోగం నుంచి తొలగించారు.

సబ్ ఇన్‌స్పెక్టరు బదిలీకి విజ్ఞప్తి

శ్రీశైలం, సెప్టెంబరు 22: శ్రీశైలం ప్రాజక్టు విద్యార్థులు పరిషత్ శాఖను ప్రారంభించు కున్నందుకు వారిని వారంరోజులు అక్రమంగా బంధించి తాను ఇక్కడ వున్నంత వరకు ఇలాంటివి సాగనివ్వనని 2వ టవున్ సబ్ ఇన్‌స్పెక్టర్ శపథం చేస్తూ బెదిరించాడని భారతీయ [illegible] శ్రీ బంగారు [illegible] ప్రజలు [illegible] శ్రీశైలంలో సాంస్కృతిక సంస్థల కార్య క్రమాలకు సత్రములను ఇమ్మన్నందుకు దేవస్థానం వారిపైకూడా ఈ సబ్ ఇన్‌స్పెక్టర్ అసందర్భమైన విమర్శలు చేసినట్లు కూడా తెలిసిందని అంటూ వీరి గత రాజకీయ సంబంధాలు, తదితర చర్యల విషయంపై పూర్తిగా కూపీతీయకుండానే ప్రభుత్వం పోలీసు శాఖలో ఉద్యోగం ఇచ్చి వుండవచ్చని శ్రీదేవత్ర్ తేయుఅభిప్రాయపడ్డారు.

సాంస్కృతిక కార్యక్రమాలకూ, విద్యార్థి కార్య క్రమాలకు విరుద్ధంగా ఒక నిర్దిష్టమైన అభిప్రాయం కలిగి వున్న వీరిని విద్యార్థులకూ, కార్మికులకూ కీలకస్థానమూ, మీదు మిక్కిలి ప్రసిద్ధి గాంచిన పుణ్య క్షేత్రంలో బాధ్యతగల ఉద్యోగంలోఉంచడం ఏమాత్రం క్షేమకరంకాదని అంటూ పై అధికారులు వీరిచర్యలపై నిఘావేసివుంచడం అవసరమని భారతీయ జనతా పార్టీ నాయకులు కోరారు. [హి. స.]

రహదార్ల కంటె దొంకదార్లే నయం

నల్గొండ జిల్లా రామన్నపేట తాలూకా జిబులక్‌పల్లి గ్రామ యువజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గుర్రం మాధవరెడ్డివారు సమస్యలను ఈ విధంగా తెలియజేస్తున్నారు

కొయ్యలగూడెం జాతీయ రహదారి నెం—9 నుండి సంఘం గ్రామానికిపోయే రోడ్డును జిల్లాపరిషత్‌వారు 72—73 సం.లో నిర్మించారు. అప్పటినుండి ఈనాటి వరకు మరమ్మత్తు జరుగక 79—80 సం.లో శాసనసభ్యుల సహాయ సహకారములతో జిబులక్‌పల్లి— కోయల గూడెం మధ్యగల 7 కి. మీల దూరంలో 2 కి.మీల దూరం దుర్గమం పోసి రోడ్డుపైనున్న రాళ్లను తొలగించలేదు. ప్రతి నిత్యము నడిచే పాసెంజర్లు, సర్వీసులు, ప్రయాణికులు పైకి క్లిష్టులు ఎప్పుడు చెడిపోతాయోనని భయ పడుతూ ఉంటారు.

ఈరోడ్డు చూస్తుంటే 73 సం. పూర్వం ఉన్న దొంకదారి విజ్ఞప్తికి వస్తోంది మన ప్రభుత్వమువారి పల్లెపల్లెకు బస్సు పథకం క్రింద రామన్నపేట సమితి పరిధిలో అతిపెద్దదైన ఈ రోడ్డుపైన ఆర్. టి. సి. వారు బస్సులు నడిపే ఉద్దేశ్యము యుండి కూడా రోడ్డు బాగులేనందువలన బస్సులు నడుపుటలేదు.

జిబులక్‌పల్లి అంతమ్మ గూడెం, బీమన్ పలి కనుముక్కల దంతూరు, వంక మామిడి దోతిగూడెము గ్రామాల ప్రజల దైనందిన విజన్ కేంద్రమైనా భువనగిరికి పోవాలన్నా, తాలూకా కేంద్రమైన రామన్న పేటకు పోవాలన్నా ప్రజలు చాలా ఇబ్బందులకు గురియగుటయేకాక సాయంత్రం గమ్యస్థానం చేరే పరిస్థితి లేదు. బూదాన్‌పోచంపల్లి ద్వారా చౌటుప్పల్ నుండి భువనగిరికి పోయే రోడ్డును స్వాతంత్ర్యం వచ్చి 33 సం.లు గడిచినా రోడ్డునిర్మాణం పూర్తి కాలేదు.

కనుక ప్రభుత్వము మరియు ఆర్.టి.సి. అధికారులు శ్రద్ధ తీసుకొని బస్సు సౌకర్యము చేకూర్చి జీవన్‌పల్లి, పోలంపల్లి గ్రామాల మధ్య మూసీ నదిపై వంతెన నిర్మించాలనీ, గాంధీజీ కలలుకన్న గ్రామాభ్యుదయానికి తోడ్పడాలని ప్రభుత్వాన్ని కోరారు.

వెండి బంగారం నగల దోపిడి

నల్గొండ జిల్లా దేవరకొండ తాలూకాలోని పోతెపల్లి గ్రామంలో శ్రీ పల్లా నారాయణ రెడ్డి అనే వ్యక్తి దొంగలు పడి 60 తులాల బంగారం నూరు తులాలు వెండి ఆభరణాలు రూ. 4 వేల నగదు దోచుకుపోయినట్లు తెలిసింది. విజయపురి డి. ఎస్. పి. శ్రీ సమాధానరావు పర్యవేక్షణలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జనార్దన్‌సింగ్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జాన్‌రాజు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

టి ఎస్ జి ఒ కొత్త కార్యవర్గం

తెలంగాణా యస్. జి. వో. సంఘం నిర్యాలగూడ తాలూకాశాఖ నూతన కార్యకర్త ఎన్నికలు యుటీల జిల్లా సంఘ ఎగ్జిక్యూటివ్ సభ్యులు శ్రీ జగన్‌మోహన్ పర్యవేక్షణలో జరిగాయి. అధ్యక్షులు: శ్రీ డి. కృష్ణమూర్తి ఉపాధ్యక్షులు: శ్రీ కె. కనకయ్య శ్రీ ఏ. అంజయ్య కార్యదర్శి: శ్రీ కె. విఠల్ సహాయ కార్యదర్శి: శ్రీ కె. బలకిష్టారావు శ్రీ కె. యాదగిరి కోశాధికారి: శ్రీ టి. శ్యాం సుందర్ 9 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

క్రికెట్ పోటీలు

మిర్యాలగూడ శ్రీ తడికమళ్ల రామమంతి రావు స్మారక జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ఈనెల 30 అక్టోబర్ 1 2 తేదీలలో జరుగునని పోటీ నిర్వాహకులు శ్రీ చెమ్మారి హనుమంతరావు తెలిపారు. పోటీలో పాల్గొనువారు ఈనెల 23 లోగా ఎంట్రీలు రూ. 25 లను చెమ్మారి హనుమంతరావు సివిల్ స్టూడియో మిర్యాలగూడ చిరునామామీకు పంపాలని ఆయన తెలిపారు.

రాజన్నగూడెం ఆలయానికి ధర్మకర్తలు

నల్గొండజిల్లా మిరియాలగూడ తాలూకా రాజన్నగూడెం గ్రామం హరిజనవాడలోని శ్రీరామాలయానికి సర్వశ్రీ సి. హెచ్. శేషగిరి మూర్తి ఉపాధ్యక్షులు: శ్రీ కె. కనకయ్య శ్రీ ఏ. అంజయ్య కార్యదర్శి: శ్రీ కె. విఠల్ సహాయ కార్యదర్శి: శ్రీ కె. బలకిష్టారావు శ్రీ కె. యాదగిరి కోశాధికారి: శ్రీ టి. శ్యాం సుందర్ 9 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

క్రికెట్ పోటీలు

మిర్యాలగూడ శ్రీ తడికమళ్ల రామమంతి రావు స్మారక జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ఈనెల 30 అక్టోబర్ 1 2 తేదీలలో జరుగునని పోటీ నిర్వాహకులు శ్రీ చెమ్మారి హనుమంతరావు తెలిపారు. పోటీలో పాల్గొనువారు ఈనెల 23 లోగా ఎంట్రీలు రూ. 25 లను చెమ్మారి హనుమంతరావు సివిల్ స్టూడియో మిర్యాలగూడ చిరునామామీకు పంపాలని ఆయన తెలిపారు.

రాజన్నగూడెం ఆలయానికి ధర్మకర్తలు

నల్గొండజిల్లా మిరియాలగూడ తాలూకా రాజన్నగూడెం గ్రామం హరిజనవాడలోని శ్రీరామాలయానికి సర్వశ్రీ సి. హెచ్. శేషగిరి రావు జి. ముత్యాలు పి. వెంకయ్య పి. సుందయ్య జి. పెద్దయ్య పి. కాంతయ్య జంగిలి సుబ్బయ్యధర్మకర్తలుగా నియమితులయ్యారు.

మునుగోడు దేవాలయాలు

నల్గొండ తాలూకా మునుగోడు గ్రామంలోని శివాలయం, రామాలయాలకు సర్వశ్రీ కె. నరసింహారెడ్డి, ఎం. వీరేశం, చట్టపల్లి లక్ష్మయ్య, శ్రీమతి ఉప్పల సుశీలమ్మ, పందుల పాపయ్య, ఎం. కృష్ణమూర్తి, ఆర్. గురుమూర్తి ధర్మకర్తలుగా నియమితులయ్యారు.

ప్రొద్దుటూరు ఆలయానికి ధర్మకర్తల సంఘం

నల్గొండజిల్లా రామన్నపేట తాలూకా ప్రొద్దుటూరు గ్రామంలోని రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి సర్వశ్రీ మేమూరి లక్ష్మయ్య ఆర్. శ్యాంసుందర్‌రావు, పలువం అంజయ్య, పెద్దబోయిన సత్తెయ్య, ఏలి వెంకయ్య, బూడు మల్లయ్య, డబ్బు పోచయ్య ధర్మకర్తలుగా నియమింపబడ్డారు.

నాగార్జున కళాశాల పాతవిద్యార్థి సంఘం

నల్గొండ నాగార్జున ప్రభుత్వ కళాశాల పాత విద్యార్థుల సంఘం ఏర్పడింది. అధ్యక్షులు శ్రీ కె. విఠల్ వెంకట రామారావు, ఉపాధ్యక్షులు శ్రీ కె. కృష్ణారెడ్డి, శ్రీ ఎన్. కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ పి. రామమోహనరావు, సంయుక్త కార్యదర్శులు సర్వశ్రీ పి. అంజిరెడ్డి, శ్రీ కె. మోహన్‌రెడ్డి మరో 14 మంది ఎగ్జిక్యూటివ్ డైరక్టర్లు ఉన్నారు.

షెడ్యూలు కులాలకు దుస్తుల పంపిణీ

రోళ్ళ, భువనగిరి శాసనసభ్యులు శ్రీ కె. రాజు జి. ముత్యాలు పి. వెంకయ్య పి. సుందయ్య జి. పెద్దయ్య పి. కాంతయ్య జంగిలి సుబ్బయ్యధర్మకర్తలుగా నియమితులయ్యారు.

మునుగోడు దేవాలయాలు

నల్గొండ తాలూకా మునుగోడు గ్రామంలోని శివాలయం, రామాలయాలకు సర్వశ్రీ కె. నరసింహారెడ్డి, ఎం. వీరేశం, చట్టపల్లి లక్ష్మయ్య, శ్రీమతి ఉప్పల సుశీలమ్మ, పందుల పాపయ్య, ఎం. కృష్ణమూర్తి, ఆర్. గురుమూర్తి ధర్మకర్తలుగా నియమితులయ్యారు.

ప్రొద్దుటూరు ఆలయానికి ధర్మకర్తల సంఘం

నల్గొండజిల్లా రామన్నపేట తాలూకా ప్రొద్దుటూరు గ్రామంలోని రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి సర్వశ్రీ మేమూరి లక్ష్మయ్య ఆర్. శ్యాంసుందర్‌రావు, పలువం అంజయ్య, పెద్దబోయిన సత్తెయ్య, ఏలి వెంకయ్య, బూడు మల్లయ్య, డబ్బు పోచయ్య ధర్మకర్తలుగా నియమింపబడ్డారు.

నాగార్జున కళాశాల పాతవిద్యార్థి సంఘం

నల్గొండ నాగార్జున ప్రభుత్వ కళాశాల పాత విద్యార్థుల సంఘం ఏర్పడింది. అధ్యక్షులు శ్రీ కె. విఠల్ వెంకట రామారావు, ఉపాధ్యక్షులు శ్రీ కె. కృష్ణారెడ్డి, శ్రీ ఎన్. కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ పి. రామమోహనరావు, సంయుక్త కార్యదర్శులు సర్వశ్రీ పి. అంజిరెడ్డి, శ్రీ కె. మోహన్‌రెడ్డి మరో 14 మంది ఎగ్జిక్యూటివ్ డైరక్టర్లు ఉన్నారు.

షెడ్యూలు కులాలకు దుస్తుల పంపిణీ

రోళ్ళ, భువనగిరి శాసనసభ్యులు శ్రీ కె.

నల్గొండ జిల్లా

బలహీనవర్గాలకు ఋణాలు

అంత్యోదయ

...మా చైనా ...ర్శించే అవకాశం

టోకియో, సెప్టెంబరు 22 : టిబెట్ సమస్యను పరిష్కరించడానికి వచ్చే సంవత్సరం తాము చైనా సందర్శించవచ్చు నని దలైలామా చెప్పారు

44 ఏళ్ళ వయసుగల దలైలామా 1959నుంచి స్వచ్ఛందంగా టిబెట్‌నుంచి వచ్చేసి ప్రవాసంలో వుంటున్నారు.

జపాన్ ఆర్థిక విషయాల పత్రికా నిహాన్‌కీ జై షింబన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయం వెల్లడించారు.

టిబెట్‌కు తిరిగి వెళ్లే అవకాశం వున్నదా అని ఆపత్రిక విలేఖరి ప్రశ్నించగా, నేను టిబెట్ తిరిగి వెళ్ళడం సంగతి అలావుంచండి టిబెట్ సమస్య పరిష్కారం గురించి చైనా అధికారులతో చర్చించేందుకు ఆదేశం వెళ్లే అవకాశం మాత్రం వుంది. ఇది వచ్చేసంవత్సరం జరుగవచ్చు అని ఆయన అన్నారు.

రాజకీయ నాయకుడిగా గాక మతనాయకుడిగా ఆయనను టిబెట్ తిరిగి రానీయడానికి చైనా సిద్ధంగా వున్నదన్న వార్తల గురించి ప్రశ్నించగా 'టిబెట్ సమస్య పరిష్కారానికి నా హామీతోగాని, నేను స్వదేశం తిరిగివెళ్లడం అనేదానితోకానీ సంబంధంలేదు. 60 లక్షల మంది టిబెటన్లు హక్కులకు, వారి సంక్షేమానికి రక్షణ అన్నదే అసలు ప్రశ్న. వారంతా సంతోషంగా వుంటే నాహామీతోటిలిరుదు పర్యాలు ఎలా వున్నా ఫరవాలేదు'' అన్నారు

చైనా టిబెట్ విషయంలోనేగాక మరి పరంగా అల్పసంఖ్యాకులైన ఇతరుల విషయంలో కూడా చైనావిధానం మారినదని ఆయన అంగీకరించారు.

అమ్మాయిలను అమ్మే ... పట్టి ...

లిస్బన్, సెప్టెంబర్ 2... రహస్యంగా పిల్లలని అమెరికాకు ... వున్న ఒక ముఠాను పోర్చుగీసు పోలీసులు ... వున్నారు. ఈ ముఠాకు మోర్‌రా పేరుకలి... ... అమెరికా దేశస్థుడు నాయకుడ... ...తను తాను లిస్బన్‌లో ఉన్న అమెరికా ... వారి కార్యాలయ అధికారినని చెప్పుకు... ...ండేవాడని తెలిసింది.

ఇతను మొత్తం దేశమంతా తన ఏజం... పెట్టి తమకు పిల్లలను సరఫరాచేసిన... ...దుగేల్ స్కాడోస్ లు ఇస్తుండేవాడు.

అయితే ఈ ఏజన్సీని పోలీసులు పట్టుకు... అరెస్ట్ చేసినట్లు ఒక స్థానిక పత్రిక రాస్తున్నది. మోర్‌రా ఎనిమిది సంవత్సరాల వయస్సు కలిగిన బాలలను కొన్ని డజన్ల మందిని అమెరికాకు పంపించాడు. [హి. స.]



శ్విమ జర్మనీలోని బోష్ కంపెనీవారు క్రొత్త స్టిమ్యులేటర్‌ను తయారుచేశారు. ప్రస్తుతం మూడు రకాల స్టిమ్యులేటర్లు వున్నాయి ...టిని విడివిడిగా వుపయోగించవచ్చు. అయితే బోష్ కంపెనీ వారు యీ మూడింటిని కలిపి ఒకటిగా అమర్చి క్రొత్త పరికరాన్ని తయారుచేశారు. చికిత్సాకాలాన్ని తెలిపేందుకు ప్రత్యేకంగా 'డిజిటాల్‌బోర్డు'ను అమర్చారు. శరీరభాగాలలో రక్తప్రసరణ సులభంగా జరగటానికి యీ స్టిమ్యులేటర్ తోడ్పడగలదు.

ఎలక్ట్రానిక్ విప్లవం: భారత్ ఆసక్తి

బాన్, సెప్టెంబరు 22 : జాతీయ టెలికమ్యూనికేషన్ వ్యవస్థ ఆధునీకరణకు 'ఎలక్ట్రానిక్ విప్లవం'లో పాల్గొనాలని భారత్ ఆసక్తి చూపిస్తున్నట్లు కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ పి. ఎం. స్టీఫెన్ నొక్కి వక్కాణించారు.

నాలుగవ పశ్చిమ ఐరోపా దేశాలలో మంత్రి 12 రోజుల పర్యటన సాగిస్తున్నారు. ఈ దేశాలు పశ్చిమ జర్మనీ, బెల్జియం, నార్వే, స్వీడన్. ఆయన ఇక్కడ కొద్దిసేపు ఆగి నప్పుడుపశ్చిమ జర్మనీ తపాలా టెలికమ్యూనికేషన్ల మంత్రి కర్ట్ షిడిల్‌తో చర్చలు జరిపారు.

ఈ చర్చలలో శ్రీ స్టీఫెన్ అంతర్జాతీయ టెలి కమ్యూనికేషన్ రంగాలలో సాంకేతిక పరమైన అభివృద్ధి ప్రాముఖ్యతను గురించి నొక్కి చెప్పారు.

భారత్ తన తపాలా, తంతి, టెలిఫోను, టెలెక్స్ సౌకర్యాలను ఆధునికం చేసుకోవాలనుకుంటున్నదని చెప్పారు.

ఉభయ దేశాల నడ్యి రాజకీయ వ్యవస్థకు సంబంధించి అనేక విషయాలలో పోలిక ఉన్నదన్నారు. ఉభయ దేశాలకు ప్రజాస్వామ్యం పట్ల ఎంతో విశ్వాసం ఉన్నదని, సామాజిక సమానత్వం కోసం ఉభయ దేశాలు కృషి చేస్తున్నాయని చెప్పారు. పశ్చిమ జర్మనీలోని సామ్యవాద పక్షం సోషల్ డెమోక్రాటిక్ పార్టీ తమ కాంగ్రెస్ పార్టీ మధ్య కూడా పోలిక ఉన్నదని శ్రీ స్టీఫెన్ తెల్పారు.

శ్రీ పశ్చిమ జర్మనీ మంత్రి ఉభయదేశాల మధ్య మంచి సంబంధాలు ఉన్నందుకు సంతోషాన్ని వెలిబుచ్చారు.

భారత్ తపాలా రంగం ఆధునీకరణకు సాంకేతిక సహాయాన్ని అందించే విషయాన్ని తమ ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆయన తెల్పారు. జర్మనీలోని వివిధ తపాలా టెలికమ్యూనికేషన్ కేంద్రాలను స్వయంగా సందర్శించి అవి ఎలా పని చేస్తున్నాయో తెలుసుకోవలసిందిగా ఆయన శ్రీ స్టీఫెన్‌ను కోరారు.

అంతకుముందు శ్రీ స్టీఫెన్ బవేరియా రాజధాని మ్యూనిచ్‌ను సందర్శించారు. ఆయన జర్మన్ సంస్థ 'సీమెన్'యూనిట్లను సందర్శించారు. టెలికమ్యూనికేషన్లకు కావలసిన ఎలక్ట్రానిక్ పరికరాల సప్లయ్‌కు ఈ కంపెనీ భారత్ ఆర్డరు చేసివున్నది.

రంగారెడ్డి జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన

హైదరాబాదు, సెప్టెంబరు 22: రంగారెడ్డి జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన (జిల్లారంలోని) ప్రభుత్వ ఉన్నత పాఠశాల [ఎల్. ఆర్. ఎం.] అక్టోబర్ 3 నుంచి 6 వ తేదీవరకు జరగబోతుంది.

రంగారెడ్డి జిల్లాకు చెందిన అన్ని సెకండరీ, అప్పర్ ప్రాథమిక పాఠశాలలు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని తాము తయారుచేసిన వస్తువులను ప్రదర్శిస్తాయి.

విజయవంతమైన 9 వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు: 2.30, 6.00 & 9.00

వెంకటేశ్ ఏ/సి—హైదరాబాద్ | అజంతా సికింద్రాబాద్
అలంకార్ వరంగల్ | నటరాజ్ కరీంనగర్
రాఘవమహల్ ఖమ్మం
అశోక్ నిజామాబాద్

కోడలమ్మగారు బాగున్నారా!

అడ్వాన్సు బుకింగ్:—అన్ని థియేటర్లలోనూ రోజూ ఉ. 11 నుండి మ. 1 గంట వరకు. & సా. 4 నుండి 5 గంటల వరకు కలదు.

నేడే చూడండి! నేడే చూడండి!

రోజూ 3 ఆటలు 2—30, 6—00 & 9—00

గూఢచారిణి రామచిలుక

(తుమ్మలపల్లి కళలో)

నటరాజ్ ఏ/సి—హైదరాబాద్ | మినీ ప్యాలెస్ ఏ/సి—అబిడ్స్, హైదరాబాద్ | ప్యారడైజ్ ఏ/సి—సికింద్రాబాద్
వెంకటరమణ 70 MM ఏ/సి—హైదరాబాద్ (రోజూ ఉదయం 11—00 గంటలకు) | నటరాజ్ వరంగల్ | తీరందాజ్ కరీంనగర్

అడ్వాన్సు బుకింగ్:—అన్ని థియేటర్లలోనూ రోజూ ఉ. 11 నుండి మ. 1 గం. వరకు సా. 4 నుండి 5 గంటల వరకు కలదు.

26 వ తేదీ శుక్రవారం బహ్మాండమయిన విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం!

26 వ తేదీ శుక్రవారం నుండి 28 వ తేదీ ఆదివారం వరకు రోజూ 4 ఆటలు.
మ. 11—15 2—30 6—00 9—00

సుదాష్ ఏ/సి—హైదరాబాద్ | మీరా ఏ/సి—కైరతాబాద్ | సత్యం 70 ఎంఎం ఏ/సి—అమీర్‌పేట
శ్రీదేవి ఏ/సి—చింతలగూడ | అంజలి సికింద్రాబాద్ | దుర్గాకళామందిర్ వరంగల్
వినోదా ఖమ్మం | జయలక్ష్మి నిజామాబాద్

అడ్వాన్సు బుకింగ్:—నేటి నుండి "సుభాష్" మరియు "మీరా" లలో రోజూ ఉ. 11 నుండి మ. 1 గం. వరకు. సా. 4 నుండి 5 గంటల వరకు కలదు. మిగతా థియేటర్లలో ఆటల సమయములలో కలదు.

'కృష్ణాగోదావరీజలాల పంపిణీలో తెలంగాణాకు అన్యాయం!'

హైదరాబాద్ : సెప్టెంబర్ 22: రాజకీయపు ఎత్తిడులకు లొంగి రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా, గోదావరి నదీ జలాల పంపిణీ విషయంలో తెలంగాణాకు అన్యాయం చేయడం పట్ల మహాబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలకు చెందిన నలుగురు ఇందిరాకాంగ్రెస్ శాసనసభ్యులు తీవ్ర ఆందోళనవ్యక్తంచేశారు.

శాసనసభ్యులు శ్రీయుతులు గోవర్ధన రెడ్డి, సురభిసింహారెడ్డి, అంజయ్యలు, మోహన్‌రెడ్డి ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, రాయలసీమ, కోస్తాఆంధ్ర ప్రాంతాలతో సమానంగా తెలంగాణా జిల్లాలకు కూడా ఈ నదుల నీరు మళ్లించి వెనుకబడి, దుర్భిక్ష పరిస్థితులకు అనుకూలంగా ఉన్న ఈ ప్రాంతానికి న్యాయం చేయాల్సిందని, ప్రభుత్వం ఈ విషయంలో నిష్పక్షపాతంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ విషయాన్ని ప్రభుత్వంమీద ఎత్తిడి తేవడానికి ప్రజాభిప్రాయ సేకరణ చేయడం జరుగుతుందని, శాసనసభా సమావేశాల కాలంలో హైదరాబాద్‌లోనూ, వరంగల్‌లోనూ తెలంగాణా కామన్లు అధ్యక్షతలో ప్రజా సమావేశాలు ఏర్పాటుచేసి వారు ప్రజలకు తెలియజేస్తారు.

కృష్ణానది జలాలను ఇతర ప్రాంతాలకు తరలించే విషయంలో కమ్యూనిస్టు పార్టీ అవలంబిస్తున్న దోరణిపట్ల విచారం వ్యక్తం చేస్తూ, కమ్యూనిస్టు పార్టీ వాయకులెప్పుడూ గారిపాటం పంథానే అవలంబిస్తుంటారనివారు తీవ్రంగా విమర్శించారు.

కృష్ణానది తెలంగాణా ప్రాంతంలో 87.11 శాతం ప్రవహిస్తున్నందువల్ల ఈనదీ జలాలలో తెలంగాణాకే అధికశాతం నీటిని కేటాయించాలని, ముందుగా పేర్కొన్నట్లు కేవలం 10 లక్షల ఎకరాలకే గాకుండా మొత్తం కోటి ఎకరాలకు ఈ నదీజలాలను మళ్లించాలని వారు డిమాండు చేశారు.

కోస్తా ప్రాంతంలో కృష్ణానది 3.06 శాతమే ప్రవహిస్తున్నప్పటికీ 30 లక్షల ఎకరాలకు ఈ నదీ జలాలను పంపిణీ చేస్తున్నారని, రాయల సీమలో 9.83 శాతం నీరు ప్రవహిస్తున్నందువల్ల పదు లక్షల ఎకరాలకు ఈనీరు మళ్లిస్తున్నారని వారు తెలిపారు.

కృష్ణా నదీ జలాల పంపిణీ విషయంలో ఈ నదిపై నిర్మించినవన్నిప్రాజెక్టులద్వారా బచావత్ ట్రిబ్యునల్ మొత్తం 800 అరకోటి ఘనపు టడుగుల నీటిని ఈమూడు ప్రాంతాలకు పంచాలంటుంది. ఈ ట్రిబ్యునల్ అన్యాయంగా తెలంగాణాకు ఎక్కువ పంపిణీ జరుగవలసి వున్నప్పటికీ ప్రభుత్వ పక్షపాత దోరణి కారణంగా అన్యాయం జరగుతోందని వారు ఆరోపించారు

బచావత్ ట్రిబ్యునల్ పద్చిన తరువాత తెలంగాణా ప్రాంతంలో అన్ని చిన్నతరహా నీటి పారుదల కార్యక్రమాలను నిషేధించారని ఆరోపిస్తూ, ఈ నిషేధాలను వెంటనే ఎత్తివేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

కృష్ణానది నీటిని తెలంగాణాకు తరలించడం ఇతరత్రా సాధ్యం కాని పక్షంలో ఎత్తిపోతల పద్ధతుల ద్వారా నీటిని తరలించ వచ్చని వారు సూచించారు.

కృష్ణానది క్రింద వున్న ఎత్తిపోతల పథకాలన్నిటినీ ప్రభుత్వం పునరుద్ధరించాలని వారుకోరారు.

పోచంపాడు వద్ద గోదావరి నదిపై నిర్మించిన ప్రాజెక్టు క్రింద వున్న నీటిని పూర్తిగా తెలంగాణా ప్రాంతానికే వినియోగించాలని ఈ శాసనసభ్యులు డిమాండు చేశారు.

ఈప్రాజెక్టు క్రింద 20 లక్షల ఎకరాలకు నీటిని అందిస్తేనాలి తొలుత ప్రణాళిక రూపొందింది. ఆతరువాత 16 లక్షల ఎకరాలకేనని సవరించారు. ఈ రిజర్వాయరు నుండి 45 శాతక టి ఘనపు టడుగుల నీటిని తోడుకోవచ్చని కేంద్ర నీటిపనరులమంత్రి సూచించింది.

దుర్భిక్ష ప్రాంతమైన తెలంగాణకు ఈ నీటిని పూర్తిగా వినియోగించేస్థితిలో ఈ ప్రాంతంలో నెట్టభూములకు నష్టం కలిగినా, పంటనీటి కొరత తీరుతుందని, సేద్యపు బావులకు నీరు లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తంచేశారు.

రాయల సీమకు అన్యాయం చేయమని తాము కోరడం లేదని, కానీ తెలంగాణాకు న్యాయం చేకూర్చవలసింది మాత్రమే తాము కోరుతున్నామని వారు స్పష్టం చేశారు. [హి.స.]

ఖుర్దానుంచి శాసనసభకు పట్నాయక్ పోటీ

భువనేశ్వర్, సెప్టెంబర్ 22 : ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ జె. బి. పట్నాయక్ పూరీ జిల్లాలోని ఖుర్దా నియోజకవర్గంనుండి రాష్ట్ర శాసనసభకు పోటీ చేయనున్నట్టు తెలుస్తోంది.

ప్రస్తుతం ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇందిరా కాంగ్రెస్‌సభ్యుడు ఉప ఎన్నికలో శ్రీ పట్నాయక్ పోటీచేయడానికి వీలుగా ఈస్థానాన్ని ఖాళీ చేయడానికి నిర్ణయించామని, ఈ విషయంలో ముఖ్యమంత్రితో సంప్రదించామని చెప్పారు త్వరలోనే రాజీనామా చేస్తామన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ ఇంకా లోక్‌సభ సభ్యులుగా కొనసాగుతున్నారు. డిసెంబరు 9వ తేదీలోపున ఆయన శాసనసభకు ఎన్నిక కావలసి వుంది.

—:o:—

ప్రభుత్వానికి బి.జె.పి. నాయకుని హెచ్చరిక

హైదరాబాదు, సెప్టెంబర్ 22 : "ఉద్యోగాలు పెంచడంలో జరుగుతున్న దోరణిలో రాక్షసంగా ప్రవర్తించడంలోకి తరలిపోయిమున్నదని రాష్ట్ర ప్రభుత్వం భావించినట్లయితే స్వల్పకాలికే క్షీణించిన శాంతి భద్రతల పరిస్థితిని తారస్థాయికి తీసుకు పోయే ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నట్లే కాగలదు."

మంగళవారంనాడు విద్యార్థి పరిషత్ కార్యకర్తలపై పోలీసులు ప్రయోగించి, లాఠీచార్జీజరిపి విద్యార్థులను తీవ్రంగా గాయపరచిన సంఘటనను నిరసిస్తూ పై విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి హెచ్చరించారు.

సచివాలయం ముందు బైఠాయింపు జరిపిన విద్యార్థుల సమస్యను ప్రధాన కార్యదర్శి తాంటి ఉన్నతాధికారి ఎవరైనావచ్చి ఎందుకు వినదల్చుకోలేదో అర్థం కావడం లేదని శ్రీరెడ్డి విచారం వ్యక్తం చేశారు.

శాంతియుతంగా సాగుతూన్న విద్యార్థుల ఉద్యమాన్ని సలుపుమార్గం బాష్పవాయు ప్రయోగంచేసి, అమానుషంగా లాఠీచార్జీ జరుపడం గర్హించదగినదంటూ ఇందుకు సంబంధించిన సోలీసు అధికారులను వెంటనే సస్పెండు చేసి ఇతరశాఖ ఉన్నతోద్యోగిద్వారా సమగ్ర విచారణ జరిపించాలని రాష్ట్రప్రభుత్వ మంత్రిత్వ శాఖను జనతా నాయకుడు తమ ప్రకటనలో కోరారు. [హి. స.]

విదేశాలకు కొన్ని ఆయుధాల విక్రయం: భారత్ ఆలోచన

బొంబాయి, సెప్టెంబరు 22 : మన రక్షణ బలాలకు ఉపయోగంలేని, పాతబడి పోయిన సైనిక సామగ్రిని అమ్మాలని భారత ప్రభుత్వం ఆలోచిస్తుంది.

తేలిక, మధ్యరకం, భారీ రకాలకు చెందిన ఇలాంటి యుద్ధసామగ్రులు 15 లక్షల దాకా దేశం నలుమూలల వాడకం లేక తుప్పు పట్టి పోతున్నాయి. అయితే వీటికి ప్రపంచంలోని కొన్ని ఇతర దేశాలలో గిరాకీ ఉంది. ఆదేశాలలో గిరాకీ ఉండే మనకు పనికిరాని యుద్ధసామగ్రులలో భారీ టాంకులు, తుపాకులు, కవచ శకటాలు, మోటారు వాహనాలు, తేలిక మధ్యరకం మరి తుపాకులు, రైఫిళ్లు, ఎలక్ట్రానిక్‌సామగ్రులు, విడిభాగాలు విదేశీ మారకంలో కొన్ని కోట్ల రూపాయలు విలువ చేసేవి ఉన్నాయి.

కొన్నివేల ఎకరాల స్థలాన్ని ఆక్రమించుకుని పనికిరాకుండా పడివున్నవాటిని అమ్మడమో, లేక మరేవిధంగానో వదిలించుకోవాలని త్రివిధ బలాల వర్గాలవారు అంటున్నారు సాయుధ బలాల శక్తిసామర్థ్యాలు పెంచడానికి ఆటంకంగా ఉన్నాయని భావిస్తున్నారు.

కొన్నిటాంకులు, తతఘ్నులు 40 సంవత్సరాలవాటివి ప్రపంచంలో పదేండ్లక్రితం నాటి యుద్ధ పరికరాలే ఉపయోగంలేకుండా పోతున్నాయి వాటి స్థానే అధునాతనమైన మరింత శక్తి వంతమైన ఆయుధాలు వస్తున్నాయని ఒక మిలిటరీ ఇంజనీరింగ్ నిపుణుడు అన్నారు.

ఒక్కుడు సెంచూరియన్ టాంకు చాలా నుంచిదని ప్రసిద్ధి. ఇది 35 ఏళ్లక్రితంనుంచి వాడుకలో వుంది. ఇప్పుడు కూడా అదేమంచిదనేదానికి లేదు అన్నారాయన. ఇలాంటిపాత ఆయుధాలు రిసేసే కొత్త వాటిని ప్రవేశపెడితేనే స్వావలంబన అధునీకరించడం కుదురదు.

ప్రపంచంలో అనేక దేశాలు అత్యాధునికమైన కొత్త రకాల ఆయుధాలను వాడుతూ ఉన్నట్లే, భారత్ కూడా వాటిని వాడటం అవసరం. పాకిస్తాన్ కూడా అత్యాధునాతన విమానాలు,, టాంకులు, మిసైలీలు మున్నగునవి సంపాదించింది. ఈ విషయాన్ని మనం విస్మరించడానికి వీలు లేదని రక్షణవర్గాలవారు అంటున్నారు.

అయితే ఈ పాతకాలపు ఆయుధాలు మనకు పనికిరాక పోవచ్చుగాని, ప్రపంచంలో వాటిని కొనేవారు ఇంకా చాలామంది ఉన్నారు. వీటికి ఆఫ్రికా, లాటిన్ అమెరికా, ఆరబ్ దేశాలలో ఇప్పటికీ మంచి మార్కెట్ ఉంది. ఇలాంటివారికి భారత్‌ను వ్యతిరేకించే ఏదేశానికీ అమ్మరాదనే పరతుపై వాటిని అమ్మడం లాభకరంగా ఉంటుంది అని భావించబడుతోంది.

1970—80 మధ్య కాలంలో ఇలాంటి వాటిని రు. 60 కోట్లు విలువగల వాటిని భారత్ అమ్మింది. ఇలా అమ్మడంవల్ల కొత్త ఆయుధాల నిల్వకు చోటూ లభిస్తుంది విదేశీమారకం లభించినట్లు.

చెత్త నుండి ప్లాస్టిక్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22: వ్యవసాయ రంగానికి సంబంధించిన చెత్తా చెదారం నుండి ప్లాస్టిక్స్‌ను తయారు చేసే పద్ధతిని బ్రిటిష్ శాస్త్రజ్ఞులు రూపొందిస్తున్నారు.

పెట్రోకెమికల్స్‌ను ఉపయోగించని ఈ కొత్తరకం ప్లాస్టిక్స్‌ను మొట్టమొదటి సారిగా మాంచెస్టర్ విశ్వవిద్యాలయం విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాల సంస్థకు చెందిన పరిశోధక బృందం తయారు చేస్తున్నది.

వీటిని సెల్యులోజ్ నుండి తయారు చేస్తారు. సెల్యులోజ్ మొక్కలలో లభిస్తుంది. ఈ పద్ధతి వల్ల ఆకులు, చెరకు పిప్పి వంటి చెత్త నుండి మెత్తని ఫోమ్ నుండి బాగా గట్టిగా ఉండే ప్లాస్టిక్స్ వరకు తయారు చేయడం సాధ్యమవుతుంది.

మొక్కలు సౌరశక్తిని ఉపయోగించుకుంటాయి కాబట్టి ఈ కొత్త ప్లాస్టిక్‌ను 'సౌరశక్తి ప్లాస్టిక్స్' [సన్‌పవర్డ్ ప్లాస్టిక్స్] అని తమాషాగా పిలుస్తున్నారు.

ఈ పద్ధతిలో మొదట సెల్యులోజును తీస్తారు. ఎండిన దానిని హైడ్రోక్లోరిక్ అని పిలువబడే నిప్పు లాంటి ద్రావణంలో నానబెడతారు. వాటిని మళ్ళీ పోట—పాలిమర్స్ గా మారుస్తారు. ప్రోపాలిమర్స్‌ను 'రిమ్' 'రియాక్షన్ ఇంజక్షన్ మౌల్డింగ్' అనే కొత్త పద్ధతితో పూర్తిగా తయారైన వస్తువులుగా మలచడం జరుగుతుంది.

ఎయిర్‌బాలు మౌల్డింగ్ పద్ధతిలో ప్లాస్టిక్స్‌ను ఘనరూపంలో నిలవచేస్తారు. అధిక ఉష్ణోగ్రత, అధిక వాయు పీడనం వాటిపై ఉండేట్టు చూస్తారు. ఆ స్థితిలో అవి పూర్తిగా తయారైన వస్తువులుగా రూపొందుతాయి.

'రిమ్' పద్ధతిలో మౌల్డింగ్ తక్కువ ఉష్ణోగ్రతలో జరుగుతుంది. కాబట్టి దీనివల్ల శక్తి అదా అవుతుందని చెబుతున్నారు. పోలిమర్ ద్రవరూపంలో ఉంటుంది. ప్రోపాలిమర్‌ను తీసుకుని సరాసరి మౌల్డింగ్ జరుపుతారు కాబట్టి నిల్వ చేయడం అన్న ప్రశ్న ఉండదు.

ఈ పద్ధతిలో పూర్తిగా తయారైన వస్తువులు మరికొన్ని వస్తువులు కలిసి అది గట్టిగా ఉండేట్టు చేయవచ్చును. గంజిలాంటి మళ్ళీ మళ్ళీ తయారుచేసుకోగల వస్తువులను ఇందుకు వాడుకోవచ్చునని బ్రిటిష్ శాస్త్రజ్ఞులు తెల్పారు.

ఈ కొత్త ప్లాస్టిక్స్ ఆటోమొబైల్, ఏరోస్పేస్, నిర్మాణ సంబంధమైన పరిశ్రమలలోనే ఉపయోగపడతాయని అంటున్నారు.

రోడ్డు పన్ను హెచ్చింపు తగదు

హైదరాబాదు, సెప్టెంబరు 22: కాంట్రాక్టు కారేజీలపై రోడ్డుపన్నును ఉంచడాన్ని ఆంధ్రప్రదేశ్ మినీ బస్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు శ్రీ వి. ఎల్. రెడ్డి విమర్శించారు. ఈ నిర్ణయం వల్ల ముఖ్యంగా స్వయం ఉపాధి పథకం క్రింద బాంకు అప్పు తీసుకుని మినీ బస్సులు కొని నడుపుతున్నవారు రుణాలనే చెల్లించలేని పరిస్థితి ఏర్పడుతుందని, వారు తమ బస్సులను అప్పగించేసి నుల్లో నిరుద్యోగులుకావడం తప్ప గత్యంతరం వుండదని ఆయన తెలిపారు.

అందువల్ల పన్నును పెంచవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

యు. పి. లో 1520 మంది మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22: ఉత్తరప్రదేశ్‌లో వరదలు, వానలకు, ఈదురుగాలులకు మొత్తం 1520 మంది మరణించారు.

నిర్యాణము

మా తండ్రిగారైన
కొప్పుల
వెంకటనారాయణగారు
తేది. 9—9—80 మంగళవారం ... 8-30 గంటలకు స్వర్గస్థులైనారు.
దశదినకర్మ తేది 25-9-80 గురువారం ... గ్రామములో నాన్నగారిపొలమునందు జరుగునున్నదని తెలియపరచడమైనది.
ఇట్లు,
కొప్పుల దేవీప్రసాద్,
నెం.31, స్టేట్‌బ్యాంక్ కొత్తకాలనీ, తాంబరం(వెస్ట్), మద్రాసు-600045

* అమ్మా! నీవు ఎచ్చట వున్నను వెంటనే బయలుదేరి రాగలవు.

నిరుద్యోగ పట్టభద్రులకు మా తమే కేటాయించబడినది
హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్
ఎల్ పి జి (హెచ్ పి గ్యాస్) డీలర్‌షిప్‌కొరకు
జస్టిస్

నిరుద్యోగ పట్టభద్రులనుండి ఒకరిని డీలరుగా నియమించుటకుదీర్చ కోరబడినది.

ప్రదేశము	పట్టణము	రెవెన్యుజిల్లా	రాష్ట్రం
కడప	కడప	కడపజిల్లా	ఆంధ్రప్రదేశ్

2. అర్హత : ఈ దిగువ అర్హతలను సంతృప్తిపరచగల అభ్యర్థుల నుంచి సెలెక్షన్ చేయబడును.
(ఎ) విద్యార్హతలు: గుర్తింపబడిన యూనివర్శిటీ/సంస్థ నుంచి పట్టభద్రులై యుండవలెను.
(బి) అభ్యర్థి తగినంత ఫైనాన్స్ చేయగల స్థితిలో ఉండవలెను.
(సి) అభ్యర్థులు, అభ్యర్థుల తల్లిదండ్రుల జాయింట్ ఆదాయము సాలుకు రూ. 15000 లకు పైబడరాదు.
(డి) అభ్యర్థి లేదా ఈ క్రింది విధంగా వారి సమీప బంధువులు డీలరు / డిస్ట్రిబ్యూటరు/ఏజెంటుగా ఏఆయిలు కంపెనీకి ఏప్రదేశములనందుకూడా ఉండకూడదు. భార్య లేదా భర్త, తండ్రి / తల్లి సోదరుడు / అవివాహిత సోదరి, కుమారుడు / అవివాహిత కుమార్తె, కుమార్తెలు / అవివాహిత కుమారుడు (మ్యూటియార్కిల్ పాలిటికి చెందినవారు)
(ఇ) అభ్యర్థి రాష్ట్రంలో నివసిస్తున్నవారై ఉండాలి
(ఎఫ్) అభ్యర్థులకు తగినంత వ్యాపారదక్షత, ఎంటర్ ప్రైజ, సేల్స్‌మన్‌షిప్, మేనేజిమెంటు సామర్థ్యము ఉండవలెను.
(జి) స్వయంగా డీలర్‌షిప్‌కు నిర్వహించగలిగి ఉన్నవారికి అంటేఅప్లికేంట్లుగా కాకుండాఉంటే ప్రాధాన్యత చూపబడును.
(హెచ్) వయసు : దరఖాస్తు చేయు నేటికి 30 సంవత్సరములకు మించరాదు.
(ఐ) స్వయం పురిధి కలిగియుండరాదు.
(జె) భాగస్వామ్యమైన పక్షాలు పై అర్హతలను వ్యక్తిగతంగా ప్రతియొక్కరూ సంతృప్తిపరచగలిగి, ఇంటర్వ్యూకు అందరూ భాగస్వాములు పాల్గొనవలెను.
3. అభ్యర్థి [illegible] 4 [illegible] వారు [illegible]
4. దరఖాస్తులు [illegible] సూరులోని [illegible] ఆంధ్రప్రదేశ్ [illegible] తమ దరఖాస్తులు విరాలించబడును.
5. [illegible]
6. దరఖాస్తులను రిజిస్టర్డ్ పోస్టులో ఈ క్రింది అడ్రసుకు పంపవలెను.
డి రీజనల్ మేనేజర్,
హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్,
4ఎ, పాంథియన్ రోడ్,
ఎగ్మూర్, మద్రాసు—600 008.
7. దరఖాస్తులు పూర్తి చేసిన దరఖాస్తులు ఈ ప్రకటన తేది నుంచి 30 రోజులకు మించకుండా చేరవలెను. ఆ తేదికి తర్వాత చేరిన దరఖాస్తులు పరిశీలించబడవు.

గమనిక :
(i) ఈ ప్రకటన వ్యాపార అవసరములను కల్పిస్తుంది. గాని ఉద్యోగ ప్రకటనకాదు
(ii) ప్రకటన తేది నుంచి 90 రోజులలోగా ఇంటర్వ్యూకు పిలుపు రానిచో, అభ్యర్థి ఇంటర్వ్యూకు అర్హత లభించనట్లుగా పరిగణించుకోనవచ్చును.
(iii) లోగడ జారీచేసిన ప్రకటనకుసంబంధించి దరఖాస్తు చేసికొన్నవారు పై తెలిపిన కనీస అర్హతలన్నవో తిరిగి ఈ ప్రకటన ననుసరించి దరఖాస్తు చేయవలెను.

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Pratika Press, Bashee Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna, Phones 35552, 35867